సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం | 23 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 333
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం శుద్ధ విదియ రా.2.34 వరకు, హస్త మ.1.01 వరకు, వర్జ్యం రా.9.44 నుంచి 11.28 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.50 నుంచి 11.37 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- హెచ్-1బీ వీసాలపై అమెరికా నిర్ణయంతో ఐటీ షేర్లు విలవిల
- సెన్సెక్స్ 466 పాయింట్లు, నిఫ్టీ 125 పాయింట్లు డౌన్
- దాదాపు 3 శాతం పతనమైన నిఫ్టీ ఐటీ సూచీ
- లాభాల స్వీకరణతో ఒత్తిడికి లోనైన సూచీలు

## హెచ్1-బి వీసా వల్లే అమెరికాలో ఉన్నా



6లో

- ఎలాన్ మస్క్ పాత ట్వీట్ వైరల్
- అమెరికాలో భారీగా పెరిగిన హెచ్-1బి వీసా ఫీజులు
- ఒక్కో దరఖాస్తుకు లక్ష డాలర్లు చెల్లించాలన్న నిబంధన
- తీవ్ర ఆందోళనలో టెక్ కంపెనీలు, భారతీయ నిపుణులు

## స్వదేశీ ఉత్పత్తులే కొనండి-అమ్మండి
# వినియోగించండి

- ప్రధాని మోడీ పిలుపు
- జీఎస్టీ వల్ల సేవింగ్స్ పెరుగుతాయ్
- అందువల్ల సమాజంలోని ప్రతి వర్గం ప్రయోజనం పొందుతుంది
- 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- దేశాన్ని ఆర్థికంగా ఏకం చేసిన జీఎస్టీ




6లో

జీఎస్టీ సంస్కరణలు పొదుపు పెంచుతాయని, దీని వల్ల సమాజంలోని ప్రతి వర్గానికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ అనే సమిష్టి లక్ష్యాన్ని సాధించడానికి, స్వావలంబన మార్గంలో నడవడం తప్పనిసరి అని ఆయన నొక్కి చెప్పారు. ఎక్స్ వేదికగా భారతీయులు అందరికీ ఆయన ఒక బహిరంగ లేఖ రాశారు. అందులో దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ బచత్ ఉత్సవ్ (జీఎస్టీ పొదుపు పండుగ) ప్రారంభమైందని పేర్కొన్నారు. "ఈ ఏడాది చేపట్టిన జీఎస్టీ సంస్కరణలు కారణంగా పండుగ సీజన్ మరింత ఆనందదాయకం అవుతుంది. ఈ సంస్కరణలు పొదుపును పెంచుతాయి.

## సింగరేణి కార్మికులకు
# డబుల్ ధమాకా

- 41 వేల మంది శాశ్వత ఉద్యోగులకు రూ.819 కోట్ల బోనస్
- ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610
- 30 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500
- కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ
- భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం
- జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి
- కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి
- ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు
- సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు

దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు.



2లో

తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పోరాటాన్ని చరిత్ర ఎప్పటికీ మరువదు. రాష్ట్ర సాధన ప్రక్రియలో ప్రత్యేక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులను మా పార్టీ, ప్రభుత్వం ఎప్పటికీ గుర్తిస్తూనే ఉంటుంది.

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది : రాజ్‌నాథ్ సింగ్

- మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్‌నాథ్ ప్రసంగం
- పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి
- పీవోకే తనంత తానే భారత్‌లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు

6లో

## విమాన ప్రమాదంలో 'పైలట్ తప్పిదం' అంటూ ప్రచారం

- ఎయిరిండియా 171 విమాన ప్రమాదంపై సుప్రీంకోర్టులో విచారణ
- పైలట్ తప్పిదం ప్రచారాన్ని 'దురదృష్టకరం' అని పేర్కొన్న ధర్మాసనం
- స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం

## నిర్దేశిత సమయంలో భూ సేకరణ,
# పరిహారం పంపిణీ పూర్తి చేయాలి

- అభివృద్ధికేంద్రంగా భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే
- భూ సేకరణ పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి
- భూ సేకరణ, పరిహారం పంపిణీలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై వేటు
- సత్వర అనుమతుల కోసం కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, భూపేందర్ యాదవ్‌లతో త్వరలో భేటీ
- జాతీయ రహదారుల నిర్మాణంపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



2లో

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు.

### అభివృద్ధి పనులను మధ్యలో ఆపేయటం
## కాంగ్రెస్‌కు అలవాటు



- అందుకే ఈశాన్య రాష్ట్రాల పరిస్థితి ఇలా తయారైంది
- ఇటానగర్‌లో రూ.5,100 కోట్లకుపైగా విలువైన పనులకు ప్రారంభం
- ఇందిరా గాంధీ పార్క్‌లో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్‌పై మోడీ విమర్శలు

వివరాలు-6లో

## సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు
# సూత్రప్రాయ అంగీకారం

- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్
- రాయపూర్‌లో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని కలిసిన ఉత్తమ్
- ఛత్తీస్‌గఢ్‌లో ముంపు పరిహారం చెల్లిస్తామని హామీ

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి గోదావరి నదిపై సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరం లేదని (ఎన్‌ఓసీ) మంజూరు చేయడానికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు.సోమవారం తెలంగాణ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ అధికారులతో కలిసి రాయపూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసి చర్చించారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, విష్ణుదేవ్ సాయి సానుకూల ప్రతిస్పందనకు ధన్యవాదాలు తెలిపారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




రాష్ట్రాలు సార్, పెంచితేనేమో భారం అంటున్నారు, తగ్గిస్తేనేమో ఆదాయం పోతుందంటున్నారు

## మాజీ డిఎస్పీ నళినికి
# దత్తన్న పరామర్శ



2లో

- ఆరోగ్యం విషయంలో అధికంగా చింతించాల్సిన అవసరం లేదని సూచన
- ఆయుర్వేద వైద్య విధానాల ద్వారా పూర్తి ఆరోగ్యవంతురాలిగా మారుతారని భరోసా
- చికిత్స అందించేందుకు రాందేవ్ బాబా అంగీకరించారని వివరణ

మాజీ డిఎస్పీ నళినిని మాజీ గవర్నర్ బండారు దాత్తాత్రేయ ఫోన్‌లో పరామర్శించి, భరోసా ఇచ్చారు. ఉద్యమంలో తనదైన పాత్ర పోషించి, ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ప్రముఖ తెలంగాణ ఉద్యమకారిణి, నాకు అత్యంత ఆత్మీయురాలు, మాజీ డి.ఎస్.పీ.నళిని ఆమె ఫేస్‌బుక్ ఖాతా ద్వారా అలాగే పత్రికలలో చదివి తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని, అధికంగా చింతించాల్సిన అవసరం లేదని ప్రోత్సహించానని దత్తాత్రేయ తెలిపారు.

# ఎందుకీ నిర్లక్ష్యం

- హైకోర్టు తీర్పు అమలు చేయరా ?
- టీజీపీఎస్సీ నిర్వాకం వల్ల ప్రభుత్వానికి కోర్టు మొట్టికాయలు
- అయినా ఎందుకీ కాలయాపన, సమగ్ర విచారణ చేపట్టాలి
- గ్రూప్‌ల ఉద్యోగాలపై కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసినా ఎందుకు నిర్లక్ష్యం వహించడం సరికాదని, వెంటనే గ్రూప్ 1 ఉద్యోగాలపై ఇచ్చిన తీర్పును అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ డివిజన్ బెంచి అప్పీల్‌కు పోయిన ఆ తరువాత సుప్రీం కోర్టుకు వెళ్ళిన ఇదే తీర్పు వస్తుంది.



2లో

## సీఎం రేవంత్ నాయకత్వంలో
# మహిళా సాధికారత దిశగా అడుగులు

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- మహిళలు ఆర్థిక వృద్ధి సాధించడానికి సున్నా వడ్డీ రుణాలు
- ఆర్టీసీ బస్సు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యజమానులుగా, ఇందిరా క్యాంటీన్‌ల వంటి ఎన్నో పథకాలు అమలు
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది.




2లో

# నిర్దేశిత సమయంలో భూ సేకరణ, పరిహారం పంపిణీ పూర్తి చేయాలి

● చిన్న చిన్న కారణాలతో జాతీయ రహదారుల నిర్మాణంలో జాప్యం చేయొద్దు... ● అభివృద్ధి కేంద్రంగా భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే ● భూ సేకరణ పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి ● నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ప్లాన్‌కి అయ్యే ఖర్చు లిరాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది ● అటవీ భూములకు పరిహారంగా ప్రత్యామ్నాయం భూ కేటాయింపు ● భూ సేకరణ, పరిహారం పంపిణీలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై వేటు ● సత్వర అనుమతుల కోసం కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, భూపేందర్ యాదవ్‌లతో త్వరలో భేటీ ● జాతీయ రహదారుల నిర్మాణంపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతో సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకు నెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని సూచించారు.

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాన్ని తాము నివృత్తి చేస్తున్నా ఎప్పటికప్పుడు కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారంటూ ఎన్‌హెచ్ఏఐ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సందేహాలన్నింటిని ఒకే సారి పంపాలని అధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనే పంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖత వ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్ర వేయాని సీఎం కోరారు... భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు.

ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకు రవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్-విజయవాడల మధ్య 70 కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు సరకు రవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంత రద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలని పేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తక్షణమే రంగంలోకి దిగి పీఎం గతిశక్తి లేదా మరే పథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉ ంటుందని.. లాభసాటి మార్గమని సీఎం అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో రావిర్యాల- మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు.

ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్-మన్నెగూడ రహదారిలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీఎం సూచించారు.

హైదరాబాద్-మంచిర్యాల-నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్కుల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163జి), ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563), మహబూబ్‌నగర్-మరికల్-దియోసుగూర్ (ఎన్‌హెచ్-167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా (%జశీఎజూవ్వత్-చాబ్ప్రశీతీఠఎ టశీతీ ఘఖఅఎ ాూఎనబఱఅయ్‌ఙశీఅ%) నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదల చేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులు త్వరగా చేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లను హెచ్చరించారు. భూ సేకరణలో ఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడం సరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు కాలాకు జాబితాలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారం నిర్ణయం, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు వేస్తామని సీఎం హెచ్చరించారు.

జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాధ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు.

అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టం అమలు చేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ప్లాన్‌కి ఎన్‌హెచ్ఏఐలో ఎటువంటి ప్రొవిజన్ లేకపోవడంతో అనుమతులు ఆలస్యమవుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలో అవసరమైన వ్యయం భరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో చొరవ చూపి అటవీ అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణకు సీఎం సూచించారు.

తమ కార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వారికి అవసరమైన భూమిని చూసి ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తమ విజ్ఞప్తికి సత్వరమే స్పందించినందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వినయ్ కుమార్ రజావత్, ఎన్‌హెచ్ఏఐ సభ్యుడు (ప్రాజెక్ట్స్) అనిల్ చౌదరి, మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్ శివశంకర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సూత్రప్రాయ అంగీకారం తెలిపిన ఛత్తీస్ ఘడ్ సీఎం..

● నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్.. ● రాయపూర్‌లో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని కలిసిన ఉత్తమ్, ● ఛత్తీస్‌గఢ్‌లో ముంపు పరిహారం చెల్లిస్తామని హామీ



హైదరాబాద్,: ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి గోదావరి నదిపై సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరం లేదని (ఎన్ఓసీ) మంజూరు చేయడానికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు.సోమవారం తెలంగాణ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ అధికారులతో కలిసి రాయపూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసి చర్చించారు.సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, విష్ణుదేవ్ సాయి సానుకూల ప్రతిస్పందనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం ప్రాజెక్టు సాధనలో ఒక సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న అడుగు అని ఆయన అభివర్ణించారు. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం మరియు పునరావాస బాధ్యతను పూర్తిగా తెలంగాణ తీసుకుంటుందని వివరిస్తూ ఒక పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఎన్ఓసీ అనేది కేంద్ర జల సంఘం ఆమోదం పొందడానికి అవసరమైన చివరి అంతర్రాష్ట్ర అనుమతిగా ఉందని, అది లేకుండా ప్రాజెక్టు ముందుకు సాగలేదని ఆయన స్పష్టం చేశారు.ఛత్తీస్‌గఢ్ సీఎంను ఉద్దేశించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమ్మక్కసాగర్ బ్యారేజ్ ములుగు జిల్లాలోని తుపాకులగూడెంలో నిర్మాణంలో ఉ ందని వివరించారు. ౦83 మీటర్ల పూర్తి రిజర్వాయర్ లెవల్ వద్ద 6.7 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో రూపకల్పన చేయబడిన ఈ ప్రాజెక్టు, ఇంద్రావతి సంగమం దిగువన గోదావరి నదిపై ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీడు మరియు ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాలైన నల్గొండ, వరంగల్‌లోని నీటి అత్యవసర అవసరాలను తీర్చేందుకు ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆయన వివరించారు.

## ఎందుకీ నిర్లక్ష్యం హైకోర్టు తీర్పు అమలు చేయరా

● టీజీపీఎస్సీ నిర్వాకం వల్ల ప్రభుత్వానికి కోర్టు మొట్టికాయలు ● అయినా ఎందుకీ కాలయాపన, సమగ్ర విచారణ చేపట్టాలి ● గ్రూప్-ల ఉద్యోగాలపై కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసినా ఎందుకు నిర్లక్ష్యం వహించడం సరికాదని, వెంటనే గ్రూప్ 1 ఉద్యోగాలపై ఇచ్చిన తీర్పును అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉ పాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ డివిజన్ బెంచి అప్పీల్ కు పోయిన ఆ తరువాత సుప్రీం కోర్టుకు వెళ్ళిన ఇదే తీర్పు వస్తుంది. అనవసరంగా జాప్యం చెయ్యద్దు అన్నారు. అనంతరం గుజ్జ సత్యం మాట్లాడుతూ టిజీపీఎస్సీ నిర్వాకం వల్లే గ్రూప్-1 ప్రిలిమ్స్, మెయిన్స్ అబాసు-పాలైందని అన్నారు. హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, ఈ తీర్పుపై ప్రభుత్వం అప్పీల్కు వెళ్లినా ఉపశమనం దొరకదని జరిగిన తప్పిదాలను తీర్పులో స్పష్టంగా చెప్పారని ఆయన పేర్కొ న్నారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు తమ వారిని కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాల్లో నియమించుకునేందుకే ఇంటర్వ్యూ విధానానికి స్వస్తి పలికారు. ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో, రాజకీయంగా ఉన్న స్థానంలో ఉన్న వారి పిల్లలకు లబ్ది చేకూర్చడానికి అవక తవకలకు పాల్పడినట్లు తెలుస్తుంది. అదే విధంగా కొందరు కోట్ల రూపాయలు లబ్ది పొందడానికి అవినీతికి పాల్పడానికి ఇలా అవక తవకలకు పాల్పడ్డట్లు విమర్శలు యున్నవి. దీనిపై సమగ్ర విచారణ జరుపాలి.

ప్రతి దశలో అన్యాయం జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుంది తెలుగు మీడియం అభ్యర్థులకు తక్కువ మార్కులు వేశారు తక్కువ నిష్పత్తితో పాసయ్యారు మోడరేషన్స్ చేయలేదు పరీక్ష కేంద్రాల విషయంలో కొన్ని పరీక్షా కేంద్రాల్లో ఎక్కువమంది కొన్ని పరీక్ష కేంద్రాల్లో చాలా తక్కువ మందిని పాసయ్యారు. అలాగే వాల్యుయేషన్ చేసిన విధానం లో అవకతకలు జరిగాయి. కొందరికి తక్కువ %-% ఎక్కువ మార్కులు వచాయి. సివిల్ సర్వీసులో ఇతర రాష్ట్రాల్లో చేసినట్లు మోడరేషన్స్ చేయలేదు. బీసీ/ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేయలేదు. కొత్తగా జీవో నెంబర్ 29 తెచ్చి ఈ వర్గాలకు అన్యాయం చేశారు. రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయకుండా ఈ కులాలకు తీరని ద్రోహం చేశారు. జీవో నెంబర్ 29ను రద్దుచేసి ఈ వర్గాలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంఘాలు - నిరుద్యోగులు ఎన్ని సార్లు ఉద్యమం చేసిన ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలుగులో పరీక్ష రాసిన వారి జావాబు పత్రాలను సరైన విధానంలో దిద్దలేదు. రూల్సు ప్రకారం యూనివర్సిటీ ప్రోపెసర్లు దిద్దాలి. కాని కాంట్రాక్టు లెక్చరర్లు డిగ్రీ కాలేజీ లెక్చరర్లు ఇంగ్లిషు, తెలుగు మాధ్యమాల్లో బోదిస్తారని, వారు రెండింటినీ మూల్యాంకనం చేస్తారని కమిషన్ చెప్పి వారి చేత వాల్యువ్యేషన్ చేశారు. అనర్హులతో పూర్తి విషయం పరిజ్ఞానం లేని వారితో పేపర్లో దిద్దించి వేల్యూషన్ చేయించారు. ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా 60 పేపర్లు దిద్దవలసినా వారిచే 200 పేపర్లు దిద్దుంచారు. ఇలా ముల్యంకనం లో ఘోర తప్పిదాలు జరిగాయి. ఈ పరిక్షలో 12,381 మంది ఇంగ్లిషులో హాజ రైతే 506 మంది ఎంపికయ్యారు. తెలుగులో 8,694 మంది హాజరైతే 56 మందే ఎంపికయ్యారు. ఉర్దూలో 10 మందికి ఒకరు ఎంపికయ్యారు. ఎంపికైన వారి శాతాన్ని పరిశీలిస్తే తెలుగు మీడియం వారికి అన్యాయం జరిగి నట్లు స్పష్టమవుతోంది. మహిళా అభ్యర్థులను 28 కేంద్రాల్లో కేటాయిం చగా కోఠి ఉమెన్స్ కాలేజీలోని రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారు. మిగిలిన 26 సెంటర్లలో 139 మంది మాత్రమే ఎంపిక య్యారు. ఈ రెండు సగటులను పరిశీలిస్తే అసమానత స్పష్టంగా ఉంది. అవతవకలు స్రష్టంగా కన్పిసున్నాయి. కొన్ని సెంటర్లలో ఒక్కరు కూడా అర్హత సాధించలేదు.పరీక్షలు రాసిన 719 మందికి ఒకే మార్కులు రావడం ఎలా సాధ్యం. అని ప్రశ్నించారు. ఇక్కడ అవకతవాలు జరిగినట్లు స్రష్టంగా కన్పిస్తుంది. కమిషన్ సమర్పించిన మూల్యాంకనదారుల జాబి తాను పరిశీలిస్తే... సోషియాలజీ, ఎన్విరాన్ మెం టల్ సైన్సుకు ప్రత్యేక ప్రొఫెసర్లు, తెలంగాణ ఉద్యమాలపై అవగాహన ఉన్నవారు, ఆరు విభాగాల జనరల్ వ్యాసాలకు సంబంధించి విభాగాల వారీగా ప్యానెల్ లేదు. వాల్యుయేషన్ చేసిన వారిలో డిగ్రీ కాలేజీల లెక్చరర్లు, సబ్జెక్టులపై తాజా అవగాహన లేని, చాలాకాలం క్రితం పదవీ విరమణ చేసిన వారే ఉన్నారు. దీని మూలంగా ముల్యంకంతో న్యాయం జరుగలేదు. తెలంగాణ ఉద్యమం గురించి ఒకరు ఒక పేజీలో, కొందరు 10 పేజీల్లో రాస్తే ఎలా ఒక రకమైన మార్కులు వేస్తారన్న ప్రశ్నకు కమిషన్ నుంచి సమా ధానం లేదని వెంటనే హైకోర్టు తీర్పును అమలు చేయాలని గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# సింగరేణి కార్మికులకు డబుల్ ధమాకా

● 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు రూ.819 కోట్ల బోనస్ ● ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 లు ● 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500 లు ● కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ ● భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం ● జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి ● కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి ● ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు ● వచ్చే ఐదేళ్లపాటు కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలి ● సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పోరాటాన్ని చరిత్ర ఎప్పటికీ మరువదు. రాష్ట్ర సాధన ప్రక్రియలో ప్రత్యేక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులను మా పార్టీ, ప్రభుత్వం ఎప్పటికీ గుర్తిస్తూనే ఉ ంటుంది. సింగరేణిని లాభాల బాటలో నడిపించేందుకు కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారు. అందుకే సింగరేణి లాభాలలో కార్మికులకు వాటాలు పంచాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా సింగరేణిని తీర్చిదిద్దుతాం. సింగరేణి మొత్తం ఆదాయం రూ.6394 కోట్లు. ఇందులో రూ.4034 కోట్లు భవిష్యత్ పెట్టుబడులకు కేటాయించాం. రూ. %శ్రీ%2,360 కోట్లు నికర లాభాలు వచ్చాయి. అందులో 34 శాతం రూ.819 కోట్లు పర్మినెంట్ కార్మికులకు బోనస్ కోసం కేటాయించాం. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు గత ఏడాది రూ.5000 బోనస్ అందించాం. ఈసారి కాంట్రాక్టు కార్మికులకు రూ.5500 బోనస్ అందిస్తున్నాం. ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన గనులను కూడా సింగరేణికి అప్పగించేలా చూడాలని కార్మికులు కోరారు. ప్రైవేటు భాగస్వామ్యం పెరుగుతూ పోతే భవిష్యత్ లో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.. ఆ దిశగా కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. భవిష్యత్ లో కార్మికులకు అండగా ఉంటాం.. సింగరేణి సంస్థను లాభాల బాటలో పయనించేందుకు కృషి చేస్తాం. కార్మికులకు దీపావళికి కూడా బోనస్ ప్రకటిస్తాం. కేంద్రం జీఎస్టీని సవరించడంతో రాష్ట్రానికి దాదాపు రూ.7 వేల కోట్లు ఆదాయం తగ్గింది. తక్షణమే రాష్ట్రానికి జరిగే నష్టాన్ని కేంద్రమే పూడ్చాలని డిమాండ్ చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ నాయకత్వంలో మహిళా సాధికారత దిశగా అడుగులు

● కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం ● మహిళలు ఆర్థిక వృద్ధి సాధించడానికి సున్నా వడ్డీ రుణాలు ● ఆర్టీసీ బస్సు,పెట్రోల్ బంకులు ,సోలార్ పవర్ యజమానులుగా ,ఇందిరా క్యాంటీన్ ల వంటి ఎన్నో పథకాలు అమలు ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది.. మహిళలు ఆర్థిక వృద్ధి సాధించడానికి సున్నా వడ్డీ రుణాలు అందించడంతో పాటు మహిళలలే యజమానులుగా ఉండేలా ఆర్టీసీ బస్సు యజమానులుగా,పెట్రోల్ బంకులు యజమానులుగా ,సోలార్ పవర్ యజమానులుగా ,ఇందిరా క్యాంటీన్ లు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తుంది. ఆర్టీసీ లో ఉచిత ప్రయాణంతో మహిళలు ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండుగ జరుపుకుంటు తమ సొంతూర్లకు వెళ్తున్నారు. విద్య, వైద్యాన్ని పేద, మధ్య తరగతి వర్గాలకు ఈ పథకం చేరువ చేస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత సమీప పల్లె, గిరిజన ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య రెట్టింపు అవుతోంది. ఆర్టీసీ మహిళా ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో పండగ త్యాగం చేసి విధుల్లో ఉన్నారు.. వారికి అభినందనలు. పండగ సెలవులు ప్రారంభం కాగానే నగరం నుండి గ్రామీణ ప్రాంతాలకు వెళ్తున్న ప్రయాణికులను తరలించడానికి ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు 225 కోట్ల సార్లు మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.. 7430కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేశారు.. ఈ డబ్బులు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించింది. దాదాపు 7 ఏళ్లకుపైగా పెండింగ్ లో ఉన్న 2017 వేతన సవరణను చేసి.. ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్ ను ప్రభుత్వం ఇచ్చింది. పెండింగ్‌లో ఉన్న అన్నీ డీఏలను విడుదల చేసింది. త్వరలోనే హైదరాబాద్ లోపల 2800 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తం. కాలుష్య నివారణకు ఇవి ఎంతగానో సహకరిస్తాయి.ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేసింది ప్రజా ప్రభుత్వం. మహిళా కేంద్రంగా ఇందిరమ్మ ఇళ్లు,నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ లాంటి ఎన్నో పథకాలు అమలు అవుతున్నాయి. ఈ బతుకమ్మ పండగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్న అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అధికారుల పర్యవేక్షణ ముఖ్యం బతుకమ్మ ఉత్సవాలు ,దేవి నవరాత్రులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి, ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచనలతో సంబంధిత శాఖలు పండగలు ఉత్సవాలు జరుపుకోవడానికి అన్ని ప్రాంతాల్లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించడం జరిగింది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్లు ,పంచాయతీరాజ్ అధికారులు ,గ్రామ కార్యదర్శిలు , గ్రామ పరిపాలన అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించుకుంటున్నాం. కాకతీయుల కాలం నుండి చారిత్రాత్మక హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు, ఎల్లమ్మ ఆలయం బతుకమ్మ పండగ ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అన్ని పార్టీల నాయకులను అధికారులను పిలిచి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. బతుకమ్మ పండుగ, రామ్ లీలా, దసరా ఉత్సవాలకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించుకున్నాం. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు జరుగుతున్నాయి..ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు.





# మాజీ డీఎస్పీ నళినికి దత్తన్న పరామర్శ

● ఆరోగ్యం విషయంలో అధికంగా చింతించాల్సిన అవసరం లేదని సూచన ● ఆయుర్వేద వైద్య విధానాల ద్వారా పూర్తి ఆరోగ్యవంతురాలిగా మారుతారని భరోసా ● చికిత్స అందించేందుకు రాందేవ్ బాబా అంగీకరించారని వివరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి మాజీ డిఎస్పీ నళినిని మాజీ గవర్నర్ బండారు దాత్తాత్రేయ ఫోన్ లో పరామర్శించి, భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించి, ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ప్రముఖ తెలంగాణ ఉద్యమకారిణి, నాకు అత్యంత ఆత్మీయురాలు, మాజీ డి.ఎస్.పీ. నళిని ఆరోగ్య పరిస్థితి గురించి ఆమె ఫేస్‌బుక్ ఖాతా ద్వారా అలాగే పత్రికలలో చదివి తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని, ఈ రోజు వారితో ఫోన్‌లో మాట్లాడి, స్వయంగా ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశానని, వారు వ్యక్తపరిచిన ఆవేదన విని చాలా బాధ కలిగిందని, అయినప్పటికీ ఆమెను ధైర్యపరుస్తూ గతంలో ఏ విశ్వాసంతో, ఏ నిబద్ధతతో జీవితం గడిపారో, అదే విశ్వాసంతో ముందుకు సాగాలని, ఆరోగ్యం విషయంలో అధికంగా చింతించాల్సిన అవసరం లేదని ప్రోత్సహించానని దత్తాత్రేయ తెలిపారు.ఆయుర్వేద వైద్య విధానాల ద్వారా పూర్తి ఆరోగ్యవంతురాలిగా మారుతారని తనకు గట్టి నమ్మకం ఉందని, ఇందుకోసం నాకు సుపరిచితులైన రామ్ దేవ్ బాబా ని సంప్రదించానని, నళిని కి హరిద్వార్‌లో ఆయుర్వేద చికిత్స అందించేందుకు వారు అంగీకరించారని బండారు దత్తాత్రేయ తెలియజేసారు. తన ఆరోగ్య విషయాన్నీ కరుణామయుడైన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్ళిందిగా వారి అభ్యర్థన మేరకు తప్పకుండ తాను లేఖ ద్వారా ఈ విషయాన్నీ ప్రధాన మంత్రి మరియు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వైద్య సహాయాన్ని అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, భావిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ తెలిపారు.

వినడం ఒక కళ,
మాట్లాడడం ఒక నైపుణ్యం."

- డా. సి. నారాయణ రెడ్డి



జీవితం అనేది పరీక్ష, దాన్ని ఎదుర్కొనే
ధైర్యం నీదైతే నీవే విజేత."

- రామానుజన్



"నిజాయితీ కలవాడు ఎప్పుడూ
ఓడిపోడు."

- అన్నా హజారే



# పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్

**● సాంకేతికతతోనే ప్రజలకు పాలన మరింత చేరువ ● వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఏపీలో 751 పౌరసేవలు**

**● విశాఖలో జరిగిన 28 వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో సీఎం చంద్రబాబు**

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్నెన్స్ సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ -డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్ తో జరుగుతున్న 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్ధంగా నిర్వహించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ - గవర్నెన్స్ అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని సీఎం అన్నారు. ఈ-ఫైల్స్, ఈ-కేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందని అన్నారు. అలాగే ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీతో వచ్చిన విస్తృత ప్రయోజనాలను అందిపుచ్చు కోగలుగుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తూ పాలనను వారి మొబైల్ ఫోన్ల వరకూ తీసుకెళ్లామని స్పష్టం చేశారు. మరోవైపు సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాలతోనూ పోటీ పెరిగిందని సీఎం అన్నారు.



**సంజీవని ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలుకు అవకాశం**

ఆంధ్రప్రదేశ్ లో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం సూచించారు. క్వాంటం వ్యాలీతో ఇక్కడ ఓ ఎకో సిస్టం ఏర్పాటు అవుతోందని సీఎం తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులతో ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ పరంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదన తదితర రంగాలు కూడా వేగంగా మారుతున్నాయని ఈ పరిస్థితుల మధ్య వచ్చే 10 ఏళ్ల కాలం మన దేశానికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్పత్తుల నినాదాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపిన ముఖ్యమంత్రి.. దానికి అనుగుణంగా దేశంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ గా మారాలన్నారు. ఏపీలో వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని త్వరలో ఈ వ్యవస్థను మొత్తం దేశానికీ అమలు చేసేందుకు అస్కారం ఉందని అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు ఏమేరకు ఈజ్ ఆఫ్ లివింగ్ ను చేరువ చేశామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గతంలో బీపీఓ విధానాన్ని అందిపుచ్చుకోవటం ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు



లభించాయని ఇప్పుడు కొన్ని యాప్ ల ద్వారా వచ్చే ఆర్ధిక ప్రయోజనాలు విదేశాలకు వెళ్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. టెక్నాలజీలో మరో కీలకమైన అంశంగా సెమికండక్టర్ల పరిశ్రమ పైనా దృష్టి పెట్టాలని అన్నారు. ఓ సెమీ కండక్టర్ పరిశ్రమను ఏపీకి కేటాయించటంపై ప్రధానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివృద్ధిలో ఏపీ కూడా ప్రధాన భాగస్వామి అవుతుందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ ఏపీ సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె.విజయానంద్ తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యం

**● కాలుష్య నియంత్రణ మండలి చట్టబద్ధమైన సంస్థ... మండలిని బలోపేతం చేయా ● పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్దాం ● కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది... విధులు సమగ్ర నివేదిక సిద్ధం చేయండి ● మండలి విధులు, నిధులు, ప్రస్తుత పరిస్థితి ప్రజలకు తెలియా ● అటవీ, పర్యావరణ ముఖ్య కార్యదర్శితో సమావేశమైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మనకు మన పెద్దలు అందించినంత స్వచ్ఛమైన గాలి, నీరు భావి తరాలకు ఇవ్వగలమా? సాధ్యమైనంత స్వచ్ఛంగా ప్రకృతి వనరులను అందించే లక్ష్యంతో పని చేయాలి. గోదావరి పరీవాహక ప్రాంతంలో సైతం నీటిని కొనుక్కొని తాగాల్సి వస్తోంది.. అక్కడి నీరు కలుషితం కావడానికి ఆక్వా రంగం, పేపర్ మిల్లులు కారణంగా ఉన్నాయి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం శాసన సభ కార్యక్రమాలు నడుస్తున్న సందర్భంలో తన ఛాంబర్ లో అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజతో సమావేశమయ్యారు. కాలుష్య నియంత్రణ మండలిపై టిడిపి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు చేసిన ఆరోపణల క్రమం, మండలి సిబ్బంది, బాధ్యతలపై చర్చించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి అనేది చట్టబద్ధమైన సంస్థ అనీ, ఈ మండలి విధుల నిర్వహణలో ప్రభుత్వ పర్యవేక్షణ పాక్షికంగా ఉంటుందని అధికారులు వివరించారు. పంచాయతీరాజ్ లాంటి శాఖలపై ప్రభుత్వం నేరుగా పర్యవేక్షించి, నియంత్రణ ఉంటుందని... పీసీబీ నిర్ణయాలు, విధుల నిర్వహణపై పర్యవేక్షణలో కొన్ని పరిమితులు ఉంటాయని, పీసీబీ కార్యనిర్వహక మండలికి చట్టబద్ధంగా అధికారాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేస్తూ - 'రాష్ట్రానికి పెట్టుబడులకు ప్రోత్సహిస్తూనే కాలుష్య నియంత్రణకు సంబంధించిన నిబంధనలు అమలు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ పేరిట పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలే చోటు చేసుకున్నాయి. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. విశాఖ ప్రాంతంలో ఉన్న ఫార్మా సంస్థలు ఉన్నాయి. వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనలు అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశం చేశాము' అన్నారు.

**ఈ ప్రశ్నలపై సమగ్ర నివేదిక ఇవ్వా**

ఈ సందర్భంగా అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి ముందు ఉప ముఖ్యమంత్రివర్యులు కొన్ని ప్రశ్నలు ఉంచారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది ఎందరు, వారి విధులు ఏమిటి? అందులో రెగ్యులర్ ఉద్యోగులెందరు? సిబ్బంది కొరత ఎంత? కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఏ మేరకు ఉన్నారు... వారికి అప్పగిస్తున్న విధులేమిటి? అంశాలతోపాటు విధుల నిర్వహణకు మండలికి ఉన్న మౌలిక సదుపాయాలూ, వారికి ఇచ్చే ఆర్థిక వనరులు, ఆడిట్ ఏ విధంగా చేస్తున్నారు, ఆడిట్ లో గుర్తించిన అంశాలేమిటి? కాలుష్య నియంత్రణ మండలి ఇప్పటి వరకూ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అంశంపై ఏ మేరకు దృష్టి సారించింది, వాటి ఫలితాలు ఏమిటి, అనుసరిస్తున్న సాంకేతికత ఏమిటి, కాలుష్య నియంత్రణ మండలి వెబ్ సైట్ పని తీరు ఎలా ఉంది? ప్రాంతాలవారీగా జల, వాయు, శబ్ద కాలుష్యాల వివరాలు అప్ డేట్ చేస్తున్నారా? ప్రజలకు ఏ మేరకు సమాచారం అందుబాటులో ఉంటోంది లాంటి పలు ప్రశ్నలను ముఖ్య కార్యదర్శి ముందు ఉంచారు. ఈ ప్రశ్నలపై సమగ్ర వివరణతో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. పీసీబీతో తొలి సమావేశంలో ఈ అంశాలు ప్రస్తావించానని, అసెంబ్లీలో ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు అక్కడే వివరాలు అందించామని ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రస్తావించారు. అధికారులు సమగ్ర నివేదిక అందించాక... అవగాహన కలిగేలా పూర్తి వివరాలు ప్రజలకు తెలియచేద్దాము అన్నారు. రాష్ట్రంలో కాలుష్య, పర్యావరణ కార్యక్రమాల్లో యువతను, విద్యార్థులను భాగస్వాములను చేయడం ద్వారా క్షేత్ర స్థాయి వరకూ అవగాహన పెరుగుతుందన్నారు. పరిశ్రమల నిర్వాహకులను, అకడమిక్ రంగంతో అనుసంధానిస్తే కాలుష్య నియంత్రణలో ఆర్ అండ్ డి అభివృద్ధి చెందుతుందన్నారు. పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాల్ని పొందాలని భావించేవారి విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని అధికారులకి ఉప ముఖ్యమంత్రివర్యులు దిశా నిర్దేశం చేశారు.



# సూపర్ జీఎస్టీతో ప్రజలకు ఎంతో మేలు

**● భవిష్యత్ తరాలను అభివృద్ధి వైపు అడుగులు వేయించే సంస్కరణలివి ● సంస్కరణలతో ఆదా అయ్యే సొమ్ముతో అభివృద్ధి చెందాలి ● తగ్గిన ధరలతో ఆనందంగా దసరా-దీపావళి పండుగలు ● జీఎస్టీ సంస్కరణల లాభాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం ● దసరా నుంచి దీపావళి వరకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు ● జీఎస్టీ సంస్కరణల ప్రచారంపై సభలో సీఎం చంద్రబాబు ప్రకటన**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో... సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున లాభం జరుగుతుందని సీఎం వివరించారు. సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. సోమవారం జరిగిన మూడో రోజు అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రచార కార్యక్రమాలపై శాసనసభలో ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "జీఎస్టీ 2.0 ఫలాలు రాష్ట్ర ప్రజలందరికీ అందేలా మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్ , పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయి. నిత్యావసర వస్తువుల్లో 99 శాతం వస్తువులపై సున్నా శాతం పన్ను ఉంది. చిన్న చిన్న వ్యాపారాలకు లబ్ది కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రయోజనం కలుగుతుంది. స్వదేశీ, మేక్ ఇన్ ఇండియా నినాదాలకు ప్రత్యక్షంగా నెక్స్ జెన్ జీఎస్టీ సంస్కరణలు పెద్ద ఎత్తున తోడ్పడతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు పెద్ద ఎత్తున సహకారం లభిస్తుంది. గ్లోబల్ బ్రాండ్లుగా భారతీయ ఉత్పత్తులు పోటీ పడేందుకు పెద్ద ఎత్తున ఆస్కారం కలుగుతుంది. భారతీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశాభివృద్ధిలో నేరుగా భాగస్వాములైనట్టే. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రతి ఇంటికీ తెలిసేలా ప్రచారం నిర్వహిస్తాం. 65 వేలకు పైగా సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాం." అని చంద్రబాబు వివరించారు. "సంస్కరణలతో అభివృద్ధి, సంపద సృష్టి జరిగే అవకాశం ఉంటుంది. నిత్యావసర సరకులు, గృహోపకరణాలు, ఔషధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు, క్రీడా వస్తువులు, మహిళలు, చిన్నారులు, రవాణా, హోటల్లు ఇలా వేర్వేరు రంగాల్లో పన్నులు తగ్గుతాయి. వ్యవసాయ ఉపకరణాల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయి. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా కూడా ప్రచారం నిర్వహించాలని నిర్ణయించాం. 10 వేల రైతు సేవా కేంద్రాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తాం. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికీ వివరాలు తెలిసేలా అన్ని టచ్ పాయింట్లు ఏర్పాటు చేస్తాం. విద్యా సంస్థలు, కళాశాలల్లో వ్యాస రచనా పోటీలు నిర్వహిస్తాం. సోమవారం నుంచి అక్టోబరు 19వ తేదీ వరకు 26 జిల్లాల్లో జీఎస్టీ సంస్కరణలపై ప్రచారం చేస్తాం. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలు చేపడతాం. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ఇలా వేర్వేరు రకాలుగా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించాం. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ప్రచారం, హోర్డింగులు, మాస్ అవుట్ రీచ్ ఇంటర్వ్యూలు, సోషల్ మీడియా ద్వారా సెల్ఫీ కంటెస్ట్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేపడతాం. అలాగే సాండ్ ఆర్ట్ వంటి వాటి ద్వారా విస్తృతంగా ప్రచారం చేపడతాం. అలాగే జీఎస్టీ సంస్కరణలపై సెమినార్లను కూడా నిర్వహిస్తాం. దుకాణాల వద్ద కూడా జీఎస్టీ తర్వాత తగ్గింపు ధరలను కూడా ప్రదర్శించేలా చూస్తాం.

# చదువుకు దూరం కాకూడదనే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**● అద్దంకి పరిధిలో ఇప్పటికే 3000 సైకిళ్ల పంపిణీ ● ప్రయాణ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు చెప్పాలి ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి**

అద్దంకి: విద్యార్థులు దూరాభారంతోనే లేక రవాణా సౌకర్యాలు లేకపోవడంతోనే చదువుకు దూరం కాకూడదనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సహచర మంత్రి డీబీవీ స్వామితో కలిపి అద్దంకిలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడంతో పాటు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ముందుగా శ్రీ ప్రకాశం, గొరకాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 400 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఇరువురు మంత్రులు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ బస్సుల కోసం నిరీక్షించడం, తల్లిదండ్రులు స్కూళ్ల వద్దకు వచ్చి వదిలి వెళ్లడం వంటి ఇబ్బందులు ఇకపై ఉండవు అన్నారు. సైకిల్ తొక్కితే ఆరోగ్యానికి కూడా మంచిది అన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 10,000 మందికి సైకిళ్లను ఉచితంగా అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అన్ని పనులూ ప్రభుత్వాలు చేయలేవని స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎస్ఆర్ నిధులు, స్వచ్ఛంధ సంస్థలు, స్నేహితులు, దాతల సహాయంతో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రూ.4.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఇప్పటి వరకు 15 భవనాలను నిర్మించినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా నెడ్ క్యాప్ సహకారంతో సుమారు వెయ్యి కోట్ల విలువయిన 2000 సైకిళ్లను విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు సైకిళ్ళు, వికలాంగులకు ట్రైస్కూటర్ల పంపిణీతో వారంతా సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా పిల్లల్ని సైకిళ్లపై స్కూళ్లకు పంపించే విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు చెప్పాలన్నారు. జాతీయ రహదారుల్లో ప్రయాణం చేసేప్పుడు జాగ్రత్తగా



ఉండాలని ట్రాఫిక్ సమయంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించాలన్నారు. ప్రమాదాలు జరగకూడదని, ఎటువంటి ప్రాణ నష్టం జరగకూడదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

# ఆప్కో పండగ బొనాంజా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దసరా, దీపావళి నేపథ్యంలో ఆప్కో భారీ డిస్కౌంట్ ప్రకటించింది. పండగలను తెలుగుదనం ఉట్టిపట్టేలా జరుపుకోడానికి చేనేత వస్త్రాల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ అందజేయాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేత పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరో వైపు చేనేత వస్త్రాల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం రాష్ట్ర, జాతీయ స్థాయిలో చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహిస్తోంది. అదే సమయంలో చేనేత దుస్తుల వినియోగంలో పెరిగేలా భారీ డిస్కౌంట్లు అందజేయడంతో పాటు ఈ కామర్స్ లో అమ్మకాలకు పెట్టింది. నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేనేత దుస్తులను డోర్ డెలివరీ చేస్తోంది. ఈ నేపథ్యంలో దసరా, దీపావళి పండగలను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశాలతో ఆప్కో నిర్ణయించింది. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. ఈ షో రూమ్ ల్లో కొనుగోలు చేసే చేనేత వస్త్రాలపై 40 శాతం మేర భారీ డిస్కౌంట్ అందజేయనున్నారు. ఇంటిల్లపాది చేనేత దుస్తులు ధరించి, దసరా, దీపావళి పండగలు తెలుగింటి సంప్రదాయంలో ఘనంగా నిర్వహించుకోడానికి ఈ భారీ డిస్కౌంట్ దోహదపడడం ఖాయమని ప్రభుత్వం భావిస్తోంది. డిస్కౌంట్ తో సంప్రదాయ రీతిలో పండగ చేస్కుందాం : దసరా, దీపావళి పండగ నేపథ్యంలో ఆప్కో షో రూమ్ ల్లో చేనేత వస్త్రాల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. చేనేత వస్త్రాలపై 40 శాతం డిస్కౌంట్ తో వినియోదారులకు ఆర్థికంగా ఎంతో మేలు కలుగుతుందన్నారు. అదే సమయంలో చేనేత దుస్తుల అమ్మకంతో నేతన్నలకు కూడా ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. దసరా, దీపావళి పండగలను దృష్టిలో పెట్టుకుని వినియోగదారులు, చేనేతల కుటుంబాల్లో ఆనందాలు నింపడమే లక్ష్యంగా 40 శాతం డిస్కౌంట్ అందజేస్తున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు తెలుగింటి సంప్రదాయానికి నిలువెత్తు ప్రతిబింబమన్నారు. ఇంటిల్లపాది చేనేత దుస్తులు ధరించి నేతన్నలకు అండగా నిలుద్దామని, దసరా, దీపావళి పండగలను సంతోషంగా జరుపుకుందామని మంత్రి సవిత ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## మధ్య తరగతి ప్రజలకు మధురమైన కానుక

### కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ రాణా



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మధ్యతరగతి ప్రజలు కు ఇంతటి ఆర్థిక వెసులుబాటు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ రాణా పేర్కొన్నారు. సరళీకృత జిఎస్టీ పై విశాఖ మహా నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.విశాఖ జిల్లా అధ్యక్షుడు పరసురామ రాజు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ రాణా ప్రతి షాప్ యజమాని ని కలవడంతో పాటు సామాన్య వినియోగదారులు తో కూడా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దసరా, దీపావళి కి గొప్ప బహుమతి గా సరళీకృత జిఎస్టీ ని అభివర్ణించారు. జిఎస్టీ వల్ల నూతన నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటారు అన్నారు. ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ స్వదేశీ వస్తువు లు వినియోగించాలని పిలుపు ఇచ్చారు. స్వదేశీ వస్తువు లు వాడకం ద్వారా స్థానిక మార్కెట్ బలపడుతుందని మాధవ్ పేర్కొన్నారు. అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ మాట్లాడుతూ దసరాకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గొప్ప కానుక ఇచ్చారు అన్నారు. అదేవిధంగా దేశ ప్రజలు కు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కొనుగోలు శక్తి పెంచేందుకు జిఎస్టీ భారం పేద ప్రజల కు భారం లేకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కె. సురేంద్రమోహన్ , యు సుజాత రాజు, పార్వతీపురం జిల్లా ఇంచార్జ్ శ్రీ ప్రకాష్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్. దానేష్ , డి. రమేష్ , ఎస్. నూకరాజు , జిల్లా సెక్రెటరీ డి.మహేష్ , జిల్లా మీడియా ఇంచార్జ్ టి.కోటేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 25న డీఎస్సీ నియామక

# పత్రాల అందజేత

**● పవన్‌ను ఆహ్వానించిన లోకేశ్ ● అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి పవన్‌తో మంత్రి లోకేశ్ భేటీ ● డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆహ్వానం ● పలు అంశాలపై ఇరువురు నేతల మధ్య సంభాషణ ● ఇటీవలే 16,347 ఉపాధ్యాయ పోస్టుల తుది జాబితా విడుదల ● విజయవంతంగా ముగిసిన మెగా డీఎస్సీ-2025 ప్రక్రియ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్‌తో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. సభా కార్యక్రమాలకు విరామం ఇచ్చిన సమయంలో వీరిద్దరూ భేటీ అయి పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ముఖ్యంగా, రాష్ట్రంలో ఇటీవల పూర్తయిన మెగా డీఎస్సీ-2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమానికి పవన్ కల్యాణ్‌ను మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. ఈ నెల 25వ తేదీన డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ కొలువుల భర్తీ ప్రక్రియను ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసింది. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించిన తుది ఎంపిక జాబితాను సెప్టెంబర్ 15న విడుదల చేసిన విషయం తెలిసిందే. పవన్ ను కలిసి సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ... గత ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు ప్రత్యర్థులు దాదాపు 106 కేసులు వేశారని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
సత్తుపల్లి మునిసిపాలిటీ, ఖమ్మం జిల్లా,
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. E/SPL/110/2025 తేది: 22-09-2025
1) పని మొత్తం విలువ 13.00 లక్షలు 2) బిడ్ డాక్యుమెంట్ల సమర్పణ ప్రారంభ తేదీ 23.09.2025 ఉ॥ 11.00 గంటలకు 4) బిడ్ డాక్యుమెంట్ల సమర్పణ ముగింపు తేదీ: 26.09.2025 ఉ॥ 11.00 గంటలకు ఏవైనా ప్రశ్నలకు కమిషనర్, సత్తుపల్లి మునిసిపాలిటీ సెల్ నంబర్ 8008801220, 9030613631 నంబర్లను సంప్రదించండి. మెయిల్: npsathupalli2@gmail.com మరియు npsathupalli@gmail.com.
సం/- మునిసిపల్ కమీషనర్,
సత్తుపల్లి మునిసిపాలిటీ
DIPR.RO.No.8460-PP/CL/Advt/1/2025-26 , Dt: 22-09-2025

# ముందే వచ్చిన దసరా,దీపావళి!

“ఒకే దేశం, ఒకే పన్ను” అనే నినాదంతో భారతదేశం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడు, అది ఒక ఆర్థిక సంస్కరణ మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించే ఒక మహత్తర ప్రయత్నం. గతంలో ఉన్న పన్నుల భారం, ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్, సర్వీస్ ట్యాక్స్ వంటి పరోక్ష పన్నుల గందరగోళం మధ్య సామాన్య ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాలు నిరంతరం ఆర్థిక భారంతో సతమతమయ్యేవారు. జీఎస్టీ విధానం ఈ సంక్లిష్టతను తొలగించి, పారదర్శకతను పెంచింది. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలు, ముఖ్యంగా అనేక వస్తువులపై పన్నుల తగ్గింపు, ఒక పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మధ్యతరగతి ప్రజలే వెన్నెముక. జీఎస్టీ సంస్కరణల వల్ల వీరు అత్యధిక ప్రయోజనం పొందారు. ఒకప్పుడు గృహోపకరణాలు, కార్లు, స్కూటర్లు వంటి వస్తువులపై 28% పన్ను ఉండేది. ఇప్పుడు ఈ పన్ను రేటును 18%కి తగ్గించడం వల్ల, ఆ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయి. ఇది మధ్యతరగతి కుటుంబాలకు ఒక గొప్ప ఉపశమనం. తమ కలల ఇంటిని ఆధునిక పరికరాలతో అలంకరించుకోవడం, సొంత వాహనాన్ని కొనుగోలు చేయడం ఇప్పుడు మరింత సులభమైంది. అంతేకాకుండా, జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడం మధ్యతరగతికి ఒక డబుల్ బొనాంజా. గతంలో బీమా ప్రీమియంలపై పన్ను భారం ఎక్కువగా ఉండేది. ఇప్పుడు ఆ భారం తగ్గడంతో, ప్రతి కుటుంబం ఆర్థికంగా సురక్షితంగా ఉండగలుగుతుంది. ఇది వారి భవిష్యత్తుపై ఉన్న ఆందోళనను తగ్గిస్తుంది. నిత్యావసర వస్తువులైన పాలు, నెయ్యి, పనీర్ వంటి వాటిపై పన్నులు తగ్గడం వల్ల వారి నెలవారీ ఖర్చులు తగ్గుతున్నాయి. ఈ పొదుపును వారు తమ పిల్లల విద్య, ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. జీఎస్టీ సంస్కరణలు పేద వర్గాలకు కూడా ఒక ఆశాదీపంగా మారాయి. బియ్యం, గోధుమలు, పప్పులు, కూరగాయలు వంటి నిత్యావసర ఆహార పదార్థాలపై పన్నులు తగ్గించడం లేదా మినహాయించడం వల్ల వారి దైనందిన జీవన వ్యయం గణనీయంగా తగ్గుతుంది. ఇది వారికి ఆర్థిక భద్రతను కల్పిస్తుంది. వైద్య ఉపకరణాలు, మందులపై జీఎస్టీ తగ్గింపు పేదల ఆరోగ్యానికి ఒక వరంగా మారింది. థర్మామీటర్లు, గ్లూకోమీటర్లు వంటి వైద్య పరికరాలపై పన్నులు తగ్గడం వల్ల పేదలు మెరుగైన వైద్యం పొందగలుగుతున్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల మందులపై పన్నులు తగ్గించడం వారిపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. అలాగే, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ, పెన్సిళ్లు వంటి విద్యా సంబంధిత వస్తువులపై పన్నులు తగ్గడం వల్ల పేద పిల్లలు సులభంగా విద్యను అభ్యసించగలుగుతున్నారు. ఇది వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుంది.జీఎస్టీ కేవలం మధ్యతరగతి, పేద ప్రజలకే పరిమితం కాలేదు. ఇది సమాజంలోని ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూర్చింది. వ్యవసాయ ఉపకరణాలు, ట్రాక్టర్లు, ఎరువులపై జీఎస్టీ రేటు తగ్గించడం వల్ల రైతులపై పెట్టుబడి భారం తగ్గింది. ఇది వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తుంది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మరియు చిరు వ్యాపారులకు జీఎస్టీ నమోదు పరిమితిని పెంచడం, పన్ను విధానాన్ని సరళీకృతం చేయడం వల్ల వారిపై పన్ను భారం తగ్గింది. ఇది వారి వ్యాపారాలను విస్తరించుకోవడానికి సహాయపడుతుంది. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మహిళలు ఎక్కువగా ఉపయోగించే వస్తువులైన టూత్ పేస్ట్, సబ్బులు, షాంపూలు, చేనేత వస్త్రాలపై పన్నులు తగ్గడంతో వారి బడ్జెట్ సౌకర్యవంతంగా మారింది. బైకులు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ వంటి వస్తువులపై పన్నులు తగ్గడం వల్ల యువతరం తమ అభిరుచులకు అనుగుణంగా వస్తువులను సులభంగా కొనుగోలు చేయగలుగుతుంది.జీఎస్టీ సంస్కరణలు పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడమే కాకుండా, పారదర్శకతను పెంచాయి. వ్యాపారాలు పన్ను ఎగవేతకు పాల్పడకుండా నిరోధించాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల ప్రజల చేతిలో ఖర్చు చేయడానికి ఎక్కువ డబ్బు మిగులుతుంది. దీనివల్ల మార్కెట్లో వస్తువులకు డిమాండ్ పెరిగి, ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. జీఎస్టీ సంస్కరణలు సామాన్య ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించి, వారి ఆశలను, కలలను సాకారం చేసేందుకు దోహదపడ్డాయి. ఇది నిజంగా ఒక “బచత్ ఉత్సవ్” (పొదుపు పండుగ) అని చెప్పవచ్చు. ఈ పండుగ వాతావరణం దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిస్తుంది. ఇది కేవలం పన్నుల సంస్కరణ కాదు, అభివృద్ధి మరియు సంక్షేమానికి కొత్త బాటలు వేసే ఒక ప్రగతిశీల నిర్ణయం. జీఎస్టీ వ్యవస్థతో భారతదేశం ఒక బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా అడుగులు వేస్తోంది. 19 నిమిషాల టెలివిజన్ ప్రసంగంలో, ప్రధానమంత్రి మోదీ, సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చిన ఈ కొత్త పన్ను విధానాన్ని “తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు”గా అభివర్ణించారు, ఇది “ఆత్మనిర్భర్ భారత్” (స్వయం సమృద్ధ భారతదేశం) దిశగా ఒక నిర్ణయాత్మక అడుగు అని పేర్కొన్నారు. వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్టీ) కు సంబంధించిన ప్రభుత్వ రెండవ ప్రధాన సంస్కరణ, దీనిని “జీఎస్టీ 2.0” అని పిలుస్తున్నారు, విస్తృతమైన రేటు తగ్గింపులతో సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చింది. అన్ని వ్యక్తిగత జీవిత బీమా పాలసీలు, ఇందులో టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లు, ఎండోమెంట్ పాలసీలు, మరియు యూనిట్-లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లు ఉన్నాయి, ఇప్పుడు జీఎస్టీ నుండి మినహాయించబడ్డాయి. ఈ వ్యక్తిగత జీవిత పాలసీల రీఇన్సూరెన్స్ కూడా మినహాయింపు కిందకు తీసుకురాబడింది. అదేవిధంగా, ఫ్యామిలీ ప్లాన్‌లు మరియు సీనియర్ సిటిజన్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆరోగ్య బీమా పాలసీలతో సహా వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలు జీఎస్టీ 2.0 కింద జీఎస్టీ నుండి మినహాయించబడ్డాయి. రవాణా సేవల విషయానికొస్తే, రోడ్డు ద్వారా ప్రయాణీకుల రవాణాకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా 5 శాతం పన్ను విధించడం కొనసాగుతుంది. అయితే, రవాణా ఆపరేటర్లు కోరుకుంటే ఐటిసి తో 18 శాతం చెల్లించడానికి ఎంచుకోవచ్చు. విమాన ప్రయాణానికి సంబంధించి, ఎకానమీ క్లాస్ టికెట్‌లపై 5 శాతం పన్ను కొనసాగుతుంది, అయితే బిజినెస్ మరియు ఇతర ప్రీమియం క్లాస్‌లు 18 శాతం పన్నును ఆకర్షిస్తాయి. స్థానిక డెలివరీ సేవలపై జీఎస్టీ మరియు రేటు విషయానికి వస్తే, ఒక ఇ-కామర్స్ ఆపరేటర్ ద్వారా నమోదుకాని సర్వీస్ ప్రొవైడర్ స్థానిక డెలివరీ సేవలను అందిస్తే, జీఎస్టీ బాధ్యత ఇ-కామర్స్ ఆపరేటర్‌కు బదిలీ అవుతుంది. డెలివరీ ప్రొవైడర్ జీఎస్టీ కింద నమోదు చేసుకుంటే, ఆ ప్రొవైడర్ పన్ను చెల్లించడానికి బాధ్యత వహిస్తారు. స్థానిక డెలివరీ సేవలపై 18 శాతం ప్రామాణిక రేటు నిర్ణయించబడింది.మందులు ఎందుకు పూర్తిగా జీఎస్టీ నుండి మినహాయించబడలేదు అనే విషయంపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టత ఇచ్చింది. మందులను పూర్తిగా మినహాయిస్తే, తయారీదారులు ముడిసరుకు మరియు ప్యాకేజింగ్ వంటి ఇన్‌పుట్‌లపై ఐటిసి ని క్లెయిమ్ చేసుకునే సామర్థ్యాన్ని కోల్పోతారు. ఇది వారి ఉత్పత్తి ఖర్చులను పెంచుతుంది, ఆ భారం చివరికి వినియోగదారులపై పడుతుంది. అందుకే మందులపై 5 శాతం పన్ను విధించడం కొనసాగుతుంది. లీజింగ్ మరియు అద్దె విషయానికొస్తే, ఆపరేటర్ లేకుండా వస్తువులను లీజింగ్‌కు లేదా అద్దెకు ఇవ్వడంపై, ఆ వస్తువులకే వర్తించే రేటుతో పన్ను విధించబడుతుంది. ఉదాహరణకు, కారు అమ్మకంపై 18 శాతం జీఎస్టీ ఉంటే, డ్రైవర్ లేకుండా ఆ కారును లీజుకు ఇవ్వడంపై కూడా 18 శాతం పన్ను విధించబడుతుంది. ఇదే సూత్రం ఇతర వస్తువులకు కూడా వర్తిస్తుంది.దిగుమతులపై జీఎస్టీ రేట్లు మరియు కొన్ని ఉత్పత్తులకు మినహాయింపుల విషయానికి వస్తేబీ జీఎస్టీ 2.0 కింద సవరించిన రేట్లు దిగుమతులకు కూడా వర్తిస్తాయి. సెప్టెంబర్ 22 నుండి కొత్త రేట్ల ప్రకారం ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ విధించబడుతుంది, నిర్దిష్ట మినహాయింపు నోటిఫై చేయబడకపోతే. అల్ట్రా హై టెంపరేచర్ (యు హెచ్ టి ) ప్రాసెస్ చేసిన పాల ఉత్పత్తులు పూర్తిగా జీఎస్టీ నుండి మినహాయించబడ్డాయి. అయితే, ఈ మినహాయింపు ప్లాంట్ ఆధారిత పాల ఉత్పత్తులకు వర్తించదు. ఇప్పటివరకు, బాదం పాలు మరియు ఇలాంటి పానీయాలు 18 శాతం జీఎస్టీని ఆకర్షించగా, సోయా పాలుపై 12 శాతం పన్ను ఉండేది. జీఎస్టీ 2.0 కింద, సోయా పాలతో సహా అన్ని ప్లాంట్ ఆధారిత పానీయాలు ఇప్పుడు ఏకరీతిగా 5 శాతం పన్నును ఆకర్షిస్తాయి.ఫేస్ పౌడర్లు మరియు షాంపూలపై జీఎస్టీ తగ్గింపుపై జీఎస్టీ తగ్గించబడింది. ఈ రేటు తగ్గింపు పెద్ద కంపెనీలకు అనుకూలంగా ఉండటానికి కాదు, జీఎస్టీ ఫ్రేమ్‌వర్క్‌ను సరళీకృతం చేయడానికి అని ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరించింది.ఇది వినియోగదారులకు పొదుపు అవకాశాలను కల్పించడమే కాకుండా, పన్నుల వ్యవస్థను మరింత పారదర్శకంగా మారుస్తుంది.భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి మధ్యతరగతి వర్గానికి, జీఎస్టీ సంస్కరణలు నిజంగా ఒక వరం. గృహోపకరణాలు, వాహనాలపై పన్ను రేట్లు తగ్గడం వల్ల ఇప్పుడు తమ కలల ఇంటిని ఆధునిక పరికరాలతో అలంకరించుకోవడం, సొంత వాహనాన్ని కొనుగోలు చేయడం మరింత సులభమైంది. ఒకప్పుడు 28% పన్ను భారం మోసే ఈ వస్తువులపై ఇప్పుడు పన్నులు తగ్గడంతో, ఆదా అయిన డబ్బును తమ పిల్లల విద్య, ఆరోగ్యం వంటి ముఖ్యమైన అవసరాలకు కేటాయించుకోగలుగుతున్నారు. అంతేకాకుండా, జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై పన్ను మినహాయింపు ఆర్థిక భద్రతను పెంచింది, భవిష్యత్తు గురించి ఆందోళన తగ్గించింది. ఈ మార్పులు మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెంచడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను కూడా మెరుగుపరిచాయి. సామాన్య ప్రజల విషయానికొస్తే, జీఎస్టీ సంస్కరణలు వారి దైనందిన జీవితాన్ని మరింత సులభతరం చేశాయి. బియ్యం, గోధుమలు, పప్పులు వంటి నిత్యావసర ఆహార పదార్థాలపై పన్నులు తగ్గడం లేదా పూర్తిగా మినహాయించడం వల్ల వారి నెలవారీ ఖర్చులు గణనీయంగా తగ్గాయి. ఇది వారికి ఆర్థిక భద్రతను కల్పించింది. వైద్య ఉపకరణాలు, మందులపై పన్నులు తగ్గడం వల్ల పేదలు మెరుగైన వైద్య సేవలను అందుకోగలుగుతున్నారు. అదేవిధంగా, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ వంటి విద్యా సంబంధిత వస్తువులపై పన్నులు తగ్గడం వల్ల పేద పిల్లలు చదువుకోవడానికి అయ్యే ఖర్చులు తగ్గాయి. ఈ సంస్కరణలు పన్నుల భారాన్ని తగ్గించి, వారి ఆశలను, కలలను సాకారం చేసేందుకు దోహదపడ్డాయి. ఇది నిజంగా ఒక “పొదుపు పండుగ” లాంటిది, ఇది సమాజంలోని ప్రతి వర్గానికి కొత్త ఆర్థిక స్వేచ్ఛను తెచ్చింది.

# ఇండియాకి సాగర వరమా?

తేజస్వి
హైదరాబాద్

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, పరిశ్రమలకు అవసరమైన లోహాలు, ఖనిజాల కోసం ప్రపంచ దేశాలు కొత్త వనరులను వెతుకుతున్నాయి. భూమి మీద ఉన్న వనరులు తరిగిపోతున్న వేళ, సముద్ర గర్భంలో అపారమైన సంపద దాగి ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ వనరులలో ముఖ్యమైనవి పాలిమెటాలిక్ సల్ఫైడ్స్. వీటిలో రాగి, నికెల్, కోబాల్ట్, జింక్, బంగారం, వెండి వంటి విలువైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఖనిజాలు ఎలక్ట్రానిక్స్, బ్యాటరీల తయారీ, రక్షణ రంగం వంటి అనేక కీలక పరిశ్రమలకు చాలా అవసరం. ఈ నేపథ్యంలో, అంతర్జాతీయ జలాల్లోని సముద్ర గర్భ వనరులను నియంత్రించేందుకు, వాటిని శాంతియుత మార్గాల్లో అన్వేషించేందుకు, ఉపయోగించుకునేందుకు అంతర్జాతీయ సముద్రగర్భ ప్రాధికార సంస్థ (ఇంటర్నేషనల్ సి బెడ్ అథారిటీ )అనే ఒక అంతర్జాతీయ సంస్థను స్థాపించారు. ఈ సంస్థతోనే భారతదేశం 15 సంవత్సరాల పాటు పాలిమెటాలిక్ సల్ఫైడ్స్ అన్వేషణ కోసం ప్రత్యేక హక్కులు పొందే ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

అంతర్జాతీయ సముద్రగర్భ ప్రాధికార సంస్థ అనేది ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా పనిచేసే ఒక స్వయంప్రతిపత్త సంస్థ. ఇది ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టం కింద 1994లో స్థాపించబడింది. ఐ ఎస్ ఏ ప్రధాన కార్యాలయం జమైకా రాజధాని కింగ్స్టన్లో ఉంది. ఈ సంస్థకు ఒక కౌన్సిల్ మరియు ఒక అసెంబ్లీ ఉంటాయి. ఐఎస్ ఏ కార్యకలాపాలను దాని సెక్రటరీ జనరల్ పర్యవేక్షిస్తారు. ప్రస్తుతం, ఈ పదవిలో శ్రీ మైఖేల్ డబ్ల్యూ. లోడ్ ఉన్నారు.

భారతదేశం ఐఎస్ ఏ తో కొత్తగా ఒప్పందం కుదుర్చుకోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా భారతదేశం సముద్ర గర్భ అన్వేషణలో చురుకుగా ఉంది. 1987లో, భారతదేశం ‘మార్గదర్శక పెట్టుబడిదారు’ (పయనీర్ ఇన్వెస్టర్ )హోదా పొందిన మొదటి దేశంగా నిలిచింది. దీని ద్వారా హిందూ మహాసముద్రంలోని మధ్య భారత మహాసముద్ర బేసిన్ లో దాదాపు 1.5 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో పాలిమెటాలిక్ నోడ్యూల్స్ ను అన్వేషించేందుకు హక్కులు పొందింది. 2002లో, ఈ అన్వేషణల ఫలితంగా భారతదేశం ఒక ఒప్పందంపై సంతకం చేసింది. దీని ద్వారా 75,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని తన అన్వేషణ కోసం కొనసాగించింది. ఈ ప్రాంతంలో సుమారుగా 380 మిలియన్ టన్నుల పాలిమెటాలిక్ నోడ్యూల్స్ ఉన్నట్లు అంచనా.భారత్ ఇప్పుడు పాలిమెటాలిక్ సల్ఫైడ్స్ అన్వేషణ కోసం కుదుర్చుకున్న కొత్త ఒప్పందం అనేక విధాలుగా ముఖ్యమైనది. భవిష్యత్తులో దేశానికి అవసరమైన ఖనిజాల కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరాన్ని ఈ అన్వేషణ తగ్గిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, సోలార్ ప్యానెల్స్ వంటి సాంకేతికతలకు అవసరమైన నికెల్, కోబాల్ట్ వంటి ఖనిజాలను స్వదేశంలోనే ఉత్పత్తి చేసుకునే అవకాశం లభిస్తుంది. ఈ ఖనిజాల వాణిజ్య తవ్వకం మొదలైతే, భారతదేశానికి భారీగా ఆర్థిక ప్రయోజనాలు చేకూరతాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక కొత్త వృద్ధి ఇంజిన్‌గా మారవచ్చు. సముద్ర గర్భంలో అన్వేషణ, మైనింగ్ కోసం కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. ఇది భారతదేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాల పురోగతికి దోహదపడుతుంది. ప్రపంచంలో ఈ అరుదైన వనరులను అన్వేషించే సామర్థ్యం ఉన్న కొన్ని దేశాలలో భారతదేశం కూడా ఒకటిగా నిలుస్తుంది. ఇది అంతర్జాతీయంగా భారతదేశం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను పెంచుతుంది.

భారతదేశం ఐఎస్ ఏ తో కుదుర్చుకున్న 15 సంవత్సరాల ఒప్పందం కేవలం ఖనిజాల అన్వేషణకు సంబంధించినది మాత్రమే కాదు, ఇది మన దేశం యొక్క సాంకేతిక సామర్థ్యానికి, పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న నిబద్ధతకు ఒక పరీక్ష. సముద్ర గర్భంలో దాగి ఉన్న వనరులను వెలికితీయడం అనేది భూమిపై మైనింగ్ కంటే ఎన్నో రెట్లు కష్టమైన మరియు ఖర్చుతో కూడుకున్న పని. ఈ ఒప్పందం ద్వారా, భారతదేశం ఈ కొత్త రంగంలో ఒక ముందంజ వేస్తోంది. అయితే, ఈ మార్గంలో ఎన్నో సవాళ్లు ఎదురుకానున్నాయి.

**సవాళ్ళు :**



1. **సాంకేతిక సవాళ్లు:**

సముద్రంలో వేల మీటర్ల లోతులో ఉన్న ఖనిజాలను వెలికితీయడానికి అత్యాధునిక రోబోటిక్ వ్యవస్థలు, రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీలు అవసరం. ఈ సాంకేతికత ఇంకా అభివృద్ధి దశలోనే ఉంది. ప్రపంచంలో కొన్ని దేశాలు మాత్రమే ఈ టెక్నాలజీని కలిగి ఉన్నాయి. భారతదేశం ఈ సాంకేతికతను స్వదేశంలోనే అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. “సముద్రయాన్ మిషన్” వంటి కార్యక్రమాలు ఈ దిశగా ఒక కీలక అడుగు. ఈ మిషన్ కింద, ముగ్గురు మనుషులతో కూడిన ఒక మానవ సహిత సబ్మెర్సిబుల్ ను 6,000 మీటర్ల లోతు వరకు పంపి, అక్కడ అన్వేషణలు జరిపే ప్రణాళికలు ఉన్నాయి. ఇది భవిష్యత్తులో సముద్ర గర్భ మైనింగ్‌కు అవసరమైన సాంకేతికతకు పునాది వేస్తుంది.

2. **ఆర్థిక సవాళ్లు:**

ఈ ప్రాజెక్టుకు అవసరమైన పెట్టుబడులు చాలా భారీగా ఉంటాయి. పరిశోధన, అభివృద్ధి, మైనింగ్ పరికరాల తయారీ, నిర్వహణకు లక్షల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాల ద్వారా ఈ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవచ్చు.

3. **పర్యావరణ సవాళ్లు:**

సముద్ర గర్భ మైనింగ్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టం ఒక ప్రధాన ఆందోళన.

మైనింగ్ ప్రక్రియ వల్ల సముద్ర గర్భ జీవజాతులు, పర్యావరణ వ్యవస్థ, మరియు సముద్ర జీవుల ఆవాసాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. “మహాసముద్రాల పర్యావరణ రక్షణ” అనేది ఇప్పుడు ప్రపంచ దేశాలకు ఒక పెద్ద సవాలు. ఈ సమస్యకు పరిష్కారంగా, ఐ ఎస్ ఏ కఠినమైన పర్యావరణ నిబంధనలను రూపొందించింది. భారతదేశం కూడా మైనింగ్ వల్ల కలిగే నష్టాన్ని అంచనా వేసి, దానిని నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. అన్వేషణ సమయంలో సముద్ర గర్భ పర్యావరణ వ్యవస్థపై డేటాను సేకరించి, భవిష్యత్ మైనింగ్ కార్యకలాపాలను పర్యావరణానికి హాని కలగకుండా నిర్వహించే ప్రణాళికలు సిద్ధం చేయాలి.

**అంతర్జాతీయ ఆంక్షలు మరియు పర్యావరణ పరిరక్షణ**



భారతదేశం సముద్ర గర్భ ఖనిజాల అన్వేషణ, తవ్వకాల దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, ఈ ప్రయాణంలో అంతర్జాతీయంగా అనేక ఆంక్షలు, వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుంది. ప్రపంచంలో కొన్ని దేశాలు, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు, సముద్ర గర్భ మైనింగ్ వల్ల కలిగే పర్యావరణ నష్టంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ మైనింగ్‌ను నిలిపివేయాలని లేదా కఠినమైన నిబంధనలను విధించాలని డిమాండ్ చేసే అవకాశం ఉంది.

సముద్ర గర్భ జీవజాతులపై, సున్నితమైన పర్యావరణ వ్యవస్థలపై మైనింగ్ ప్రభావం, అలాగే ఈ కార్యకలాపాల వల్ల సముద్రంలో పెరిగే శబ్ద కాలుష్యం వంటి అంశాలపై పర్యావరణ కార్యకర్తలు, సంస్థలు గట్టిగా గళం విప్పుతున్నాయి. ఐ ఎస్ ఏ ఆధ్వర్యంలో మైనింగ్ నిబంధనలను రూపొందించే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఈ నిబంధనలు ఖరారైన తర్వాత, వాటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఒకవేళ భవిష్యత్తులో ఈ నిబంధనలు మరింత కఠినంగా మారితే, అది భారతదేశం వంటి దేశాలకు అదనపు సవాలుగా మారవచ్చు.

భారతదేశం కేవలం ఖనిజాల వెలికితీతపైనే కాకుండా, పర్యావరణ పరిరక్షణపై కూడా దృష్టి సారించింది. గతంలో, హిందూ మహాసముద్రంలోని పాలిమెటాలిక్ నోడ్యూల్స్ అన్వేషణ సమయంలో, భారతదేశం సముద్ర పర్యావరణంపై దీర్ఘకాలిక పరిశోధనలు చేపట్టింది. ఈ పరిశోధనల్లో భాగంగా, మైనింగ్ వల్ల జీవజాతులపై కలిగే ప్రభావాలను అంచనా వేసింది. భవిష్యత్తులో చేపట్టే పాలిమెటాలిక్ సల్ఫైడ్స్ అన్వేషణలోనూ ఇదే పద్ధతిని అనుసరిస్తుంది.

పర్యావరణ ప్రభావాంచన అధ్యయనాలు : ఏ ప్రాంతంలోనైనా అన్వేషణ లేదా తవ్వకాలు ప్రారంభించే ముందు, ఆ ప్రాంతంపై పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేసే అధ్యయనాలు నిర్వహించడం తప్పనిసరి.

**పర్యావరణ పర్యవేక్షణ :** అన్వేషణ సమయంలోనూ, ఆ తర్వాత కూడా సముద్ర జీవజాతుల స్థితిని, నీటి నాణ్యతను, శబ్ద స్థాయిలను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా పర్యావరణానికి జరిగే నష్టాన్ని అదుపులో ఉంచవచ్చు. సాంకేతిక పరిష్కారాలు: సముద్ర గర్భాన్ని తవ్వే పరికరాలు వీలైనంత తక్కువ శబ్దం చేసేలా, మరియు వెలికి తీసిన మట్టిని సముద్ర ఉపరితలంపై కాకుండా, సముద్ర గర్భంలోనే తిరిగి పడేలా సాంకేతికతను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ నష్టాన్ని తగ్గించవచ్చు.

**భవిష్యత్ అవకాశాలు -వ్యూహాత్మక ప్రయోజనాలు**



ఈ ఒప్పందం భారత్‌కు కేవలం ఆర్థిక ప్రయోజనాలను మాత్రమే కాదు, వ్యూహాత్మక ప్రయోజనాలను కూడా అందిస్తుంది.

**గ్లోబల్ లీడర్‌షిప్:**

సముద్ర గర్భ అన్వేషణలో, ముఖ్యంగా అంతర్జాతీయ జలాల్లో ఈ హక్కులను సాధించడం ద్వారా, భారతదేశం ప్రపంచంలో ఒక ముఖ్యమైన నాయకత్వ పాత్రను పోషించగలదు. సముద్ర వనరుల నియంత్రణ, పంపిణీలో అంతర్జాతీయ నిబంధనలను రూపొందించడంలో మన దేశం చురుకుగా పాల్గొనవచ్చు.

**భవిష్యత్ అవసరాల కోసం సంసిద్ధత:**

రాబోయే దశాబ్దాలలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి ఖనిజాలకు డిమాండ్ విపరీతంగా పెరగనుంది. ఈ డిమాండ్‌ను తీర్చడానికి ఇప్పుడు నుంచే ప్రణాళికలు వేసుకోవడం చాలా ముఖ్యం. చైనా వంటి దేశాలు ఇప్పటికే ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. భారతదేశం ఈ ఒప్పందంతో వారికి దీటుగా నిలవగలదు.పరిశోధన మరియు అభివృద్ధి: ఈ ఒప్పందం వల్ల సముద్ర విజ్ఞానం, సముద్ర శాస్త్రం వంటి రంగాలలో పరిశోధన మరియు అభివృద్ధికి భారీ ప్రోత్సాహం లభిస్తుంది.

**స్వయంసమృద్ధి:**

ఈ ఖనిజాలు దేశీయ పరిశ్రమలకు లభ్యమైతే, ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర శక్తి, రక్షణ మరియు అంతరిక్ష రంగాల వంటి కీలక రంగాలలో భారతదేశం స్వయంసమృద్ధి సాధిస్తుంది.

**భూ రాజకీయ ప్రాముఖ్యత :**

చైనా వంటి దేశాలు ఇప్పటికే ఈ రంగంలో దూకుడుగా ఉన్నాయి. భారతదేశం కూడా సముద్ర వనరుల అన్వేషణలో చురుకుగా ఉండటం వల్ల, హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన వ్యూహాత్మక స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోగలదు.

**జాతీయ భద్రత :**

రాగి, కోబాల్ట్, నికెల్ వంటి ఖనిజాలు రక్షణ పరికరాల తయారీలో కీలకం. ఈ వనరులు స్వదేశంలో లభ్యమైతే, జాతీయ భద్రతకు అవసరమైన ముడిసరుకులకు విదేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు.

**చైనా, అమెరికా వల్ల ఎదురయ్యే పోటీ :**



భారతదేశం ఐఎస్ ఏ తో కుదుర్చుకున్న ఒప్పందం కేవలం ఒక ఆర్థిక ఒప్పందం మాత్రమే కాదు, అంతర్జాతీయంగా ఉన్న తీవ్రమైన భౌగోళిక-రాజకీయ పోటీని కూడా వెల్లడిస్తుంది. ఈ రంగంలో అగ్రగామిగా ఉన్న చైనా నుండి, అలాగే ఈ ఒప్పందానికి వెలుపల ఉన్న అమెరికా నుండి భారత్‌కు ఎదురయ్యే సవాళ్లను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. చైనా గత దశాబ్ద కాలంలో సముద్ర గర్భ అన్వేషణలో భారీగా పెట్టుబడులు పెట్టింది. ఆ దేశం ఇప్పటికే పసిఫిక్, హిందూ మహాసముద్రాలలో మూడు వేర్వేరు ప్రాంతాలలో ఖనిజాల అన్వేషణ హక్కులను పొందింది.

ఈ విస్తరణ, సముద్ర వనరులను తన నియంత్రణలో ఉంచుకోవడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను సూచిస్తుంది. అంతేకాకుండా, అంతర్జాతీయ సముద్రగర్భ ప్రాధికార సంస్థ (ఐ ఎస్ ఏ )లో చైనాకు ఉన్న పలుకుబడి, చట్టాల రూపకల్పనపై దాని ప్రభావం భారత్‌కు ఒక ప్రధాన సవాలుగా మారవచ్చు.

అంతర్జాతీయ సముద్ర చట్టంను ఆమోదించకపోవడం వల్ల అమెరికా ఈ అంతర్జాతీయ వ్యవస్థకు వెలుపల ఉంది. అందువల్ల, అమెరికా ఐఎస్ ఏ లో అధికారిక సభ్యుడు కాదు, అంతర్జాతీయ జలాల్లోని వనరులను అన్వేషించే హక్కు ఆ దేశానికి లేదు. అయితే, అమెరికా తన సొంత ఆర్థిక జలాల (ఈ ఈ జెడ్ )లోని అపారమైన ఖనిజ నిక్షేపాలపై దృష్టి పెట్టింది. మరోవైపు, అమెరికాలోని పర్యావరణ సంస్థలు, ప్రభుత్వాలు సముద్ర గర్భ మైనింగ్ వల్ల కలిగే పర్యావరణ నష్టంపై గట్టి ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ రంగంలో అమెరికా ప్రైవేట్ కంపెనీలు పెట్టుబడులు పెట్టినా, అవి కఠినమైన పర్యావరణ నిబంధనలను పాటించాలని ఒత్తిడి చేయవచ్చు. ఈ వైఖరి, అంతర్జాతీయ వేదికలపై పర్యావరణ పరిరక్షణపై చర్చను లేవనెత్తుతుంది. ఇది %ఖూూ%లోని దేశాలకు, ముఖ్యంగా భారతదేశం వంటి వాటికి పరోక్షంగా ఒక సవాలుగా మారవచ్చు.

ఈ అంతర్జాతీయ పోటీ ఉన్నప్పటికీ, భారతదేశం ఒక ప్రత్యేకమైన స్థానం, బలమైన వ్యూహంతో ముందుకు వెళ్తోంది. భారతదేశం ఐ ఎస్ ఏ వ్యవస్థలో ఒక భాగం. ఇది సముద్ర వనరులను శాంతియుత మార్గాల్లో, మొత్తం మానవాళికి ఉపయోగపడేలా అన్వేషించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ఇది చైనా వంటి దూకుడు వైఖరి గల దేశాలకు భిన్నంగా, అంతర్జాతీయ సమాజంలో భారతదేశానికి ఒక మంచి పేరును తెచ్చిపెడుతుంది. అంతేకాకుండా, భారతదేశం తన భవిష్యత్ ఆర్థిక వృద్ధికి నీలి ఆర్థిక వ్యవస్థ (బ్లూ ఎకానమీ )ను ప్రధాన ఆధారంగా భావిస్తోంది.

ఈ ఒప్పందం కేవలం ఖనిజాల కోసం కాకుండా, సముద్ర పరిశోధన, వాతావరణ మార్పుల అధ్యయనం, సముద్ర జీవ వైవిధ్య పరిరక్షణ వంటి వాటికి కూడా సహాయపడుతుంది. భారతదేశం విదేశీ సాంకేతికతపై ఆధారపడకుండా, సముద్రయాన్ వంటి మిషన్ల ద్వారా స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది.భవిష్యత్తులో, భారతదేశం తన సముద్ర గర్భ అన్వేషణను కొనసాగించడానికి, ఈ అంతర్జాతీయ పోటీని, పర్యావరణ సవాళ్లను అధిగమించడానికి ఒక సమగ్ర వ్యూహాన్ని రూపొందించుకోవాలి.

ఈ అన్వేషణ కేవలం ఖనిజాల కోసం కాదు, అంతర్జాతీయంగా భారతదేశం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను పెంచే ఒక కొత్త యుగానికి నాంది.

భారతదేశం ఐఎస్ ఏ తో కుదుర్చుకున్న 15 సంవత్సరాల ఒప్పందం కేవలం సముద్ర గర్భంలోని ఖనిజాలను వెలికితీయడానికి మాత్రమే ఉద్దేశించినది కాదు. ఇది భవిష్యత్ భారతదేశం యొక్క ఆర్థిక, సాంకేతిక మరియు వ్యూహాత్మక భద్రతకు ఒక బలమైన పునాది. ఈ ఒప్పందం ద్వారా, భారతదేశం ప్రపంచంలో పెరుగుతున్న ఖనిజాల డిమాండ్‌ను తీర్చడానికి, విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి ఒక కీలకమైన అడుగు వేసింది. ఈ ప్రయాణంలో పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, అంతర్జాతీయ పోటీ వంటి అనేక అడ్డంకులను భారతదేశం అధిగమించాల్సి ఉంటుంది. అయితే, సముద్రయాన్ మిషన్ వంటి స్వదేశీ కార్యక్రమాలు, నీలి ఆర్థిక వ్యవస్థ పై ప్రభుత్వ నిబద్ధత, మరియు అంతర్జాతీయ వేదికలపై భారతదేశం యొక్క నిర్మాణాత్మక వైఖరి ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సహాయపడతాయి. సముద్ర గర్భ అన్వేషణ అనేది భవిష్యత్తులో ప్రపంచ దేశాల మధ్య అధిక పోటీ ఉన్న ఒక రంగం కానుంది. ఈ పోటీలో చైనా వంటి దేశాలకు దీటుగా నిలబడాలంటే, భారతదేశం నిరంతరం పరిశోధన మరియు అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టాలి. అమెరికా వంటి దేశాలు అంతర్జాతీయ ఒప్పందాలకు వెలుపల ఉన్నప్పటికీ, వారి వ్యూహాలను కూడా గమనిస్తూ ముందుకు వెళ్లాలి. మొత్తంగా, ఈ ఒప్పందం భారతదేశాన్ని ఒక ప్రపంచ స్థాయి శక్తిగా నిలబెట్టడానికి ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఇది కేవలం మన ప్రస్తుత అవసరాలను తీర్చడమే కాకుండా, రాబోయే తరాలకు ఒక సుస్థిరమైన, స్వయంసమృద్ధిగల భవిష్యత్తును అందించడానికి దోహదపడుతుంది. ఈ ఒప్పందంతో, సముద్ర గర్భం కేవలం అన్వేషణకు మాత్రమే కాదు, భారతదేశం యొక్క భవిష్యత్ ఆశలకు, ఆకాంక్షలకు కూడా ఒక ప్రతీకగా నిలుస్తుంది.

# రోడ్డు నియమాలు - అమెరికా క్రమశిక్షణ, భారత నిర్లక్ష్యం



ఉడతనేని రామారావు
92957 07808

కుడి ఎడమైతే పొరపాటు లెదోయ్ అనేది ఘంటసాల గారి పాట. కానీ ఇక్కడ అమెరికాలో రోడ్ల మీద వెళ్లే వాహన దారులకు ఇది వర్తించదు. ఎందుకంటే వాహనాలు కుడి వైపు వెళ్ళ వలసి ఉంటుంది. వేరేలా వెళితే ప్రాణాంతకం గూడ. డ్రైవింగ్ వీల్ కూడా భారత్ వాటికి భిన్నంగా ఎడమ వైపు ఉంటుంది. ట్రాఫిక్ రూల్స్ కఠినంగా ఉండడంతో అతిక్రమించడానికి సాహసం ఎవరు చేయరు. మరి భారతీయులైతే రూల్స్ తప్పకుండ పాటిస్తారు. పాదచారులు కూడా నియమాలను గౌరవించడం వల్ల ప్రయాణం సురక్షితంగా ఉంటుంది. పాదచారుల ని అమితంగా గౌరవిస్తారు.రోడ్ దాటాలనే పాదచారులు ట్రాఫిక్ జంక్షన్ వద్ద ఉన్న సిగ్నల్ నొక్కితే వాహనాలు చాలా దూరంగా ఆపుతారు. స్కూల్ పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు,దిగేటప్పుడు ఇరువైపులా



దాదాపు నలభై మీటర్ల దూరంలో వాహనాలు ఆపి పిల్లలు అందరు రోడ్ దాటారని నిర్ధారించుకున్నాక మాత్రమే కదులుతారు. సిగ్నల్ జంపింగ్ అనేది అరుదు. హార్న్ కొట్టడం అనేది అనాగరిక చర్యగా భావిస్తారు. కానీ భారత్‌లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. రోడ్డు కి ఎడమ వైపు వెళ్లాలనే నిబంధనలు అందరికీ తెలిసినా వాటిని పాటించాలన్న స్పృహ,తెలివి కొరవడింది. నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. అర క్షణం లోనే ఏమరుపాటుగా ఉంటే అతి విలువైన ప్రాణాలు అనంత వాయుల్లో కలసి పోతాయని తెలిసే వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ రహదారులపై ఈ నిబంధనను పట్టించుకోవడం లేదనేది చెప్పనవసరం లేదు. ఎడమ వైపు కాకుండా కుడివైపే ప్రయాణం, వెనుక వాహనానికి దారి ఇవ్వకపోవడం, అకస్మాత్తుగా మలుపు తిప్పడం వంటివి అతి సాధారణమైపోయాయి. ముందున్న వాహనం దాటడానికి దారి ఇవ్వకపోడంతో ఎడమ వైపు నుండి దాటడం, ఎవరికి వారే యమునా తీరుగా మారింది. కుడి ఎడమల నుంచి అడ్డ గోలుగా అతి వేగంగా దూసుకు పోవడంతో క్షణ క్షణం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని నడపాల్సి వస్తోంది. పైగా మొబైల్ ఫోన్ వాడకం, మద్యం మత్తులో డ్రైవింగ్ లాంటి దురవలాట్లతో ప్రమాదాలను ఏరి కోరి కొని తెచ్చుకొన్నట్లవుతోంది. ఇది ఒక ఎత్తైతే పూర్తిగా అపసవ్య దిశ.

# ఐడిఐబీఐ బ్యాంక్ రిటైల్ లోన్ ఉత్సవం ప్రారంభం

భారతీయ పండుగల సీజన్ సందర్భంగా, ఐడిబిఐ బ్యాంక్ సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 4, 2025 వరకు ప్రత్యేక రిటైల్ లోన్ ఉత్సవాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమం బ్యాంక్ యొక్క "బ్యాంక్ అలాంటి స్నేహితుడు" అనే తత్వాన్ని బలపరుస్తూ, వినియోగదారుల అవసరాలను పూరించే విధంగా హౌసింగ్ లోన్, ఆటో లోన్, విద్య లోన్, ప్రాపర్టీ పై లోన్ మరియు వ్యక్తిగత లోన్ వంటి విభిన్న రకాల లోన్లలో ప్రత్యేక ఆఫర్లు అందిస్తోంది. ఈ ఉత్సవం భారతీయ కుటుంబాల ఆర్థిక, జీవనశైలి నిర్ణయాలను పండుగల సందర్భంగా సులభతరం చేయడానికి రూపొందించబడింది. ఈ ఉత్సవాన్ని దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలలోని 156 జిల్లాల్లో 310 ఎంపికైన శాఖలు నిర్వహించనున్నాయి. ఈ కార్యచరణ ద్వారా బ్యాంక్ పండుగల సమయంలో వినియోగదారులతో మరింత బలమైన సంబంధాలను నిర్మించాలనుకుంటుంది. ప్రజల జీవితాలలో కొత్త ప్రారంభాలకు సహాయపడేలా, ప్రతి రకమైన లోన్ పై ఆకర్షణీయ-మైన వడ్డీ రేట్లు, సులభమైన ప్రక్రియలు, వ్యక్తిగతీకరించిన సేవలు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఐడిబిఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సుమిత్ ఫక్కా మాట్లాడుతూ, ఈ రిటైల్ లోన్ ఉత్సవం ద్వారా వినియోగదారులకు మరింత సంతృప్తికరమైన, ఆనందదాయకమైన అనుభవం కల్పించాలనుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా తయారుచేసిన లోన్ ఫీచర్లు, నూతన ఆఫర్లు, సులభమైన ప్రాసెసింగ్ పద్ధతులు వినియోగదారుల అవసరాలను తీర్చడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆయన వివరించారు.

## హెచ్చుతున్న మయోపియాకు మాదాపూర్‌లో పరిష్కార కేంద్రం



పిల్లలు మరియు యువతలో వేగంగా పెరుగుతున్న మయోపియా సమస్యను ఎదుర్కొనేందుకు, మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులు హైదరాబాద్ మాదాపూర్‌లో ఆధునిక మయోపియా క్లినిక్‌ను ప్రారంభించాయి. ఇది ముందస్తు రోగ నిర్ధారణ, ప్రత్యేక కాంటాక్ట్ లెన్సులు, ఆర్థో-కే లెన్సులు, తక్కువ డోసు అట్రోపిన్ డ్రాప్స్ వంటి చికిత్సలతో పాటు జీవనశైలి మార్గదర్శకాలు అందించనుంది. స్క్రీన్ వినియోగం తగ్గించడం, బహిరంగ కార్యకలాపాలు పెంచడం వంటి చర్యల ద్వారా పిల్లల్లో మయోపియాను నియంత్రించడమే లక్ష్యంగా తీసుకోవడమని, డాక్టర్ బిలుకూరి శరత్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం వైద్య సేవలకే పరిమితముకాక, పాఠశాలల్లో ఉచిత పరీక్షలు, కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలు వంటి సామాజిక చొరవలతో కూడినది. ఈ క్లినిక్ ద్వారా మయోపియా వల్ల వచ్చే దీర్ఘకాలిక కంటి సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని నిపుణులు చెబుతున్నారు. చిన్న వయసులోనే కనిపించే మయోపియాకు సరైన సమయంలో చికిత్స అందించడం ద్వారా విద్య, క్రీడా మరియు సామాజిక జీవితంలో పిల్లలు స్వేచ్ఛగా ఎదగగలుగుతారని మాక్సివిజన్ నమ్మకం వ్యక్తం చేసింది.

## ఓపో పెద్ద పండుగ అమ్మకాలు: భారీ ఆఫర్లు, ₹10 లక్షల బహుమతులు!




ఓపో ఇండియా తన ఉత్సవ ప్రత్యేక పెద్ద పండుగ అమ్మకాల కార్యక్రమాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 31 వరకు కొనుగోలు చేసే వినియోగదారులకు, తాజా మోడళ్లపై (ఎఫ్ 31, రెనో14 శ్రేణులు) జీరో ముందస్తు చెల్లింపు, వడ్డీ లేని భాగ చెల్లింపులు, మార్పిడి బోనస్, తక్షణ నగదు తగ్గింపులు వంటి అనేక ఆఫర్లు లభించనున్నాయి. 'నా ఓపో దీపావళి రాఫుల్' ద్వారా రోజూ రూ.1 లక్ష బహుమతితో పాటు, పది మంది విజేతలకు రూ.10 లక్షల మెగా బహుమతి గెలిచే అవకాశం ఉంది. ఎక్స్8 ని కనుగొనండి, రెనో14, ఎఫ్ 31 ప్రో, ఎన్కో బడ్స్3 ప్రో వంటి ఓపో ఉత్పత్తులు గెలిచే అవకాశం కూడా ఉంది. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ రోజులు సందర్భంగా (సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు) కె శ్రేణి ఫోన్లు, ఎన్కో బడ్స్3 ప్రో, ప్యాడ్ ఎస్ఈ పై ప్రత్యేక డీల్స్ లభిస్తాయి. ఎఫ్31 శ్రేణి ఆధునిక కెమెరా, దీర్ఘకాలిక బ్యాటరీ, సైనిక ప్రమాణాల డిజైన్‌తో వస్తోంది. రెనో14 శ్రేణి మేధోశక్తి ఆధారిత కెమెరా లక్షణాలు, నీటి నిరోధకత కలిగి ప్రయాణాలకు అనువుగా రూపొందించబడింది. శ్రేణి మరియు కె శ్రేణి ఫోన్లు చౌక ధరల్లో అందుబాటులో ఉంటే, ప్యాడ్ ఎస్ఈ గుణాత్మక టాబ్లెట్,ఎన్కో బడ్స్3 ప్రో వంటి పరికరాలపై భారీ తగ్గింపులు అందుతున్నాయి.

## ఓబెన్ ఎలక్ట్రిక్ రోర్ ఈజెడ్ సిగ్మా ఫ్లిప్‌కార్ట్




ఓబెన్ ఎలక్ట్రిక్, భారతదేశంలోని ప్రముఖ ఇ-బైక్ తయారీదారు, తన అతి ఆధునిక నగర ప్రయాణికులకు అనువైన రోర్ ఈజెడ్ సిగ్మా మోడల్‌ను ఫ్లిప్‌కార్ట్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చింది. ₹1.29 లక్షల ప్రారంభ ధరతో రోర్ ఈజెడ్ సిగ్మా, అధునాతన హార్డ్వేర్, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లతో వస్తుంది. ఇది 175 కిలోమీటర్ల ప్రయాణం చేయగలదు, 0-40 కి.మీ. వేగాన్ని కేవలం 3.3 సెకన్లలో అందిస్తుంది. రివర్స్ మోడ్, 5 అంగుళాల కలర్ టిఎఫ్‌టి డిస్ప్లే, మెరుగైన సీటు డిజైన్, కొత్త ఎలక్ట్రిక్ రెడ్ రంగు వంటి ఫీచర్లతో రోర్ ఈజెడ్ సిగ్మా ప్రత్యేకత.ఓబెన్ ఎలక్ట్రిక్ 8 సంవత్సరాల బ్యాటరీ వారంటీ, 5 సంవత్సరాల డేటా కనెక్టివిటీ, మరియు జీవితకాల అప్లికేషన్ సేవలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా 50 పైగా షోరూంలు ఉన్న ఓబెన్, వచ్చే ఆర్థిక సంవత్సరంలో 150 పైగా నగరాల్లో విస్తరించనున్నది. ఫ్లిప్‌కార్ట్, అమజాన్ వంటి ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఓబెన్ ఎలక్ట్రిక్ వినియోగదారులకు సమీపంలో సౌకర్యవంతమైన ఎలక్ట్రిక్ రైడింగ్ అనుభవం అందిస్తున్నది.

## సోనే పే సుహాగ్ క్యాంపెయిన్‌లో బంగారం గెలిచే అవకాశం



ఫిలిప్స్ హోం అప్లయన్సెస్ భారతీయ పండుగల కోసం ప్రత్యేకంగా 'సోనే పే సుహాగ్' క్యాంపెయిన్‌ను ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ప్రతి గంటకు రూ. 9,999 విలువైన బంగారం గెలుచుకునే అవకాశముంది. వినియోగదారులు ఫిలిప్స్ ఉత్పత్తులను ₹1,000 పైగా కొనుగోలు చేసి క్యాంపెయిన్ క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకుంటే ఈ బహుమతులను గెలుచుకునే అవకాశం పొందుతారు. ఈ క్యాంపెయిన్ సుమారు ఒక నెల పాటు సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 22 వరకు జరగనుంది.ఈ కార్యక్రమం ద్వారా ఫిలిప్స్ తన వినూత్నత, నమ్మకాన్ని ప్రతిబింబిస్తూ, పండుగల సమయంలో వినియోగదారులకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఎయిర్‌ఫ్రయర్, మిక్సర్, కాఫీ మెషీన్‌లు, గార్మెంట్ స్టీమర్లు వంటి ప్రముఖ ఉత్పత్తులపై ఈ అవకాశాలు అందుబాటులో ఉంటాయి. ప్రతి రోజూ, ప్రతి గంటకు విజేతలను సోషల్ మీడియా, రేడియో మరియు పత్రికల ద్వారా ప్రకటిస్తారు. పండుగల సందర్భంగా ఇలాంటి ప్రత్యేక కార్యక్రమం వినియోగదారులకు బంగారపు బహుమతులతో కూడిన ఆనందాన్ని అందిస్తుంది.

## స్టార్టప్‌ల కోసం బెస్ట్ పేమెంట్ గేట్‌వే రేట్స్ ప్రకటించిన క్యాష్‌ఫ్రీ



క్యాష్‌ఫ్రీ పేమెంట్స్ 10 సంవత్సరాల ఉత్సవాలను జరుపుకుంటూ భారతదేశంలోని స్టార్టప్‌ల కోసం అత్యుత్తమ 1.6% పేమెంట్ గేట్‌వే రేట్లను ప్రకటించింది. 2025 డిసెంబర్ 31లోకుముందు క్యాష్‌ఫ్రీతో అనుసంధానమైన వ్యాపారాలు వచ్చే ఏడాది పాటు ఈ ప్రత్యేక రేట్లు పొందగలవు. ఈ కార్యక్రమం స్టార్టప్‌లు, డి2సి బ్రాండ్లు, ఎంఎస్ఎంఈలు, మరియు ఈ-కామర్స్ వ్యాపారాలకు తక్కువ చెల్లింపు ఖర్చుతో మార్జిన్ పెంచుకునే అవకాశం కల్పిస్తుంది, తద్వారా వారు భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వేగంగా అభివృద్ధి చెందగలుగుతారు.క్యాష్‌ఫ్రీ పేమెంట్స్ కో-ఫౌండర్ %డ% సీఈవో ఆకాశ్ సిన్హా ప్రకారం, వ్యాపారం నిర్మాణం సులభం కాదు, వారు కూడా ఇలాంటి ప్రయాణం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం స్టార్టప్‌లకు మరింత స్థిరత్వం, భరోసా మరియు వృద్ధి అవకాశాలను అందించే విధంగా రూపొంది ఉంది. 8 లక్షలకి పైగా వ్యాపారాలతో క్యాష్‌ఫ్రీ నమ్మకమైన భాగస్వామిగా నిలిచింది.

## జీఎస్టీ తగ్గింపుతో ఎంజీ మోటార్ ఎస్‌యూవీ ధరల తగ్గింపు




జేఎస్‌డబ్ల్యూఎంజీ మోటార్ ఇండియా, తమ అన్ని ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (ఐసీఈ) ఎస్‌యూవీ మోడళ్లపై కొత్తగా మారిన జీఎస్టీ రేట్లను పూర్తి స్థాయిలో వినియోగదారులకు బదిలీ చేసింది. ఇందులో ఎంజీ ఆస్టర్ ధర ఇప్పుడు ₹9.65 లక్షలకే ప్రారంభమవుతోంది, ఇది 2021లో ప్రారంభ ధర కంటే తక్కువ. ఎంజీ హెక్టర్ అత్యాధునిక టెక్నాలజీ మరియు అదాస్ లక్షణాలతో రూ.14 లక్షలకే అందుబాటులోకి వచ్చింది. ఎంజీ గ్లోస్టర్ పై రూ.3.04 లక్షల వరకూ తగ్గింపు లభిస్తోంది.ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచడమే కాకుండా, ఫెస్టివల్ సీజన్‌లో డిమాండ్‌ను పెంచే అవకాశముంది. గ్లోస్టర్ కొనుగోలుదారులకు అదనంగా ₹3.5 లక్షల వరకు ప్రయోజనాలు, శాతం పూర్తి రోడ్ ఫైనాన్సింగ్, మూడు నెలల ఈఎంఐ హాలీడే వంటి ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ ధరలు మరియు ఆఫర్లు సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి వచ్చాయి.

# హెచ్1బీ ప్రభావంతో మార్కెట్ నష్టాల్లో, ఐటీ షేర్లు క్షీణం



దేశీయ స్టాక్ మార్కెట్ సోమవారం తీవ్ర నష్టాల్లో ముగిసింది. మార్కెట్ ప్రారంభం నుంచే ఒత్తిడిలో కనిపించింది. ముఖ్యంగా ఐటీ రంగ షేర్లపై తీవ్ర ప్రభావం పడింది. ఇందుకు ప్రధాన కారణంగా అమెరికా ప్రభుత్వం హెచ్1బీ వీసా దరఖాస్తుల రుసుములను పెంచే నిర్ణయం తీసుకోవడం విశేషం. ఐటీ కంపెనీలు ప్రధానంగా అమెరికాలో సేవలందిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం పెట్టుబడిదారుల్లో ఆందోళనకు దారితీసింది. ఫలితంగా ఐటీ రంగ షేర్లలో అమ్మకాలు పెరిగి సూచీలను కిందకు లాగాయి.

సెన్సెక్స్ ఉదయం 82,151.07 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మార్కెట్ ప్రారంభం నుంచే నెమ్మదిగా నష్టాల్లో కదలాడింది. ఒక దశలో 81,997.29 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరికి 466.26 పాయింట్ల నష్టంతో 82,159.97 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 64.90 పాయింట్లు నష్టపోయి 25,262.15 వద్ద స్థిరపడింది. వీటి క్షీణతకు ముఖ్యంగా ఐటీ రంగంలో చోటుచేసుకున్న మార్పులే కారణంగా భావిస్తున్నారు.

మార్కెట్ క్షీణతకు తోడుగా రూపాయి మారకం విలువ కూడా నష్టాల్లో ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 15 పైసలు పడిపోయి 88.31 వద్ద నిలిచింది. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, చమురు ధరలు, విదేశీ పెట్టుబడిదారుల లాభాల స్వీకరణ వంటి అంశాలు కూడా రూపాయి విలువను ప్రభావితం చేశాయి. డాలర్ బలపడడం, దేశీయ ఆర్థిక సూచకాలు నెమ్మదిగా సాగుతున్నట్లు సంకేతాలు ఇవ్వడంతో రూపాయి విలువ తగ్గింది.

సెన్సెక్స్ 30 షేర్లలో కొన్నింటిలో మాత్రం లాభాల వెల్లువ కనిపించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటెర్నల్ సంస్థలు లాభాల్లో ముగిశాయి. అయితే ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, టీసీఎస్, విప్రో, సిప్లా వంటి ప్రముఖ ఐటీ సంస్థల షేర్లు గణనీయంగా నష్టపోయాయి. ముఖ్యంగా ఐటీ రంగ షేర్ల నష్టాలే మార్కెట్ పతనానికి ప్రధాన కారణమయ్యాయి. పెట్టుబడిదారులు కొత్త హెచ్1బీ నిబంధనలు ఎలా మారతాయో అన్న అనిశ్చితి నేపథ్యంలో రిస్క్ తీసుకోవడం నివారించారు.

# జియో పేమెంట్స్ బ్యాంక్ కొత్త ఆఫర్ 'సేవింగ్స్ ప్రో'

### అధిక వడ్డీతో మీ పొదుపులకు లాభం

జియో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ సెప్టెంబర్ 22, 2025న 'సేవింగ్స్ ప్రో' అనే వినూత్న ఫీచర్‌ను ప్రారంభించింది. దీని ద్వారా ఖాతాదారులు తక్కువ రిస్క్ ఉన్న ఓవర్‌నైట్ మ్యూచువల్ ఫండ్లలో తమ ఖాతాలో ఉన్న అదనపు నిధులను ఆటోమేటిక్‌గా పెట్టుబడి పెట్టి ఏడాదికి గరిష్ఠంగా 6.5% వరకు రాబడులు పొందవచ్చు. ఈ మొత్తం ప్రక్రియ జియో ఫైనాన్స్ యాప్ ద్వారా పూర్తిగా డిజిటల్‌గా జరుగుతుంది.ప్రారంభంలో రూ.5,000 నుండి తమ ఖాతాలో మిగిలిన మొత్తాన్ని ఆటోమేటిక్‌గా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి చేయడానికి ఖాతాదారులు తమ స్వంత లిమిట్‌ను సెట్ చేసుకోవచ్చు. రోజుకు రూ.1,50,000 వరకు పెట్టుబడి చేయవచ్చు. రెడెంప్షన్ విషయంలో, ఖాతాదారులు 90% వరకు నిధులను వెంటనే విత్‌డ్రా చేసుకోవచ్చు (గరిష్ఠంగా రూ.50,000), మిగిలిన మొత్తం 1%-%2 పని దినాలలో లభిస్తుంది. ఎలాంటి ఎంట్రీ లేదా ఎగ్జిట్ ఛార్జీలు లేవు, లాక్-ఇన్ కాలం లేదు.జియో బ్యాంక్ ఎండీ %డ% సీఈఓ వినోద్ ఈశ్వరన్ మాట్లాడుతూ, "ఇప్పటి తక్కువ వడ్డీ వాతావరణంలో వినియోగదారులు తమ పొదుపులను మెరుగ్గా అభివృద్ధి చేసుకునే మార్గాల కోసం చూస్తున్నారు. సేవింగ్స్ ప్రో వారి బ్యాలెన్స్‌ను ఆదాయ అవకాశంగా మార్చే స్మార్ట్ పరిష్కారం," అని తెలిపారు. ఇది దేశ వ్యాప్తంగా పెట్టుబడి చేయడం పై అవగాహన పెంచేలా, మొదటిసారి పెట్టుబడిదారులకూ అనుకూలంగా రూపొందించబడింది.

# ట్రాన్స్‌ఫార్మేషనల్ లీడర్‌షిప్‌లో కొత్త ఎంఏ కోర్సు ప్రారంభం




లాభాపేక్షలేని విద్యా సంస్థ టీచ్ ఫర్ ఇండియా మరియు ముంబయిలోని ప్రముఖ సెయింట్ జేవియర్స్ కళాశాల, ట్రాన్స్‌ఫార్మేషనల్ లీడర్‌షిప్‌లో ఒక ప్రత్యేకమైన మాస్టర్స్ డిగ్రీ (ఎంఏ)ని ప్రారంభించాయి. ఈ రెండు సంవత్సరాల కోర్సు నాలుగు సెమిస్టర్లతో సాగుతుంది. ఇది ఎంపికైన టీచ్ ఫర్ ఇండియా ఫెలోల కోసం రూపొందించబడింది. వారు తక్కువ వనరులతో కూడిన పాఠశాలల్లో పూర్తి సమయ, చెల్లింపు బోధన పనిని కొనసాగిస్తూ ఈ డిగ్రీను పూర్తిచేయగలుగుతారు. వారి స్వంత నాయకత్వ అభివృద్ధి మరియు విద్యార్థుల జీవన మార్పును లక్ష్యంగా చేసుకున్న ఈ డిగ్రీ వారికి గొప్ప అవకాశాన్ని అందిస్తుంది.

ఈ ఎంఏ కోర్సు బోధన, నాయకత్వం మరియు విద్యా అభ్యాసానికి మధ్య లోతైన అనుసంధానాన్ని కలిగి ఉంటుంది. తరగతిలో బోధన, విద్యా నాయకత్వం, కమ్యూనిటీ ప్రాజెక్టులు, డేటా ఆధారిత మూల్యాంకనాలు, పాలసీ, ప్రభుత్వ రంగంతో అనుసంధానం, కళలు, క్రీడా విద్య మొదలైన అనేక అంశాలపై లోతైన అవగాహన కలిగేలా పాఠ్యక్రమం రూపొందించబడింది. ఇది ఒక కఠినమైన, సమగ్రమైన నాయకత్వ అభివృద్ధి ప్రోగ్రామ్‌గానే కాదు విద్యా రంగంలో దీర్ఘకాలిక మార్పుకు దారితీసే ఓ సంకల్పమైన ప్రయత్నం.

టీచ్ ఫర్ ఇండియా వ్యవస్థాపకురాలు షాహీన్ మిస్త్రీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సెయింట్ జేవియర్స్ కళాశాలతో భాగస్వామ్యంలో ఇదే మొట్టమొదటి మాస్టర్స్ డిగ్రీ అయినందుకు ఇది ప్రత్యేకమన్నారు. ఎంపికైన ఫెలోలు ఈ కోర్సు ద్వారా తరగతి గదులను మార్చగలిగే, విద్యా అసమానతను లోతుగా అర్థం చేసుకోగల నాయకులుగా అభివృద్ధి చెందుతారని ఆమె పేర్కొన్నారు. మొదటి దశలో ఇది పైలట్ ప్రోగ్రామ్‌గా ప్రారంభమవుతుంది, తద్వారా ఫెలోల అవసరాలకు అనుగుణంగా దీన్ని మెరుగుపరచవచ్చని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంపై సెయింట్ జేవియర్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ రాజేంద్ర శిందే గర్వం వ్యక్తం చేశారు. టీచ్ ఫర్ ఇండియాతో అనుబంధం చాలా వ్యక్తిగతమైనదిగా భావిస్తున్నట్లు, తన కూతురు కూడా ఒక ఫెలోగా మార్పు ప్రయాణాన్ని అనుభవించిందని తెలిపారు. ముంబయి విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న సెయింట్ జేవియర్స్ కళాశాల ద్వారా అందించబడుతున్న ఈ కోర్సు పూర్తిగా యూజీసీ గుర్తింపు పొందినది. ఈ డిగ్రీతో విద్యార్థులు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్య అవకాశాలు లేదా ఉద్యోగాలకు అర్హత పొందవచ్చు. డిగ్రీ ఫీజు సంవత్సరానికి రూ.15,000 మాత్రమే కాగా, స్కాలర్‌షిప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి.

# భారతీయ యుపిఐ నెలకు 19 బిలియన్ లావాదేవీలు, ప్రపంచ చెల్లింపులు అభివృద్ధి

ప్రపంచ చెల్లింపుల రంగం 2029 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆదాయం అందుకునే అవకాశముందని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) పరిశోధన వెల్లడించింది. ప్రస్తుతం గ్లోబల్ వృద్ధి రేటు కాస్త మెల్లగా ఉండనున్నా, ఆగెంటిక్ ఏఐ, డిజిటల్ కరెన్సీలు, ఫిన్‌టెక్ వ్యాపార నమూనాలు ఈ రంగాన్ని తిరిగి రూపొందిస్తున్నాయి. భారతదేశంలో యుపిఐ ద్వారా నెలకు 19 బిలియన్ పైగా లావాదేవీలు జరుగుతున్నాయి, ఇది రియల్ టైం అకౌంట్-టు-అకౌంట్ చెల్లింపుల విస్తరణకు ప్రతీకగా నిలిచింది. బిసిజి 23వ వార్షిక గ్లోబల్ పేమెంట్స్ రిపోర్ట్ ప్రకారం, ఐదు కీలక శక్తులు చెల్లింపుల రంగాన్ని కొత్త దిశలో మారుస్తున్నాయి. అవి ఆగెంటిక్ ఏఐ, స్టేబుల్ కాయిన్లు, ఫిన్‌టెక్ విప్లవం, రియల్ టైం ఎ2ఎవ్యవస్థలు, మరియు ఖర్చుల సరళీకరణ. ఈ పరిశ్రమలో 2024లో ప్రపంచ చెల్లింపుల ఆదాయం 1.9 ట్రిలియన్ డాలర్లకు చేరింది, కానీ వృద్ధి రేటు సంవత్సరానికి సుమారు 4 శాతం వరకు తగ్గబోతుంది. లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా ప్రాంతాలలో వృద్ధి వేగం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

భవిష్యత్తులో ఆగెంటిక్ ఏఐ 1 ట్రిలియన్ డాలర్ల ఇ-కామర్స్ వ్యాపారాన్ని ప్రభావితం చేస్తుందని బిసిజి అంచనా. స్టేబుల్ కాయిన్లు 26 ట్రిలియన్ వాల్యూమ్ కలిగినప్పటికీ, వాటి వాస్తవ వినియోగం తక్కువగా ఉంది. ఫిన్‌టెక్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతూ 2024లో 176 బిలియన్ డాలర్ల ఆదాయం సొంతం చేసుకుంది. రియల్ టైం ఎ2ఎ చెల్లింపులు ప్రపంచవ్యాప్తంగా 40 శాతం పెరిగి, కొన్ని మార్కెట్లలో 50 శాతానికి పైగా మార్కెట్ వాటా దక్కించుకున్నాయి. చెల్లింపుల రంగంలో విజేతలు కొత్త సాంకేతికతలను వ్యాపార నమూనాలలో సమగ్రంగా వినియోగించే వారు అవుతారు.

# స్థానిక బ్రాండ్లు హైదరాబాద్‌లో వినియోగదారుల హృదయాలను గెలుచుకున్నాయి

హైదరాబాద్‌లో స్థానిక, స్వదేశీ బ్రాండ్ల పట్ల వినియోగదారుల్లో గర్వభావం పెరిగింది. సగానికి పైగా వారు చిన్న వ్యాపారాలు, స్థానిక ఉత్పత్తులను ప్రాధాన్యత ఇస్తున్నారు.

అందుబాటు, నిజమైన కథలు, విలువ ఆధారంగా వారు తమ కొనుగోలులను నిర్ణయిస్తున్నారు. బయోడీగ్రేడబుల్ పూజా వస్తువులు, శిల్పకారుల ఉత్పత్తులు, కమ్యూనిటీ ఆధారిత మద్దతు వంటి అంశాలు స్థానిక కొనుగోలు ప్రవర్తనలో ప్రముఖంగా నిలుస్తున్నాయి.

పండుగ సీజన్‌లో స్థానిక బ్రాండ్ల నుండి కొనుగోలు చేయడంలో హైదరాబాద్ ముందంజలో ఉంది.

**వినియోగదారుల అభిరుచులు, డిజిటల్ యుగంలో మార్పులు**

హైదరాబాద్ వినియోగదారులు స్థానిక బ్రాండ్లను మాత్రమే కాదు, డిజిటల్ వేదికలపై కూడా చురుకుగా ఉంటున్నారు. సోషల్ మీడియా ద్వారా బ్రాండ్లతో నిమగ్నమవుతూ, వాస్తవ మరియు సరైన కమ్యూనికేషన్ ఉన్న బ్రాండ్లను మెచ్చుకుంటున్నారు. %ఖు×% వంటి డిజిటల్ పేమెంట్స్ సాధనాల స్వీకరణ ఉంది. వినియోగదారులు ఫౌండర్ల కథలు, స్థానికతకు సంబంధించిన విలువలను గుర్తించి, బ్రాండ్లపై విశ్వాసాన్ని పెంచుతున్నారు.

దీంతో స్థానిక స్టార్టప్‌లు కూడా మరింత ఆకర్షణీయంగా మారిపోతున్నాయి.

**సాంస్కృతిక మరియు ఆరోగ్యకరమైన ఎంపికలకు పెరుగుతున్న ప్రాధాన్యం**

పండుగల సందర్భంలో భారతీయ వినియోగదారులు వారసత్వ విలువలను, ఆరోగ్య-ముఖ్య ఎంపికలను ముందుకు తీసుకొస్తున్నారు. స్వీట్లు, స్నాక్స్ వంటి వస్తువుల్లో చక్కెర-రహిత, ఆరోగ్యకరమైన ఎంపికలకు యువత పెద్ద మద్దతు ఇస్తోంది.

స్థిరత్వం, నిజాయితీ, కమ్యూనిటీ పట్ల బాధ్యత భావనతో కూడిన బ్రాండ్లకు వినియోగదారులు అదనపు ధర చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ మార్పులు బ్రాండ్లకు సామాజిక బాధ్యతతో కూడిన వ్యూహాలు అవలంబించడానికి దోహదపడతాయి.

# మహీంద్రా యువో టెక్ం 475 డిఐ: శక్తివంతమైన ఆధునిక ట్రాక్టర్



ముంబై: భారతదేశపు నంబర్ వన్ ట్రాక్టర్ బ్రాండ్ అయిన మహీంద్రా ట్రాక్టర్స్ సరికొత్తగా మహీంద్రా యువో టెక్ం 475డిఐ పేరిట 42 హెచ్‌పీ ట్రాక్టరును ఆవిష్కరించింది. వ్యవసాయం మరియు వ్యవసాయేతర పనులను కూడా సులభంగా చక్కబెట్టే విధంగా అసాధారణమైన పనితీరు, ఆధునిక సాంకేతికత, మరింత శక్తితో రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అత్యధిక ఉత్పాదకత, మరింతగా ఇంధనం ఆదా చేయగలిగే విధంగా, సౌకర్యవంతంగా ఉండేలా రూపొందించిన మహీంద్రా యువో టెక్ం 475 డిఐ, దేశవ్యాప్తంగా రైతులకు విశ్వసనీయమైన భాగస్వామిగా నిలుస్తుంది.యువో టెక్ం 475 డిఐలో శక్తివంతమైన 2980 సీసీ ఎంబుల్ 3 సిలిండర్ ఇంజిన్ ఉంది. ఇది గరిష్ఠంగా 191 ఎన్ఎమ్ టార్క్‌ను మరియు అబ్బురపర్చేలా 28 శాతం బ్యాకప్ టార్క్‌ను అందిస్తుంది. కీలకమైన ఇంజిన్ విడిభాగాలను నీరు మరియు కలుషితాలు దెబ్బతీయకుండా నివారించడం ద్వారా వాటర్ సెపరేటరు, ఇంజిన్ యొక్క జీవితకాలాన్ని పెంచుతుంది. ఇంధనం నుంచి నీటిని తొలగించడం ద్వారా వాటర్ సెపరేటరు అనేది తుప్పు పట్టడం, ఇంధనం సిస్టంలో అడ్డంకులు ఏర్పడటంలాంటి రిస్కులను తగ్గించి, ఇంజిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. ఇంజిన్ జీవితకాలాన్ని పెంచుతుంది.ఇందులోని మల్టీ-స్పీడ్ పీటీవో అనేది నిర్దిష్ట పనులకు అనుగుణంగా, అంటే రోటావేటరును నడపడం లేదా బెయిలర్‌ను ఉపయోగించడం లేదా ఇతరత్రా పరికరాలను ఆపరేట్ చేయడంలాంటి వాటికి తగ్గట్లుగా పీటీవోను సరి చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. దీనివల్ల టర్నెరౌండ్ సమయం వేగవంతం కావడంతో పాటు ఇంధనం కూడా ఆదా అవుతుంది. ఫలితంగా నిర్వహణ వ్యయాలు తగ్గుతాయి.

2000 కేజీల లిఫ్ట్ సామర్థ్యాలు, 29 ఎల్‌పిఎం హైడ్రాలిక్ పంపు ప్రవాహ సామర్థ్యాల వల్ల భారీ పనులను కూడా మహీంద్రా యువో టెక్ం 475 డిఐ ఇట్టే చక్కబెట్టగలదు.

యువో టెక్ం 475 డిఐని డిజైన్ చేసేటప్పుడు ఆపరేటర్ల సౌకర్యాన్ని కూడా మహీంద్రా దృష్టిలో ఉంచుకుంది.

## ఫార్మాస్యూటికల్ ప్యాకేజింగ్ కోసం కొత్త గ్లాస్ ట్యూబింగ్ సదుపాయం ప్రారంభం




కోర్నింగ్ ఇన్కార్పొరేటెడ్ మరియు ఎస్‌జీడీ ఫార్మా కలిసి తెలంగాణలో కొత్త గ్లాస్ ట్యూబింగ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సదుపాయం ప్రాథమిక గ్లాస్ ప్యాకేజింగ్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతూ, వేగవంతమైన మరియు నాణ్యమైన ఇంజెక్టబుల్ మందుల సరఫరాను సులభతరం చేస్తుంది. ఈ కేంద్రంలో టైప్ 1 బోరోసిలికేట్ గ్లాస్ ట్యూబింగ్ తయారీ జరుగుతుంది, ఇది ఇంజెక్టబుల్ ఔషధాల ప్యాకేజింగ్, నేరుగా ఇంజెక్షన్ వ్యవస్థలు, డయాగ్నోస్టిక్స్ మరియు బయోలోజిక్స్ కోసం అవసరమైనది.ఈ సంయుక్త యత్నం స్థానిక ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతూ వందలాది స్థానిక ఉద్యోగాలు సృష్టిస్తుంది. కోర్నింగ్ మరియు ఎస్‌జీడీ ఫార్మా ఆధునిక వెలాసిటీ వైయల్ సాంకేతికతను ఉపయోగించి, భారతదేశం లోని ఫార్మా పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడతారు. ఈ ప్రాజెక్టు భారతదేశ స్వయం ఆధీనతకు, సుస్థిరతకు మద్దతుగా, గ్లోబల్ పర్యవేక్షణతో తయారీని లోకలైజ్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

## విశాఖపట్నంలో జోన్ కనెక్ట్ హోటల్ ఒప్పందం



ఆపీజే సురేంద్ర పార్క్ హోటల్స్ లిమిటెడ్ (ఆస్పిఎల్) ఆంధ్రప్రదేశ్‌లో తన ప్రవేశాన్ని మరింత బలోపేతం చేస్తూ, విశాఖపట్నంలో "ది పార్క్ ద్వారా జోన్ కనెక్ట్" హోటల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. బీచ్ రోడ్డుపై, విశాఖ పోర్ట్‌కు సమీపంలో, విమానాశ్రయానికి కేవలం 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాజెక్టు వ్యాపార, విహార ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రదేశంగా నిలవనుంది. బంగాళాఖాతాన్ని తిలకించే శుభ్రమైన దృశ్యాలు, ఆధునిక హోటల్ వసతులతో విశాఖపట్నం సందర్శకులకు ఇది ఆకర్షణీయమైన గమ్యంగా మారనుంది.ఈ హోటల్‌లో 52 సజ్జీకృత గదులు,రోజంతా సేవ కలిగిన రెస్టారెంట్ "కేఫ్ సి", సముద్రాన్ని ఎదుర్కొనే ఓపెన్ ఎయిర్ కాఫీ షాప్, స్విమ్మింగ్ పూల్, 300 మంది బసచేసే సామర్థ్యం కలిగిన బ్యాంక్వెట్ హాల్ ఉంటాయి. ఈ ఒప్పందంతో స్థానిక ఉద్యోగావకాశాలు పెరగడమే కాకుండా, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందనుంది. ఆస్పిఎల్ జోన్ కనెక్ట్ హోటల్స్ శృంఖలతో దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నదీ ఈ ఒప్పందం మరో నిదర్శనం.

## టీచ్ ఫర్ ఇండియా కొత్త మాస్టర్స్ డిగ్రీ ప్రవేశపెట్టింది

టీచ్ ఫర్ ఇండియా మరియు సెయింట్ జెవియర్స్ కళాశాల కలిసి ట్రాన్స్‌ఫార్మేషనల్ లీడర్‌షిప్‌లో మాస్టర్స్ అనే ప్రత్యేక పీజీ కోర్సును ప్రారంభించాయి. ఇది రెండు సంవత్సరాల కోర్సుగా ఉండి, టీచ్ ఫర్ ఇండియా ఫెలోస్ తమ పూర్తి స్థాయి ఉపాధ్యాయ బాధ్యతలతోపాటు ఈ డిగ్రీను పొందవచ్చు. ఈ కోర్సు ద్వారా విద్యా అసమానతలను అర్థం చేసుకుంటూ, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కలుగుతుంది.ఈ కోర్సులో తరగతి వాతావరణం, డేటా ఆధారిత బోధన, కమ్యూనిటీ ప్రాజెక్టులు, విద్యా పాలసీలు, క్రీడా మరియు కళా విద్య, సాంకేతిక విద్యా పరిజ్ఞానం వంటి అంశాలపై లోతైన శిక్షణ ఉంటుంది. యూజీసీ గుర్తింపు పొందిన ఈ డిగ్రీపై పీహెచ్‌డీ చదవడం, ఉద్యోగాలకు అర్హత పొందడం, జాతీయ స్థాయి పరీక్షలు రాయడం సాధ్యమవుతుంది. సంవత్సరానికి రూ.15,000 ఖర్చుతో అందుబాటులో ఉన్న ఈ కోర్సు కోసం అవసరమైనవారికి స్కాలర్‌షిప్ కూడా లభిస్తుంది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా ఇరూపి డిజిటల్ గిఫ్టింగ్ ప్రారంభం

బ్యాంక్ ఆఫ్ బరోడా తన బోబ్ ఇ పే యాప్ ద్వారా ఇండస్ట్రీలోనే తొలిగా ఇరూపిపర్సన్-టు-పర్సన్ (పి2పి) గిఫ్టింగ్ ఫీచర్‌ను ప్రారంభించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఆధ్వర్యంలోని ఇరూపి ప్లాట్‌ఫామ్ సాయంతో, ఈ సౌకర్యం వినియోగదారులు తమ కుటుంబం, స్నేహితులకు ప్రత్యేకమైన, ఉద్దేశపూర్వక డిజిటల్ వోచర్లు పంపేందుకు వీలు కల్పిస్తుంది. ఇది యుపిఐ లావాదేవీలను మరింత అర్థవంతంగా, వ్యక్తిగతంగా మార్చే ప్రయత్నం.ప్రస్తుతం 'ఆహారం' అనే వినియోగ రంగానికి పరిమితమైన ఈ వోచర్లు, భవిష్యత్తులో మరిన్ని వాడుకలకూ విస్తరించనున్నాయి. ₹1 నుండి ₹10,000 వరకు వోచర్లు జారీ చేయవచ్చు. అవి నాన్-ట్రాన్స్‌ఫరబుల్ కావడంతో, ఉపయోగించనపుడు డబ్బు పంపినవారికి తిరిగి జమ అవుతుంది. బోబ్ ఇ పే యాప్ ద్వారా వినియోగదారులు ఈ వోచర్లను సులభంగా పంపించవచ్చు, మరియు వీటిని యుపిఐ ఆధారిత వ్యాపారాల్లో రిడీమ్ చేసుకోవచ్చు.ఈ కొత్త ఫీచర్ ద్వారా బ్యాంక్ ఆఫ్ బరోడా డిజిటల్ పేమెంట్స్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, వినియోగదారులకు భద్రమైన, సౌకర్యవంతమైన మరియు వ్యక్తిగత డిజిటల్ గిఫ్టింగ్ ఎంపికను అందిస్తోంది.

## బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహనకు భారత మహిళల క్రికెట్ జట్టు ప్రోత్సాహం



ఎస్బిఐలైఫ్ ఇన్సూరెన్స్ మరియు భారత క్రికెట్ నియంత్రణ మండలి కలిసి 'థాంక్స్-ఎ-డాట్' కార్యక్రమంతో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చాయి. భారత మహిళల క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాతో జరిగిన ఒడి మ్యాచ్‌లో ప్రత్యేక పింక్ జర్సీలు ధరించి ఈ కార్యక్రమాన్ని ప్రదర్శించింది. ఈ క్రీడా వేదికను ఉపయోగించి మహిళలకు స్వీయ పరీక్షలు మరియు కాలక్రమంలో గుర్తింపు ముఖ్యమని తెలియజేసే ప్రయత్నం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళల ఆరోగ్యం గురించి చర్చలు ప్రారంభించి, ముందస్తు గుర్తింపుతో జీవన రక్షణలో సహాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఎస్బిఐ లైఫ్ అధ్యక్షుడు ఎం. ఆనంద్ మాట్లాడుతూ, "బ్రెస్ట్ క్యాన్సర్ ముందస్తుగా గుర్తించడం చాలా అవసరం. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఆరోగ్యంపై చైతన్యం పెంచుకుని, ఆర్థికంగా కూడా సన్నద్ధం అవ్వగలరు" అని తెలిపారు. ప్రముఖ నటీమణి మహిమా చౌదరి, స్వయంగా క్యాన్సర్ నుంచి కోలుకుని ఈ కార్యక్రమంలో భాగంగా చైతన్యం ప్రసారం చేస్తున్నారని అన్నారు. ప్రాజెక్ట్ హగ్ ఆఫ్ లైఫ్ వంటి ప్రత్యేక పరికరాలతో నిర్లక్ష్యం తగ్గించి, వెనుకబడిన ప్రాంతాల మహిళలకి అవగాహన కిట్లు పంపిణీ చేస్తూ ఈ కార్యక్రమం సుస్థిరం అవుతుంది. ఎస్బిఐ లైఫ్ ఈ అవగాహన ప్రయత్నాన్ని కొనసాగిస్తూ, ప్రతి మహిళా జీవితంలో ఆరోగ్యాన్ని ప్రాధాన్యం ఇవ్వాలని తపనతో ఉంది.

## హోండా కార్లు జీఎస్టీ సవరణల తర్వాత కొత్త ధరల ప్రకటనా

హోండా కార్స్ ఇండియా 2025 జీఎస్టీ సవరణల తరువాత తన అన్ని మోడల్స్ ధరలను సవరించింది. ముఖ్యంగా, హోండా అమేజ్ పూర్తి శ్రేణి ధర ₹10 లక్షల కిందకి తగ్గి, వినియోగదారులకు మరింత ఆకర్షణీయమైన ఎంపికగా మారింది. హోండా ఎలివేట్ ప్రారంభ ధర ఇప్పుడు ₹10,99,900గా మారింది. అలాగే, హోండా సిటీ ధరలలో ₹41,790 నుంచి ₹57,500 వరకు తగ్గింపులు ప్రకటించబడ్డాయి. ఈ ధరలు సెప్టెంబర్ 22, 2025 నుంచి అమలులో ఉన్నాయి.హోండా మార్కెటింగ్ %డ% సేల్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ కునాల్ బేహల్ మాట్లాడుతూ, ఈ కొత్త ధరలతో పాటు డిసెంబర్ 2025 వరకు పండుగ సీజన్ ఆఫర్లను కూడా అందిస్తున్నామని చెప్పారు.

## హెచ్‌సిఎల్ ఫౌండేషన్ జాతీయ తీర ప్రాంత శుభ్రత కార్యక్రమం



2025 సెప్టెంబర్ 22న, ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ డే సందర్భంగా, హెచ్‌సిఎల్ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి ఆరు రాష్ట్రాలలో విస్తృత తీర ప్రాంత శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించింది. 5,000కు పైగా వాలంటీర్లు సముద్ర తీర ప్రాంతాల నుంచి 20,000 కిలోల పైగా సముద్ర మురికి తొలగించి, భారత తీర ప్రాంత మరియు సముద్ర జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు హెచ్‌సిఎల్ఫౌండేషన్ తన నిబద్ధతను వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమం ప్రముఖ పర్యావరణ సంస్థలతో భాగస్వామ్యంతో విజయవంతంగా సాగింది. వాచ్‌సిఎల్ఫౌండేషన్ డైరక్టర్ డాక్టర్ నిధి పుంధిర్ పేర్కొన్నట్లుగా, ఈ శుభ్రత కార్యక్రమం కేవలం చెత్త తొలగింపు మాత్రమే కాక, సామూహిక బాధ్యతను జాగ్రత్తగా పెంచుతూ, పర్యావరణ సంరక్షణ సాంస్కృతికాన్ని బలపరుస్తుంది.

# అభివృద్ధి పనులను మధ్యలో ఆపేయటం

- కాంగ్రెస్‌కు బాగా అలవాటు
- అందుకే ఈశాన్య రాష్ట్రాలు పరిస్థితి ఇలా తయారైంది
- ఇటానగర్‌లో రూ.5,100 కోట్లకు పైగా విలువైన పనుల కు ప్రా3రంభం
- ఇందిరా గాంధీ పార్క్‌లో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్‌పై మోడీ విమర్శలు



అరుణాచల్ : కష్టతరమైన అభివృద్ధి పనులను వదిలేయడం కాంగ్రెస్ పార్టీకున్న 'స్వాభావికమైన అలవాటు' అని, దీని వల్ల ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. అరుణాచల్ప్రదేశ్‌లోని ఇటానగర్లో రూ.5,100 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించిన మోదీ, ఇందిరా గాంధీ పార్క్లో జరిగిన ర్యాలీలో ప్రసంగించారు. ఈ సందర్భంగా, 'నవరాత్రి మొదటి రోజు నుంచి జీఎస్టీ 2.0 అమల్లోకి రావడం, దైనందిన వస్తు, సేవల రేట్లు తగ్గడంతో, పండుగ సీజన్లో ప్రజలు డబుల్ బొనాంజా పొందుతారని' మోదీ పేర్కొన్నారు."ఢిల్లీ నుంచి ఈశాన్య భారతదేశాన్ని అభివృద్ధి చేయలేమని నాకు తెలుసు. అందుకే నేను కేంద్ర మంత్రులను, అధికారులను ఈ ప్రాంతానికి తరచుగా పంపించా. నేను స్వయంగా 70 సార్లు ఇక్కడకు వచ్చాను. అయితే కాంగ్రెస్కు ఒక సహజమైన అలవాటు ఉంది. అది ఏమిటంటే, వారు ఎప్పుడూ అభివృద్ధి పనులు చేపట్టరు. ఒక వేళ ఏ పనైనా కష్టమని అనిపిస్తే, దానిని వదిలేస్తారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఈ అలవాటు వల్ల అరుణాచల్ప్రదేశ్తోపాటు దేశంలో మొదటిసారిగా సూర్యోదయాన్ని చూసే రాష్ట్రం అరుణాచల్ప్రదేశ్. దశాబ్దాల నిర్లక్ష్యం తరువాత ఇది అభివృద్ధి అనే మొదటి కిరణాలను అందుకుంటోంది" అని మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రాల్లోని సరిహద్దు గ్రామాలను నిర్లక్ష్యం చేశాయని, అందువల్లే ఈ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లారని మోదీ ఆరోపించారు. "వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ ద్వారా అరుణాచల్లోని 450కి పైగా సరిహద్దు గ్రామాలకు రోడ్లు, విద్యుత్, ఇంటర్నెట్, పర్యాటక సౌకర్యాలను కలిగించాం. ఇవి కొత్త పర్యాటక కేంద్రాలుగా మారుతున్నాయి. అలాగే ఉడాన్ పథకం కింద మారుమూల ప్రాంతాల్లో హెలీపోర్టులను అభివృద్ధి చేస్తాం" అని మోదీ అన్నారు.

ఈశాన్య రాష్ట్రాలన్నింటికీ గణనీయమైన స్థాయిలో హాని కలిగింది. కొండలు, అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం సవాల్తో కూడుకున్న పని. అందుకే కాంగ్రెస్ ఈశాన్యాన్ని వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించి, దీని అభివృద్ధిని మరిచిపోయింది. కానీ మా హయాంలో ఒకప్పుడు రోడ్లు నిర్మించడం అసాధ్యం అని భావించిన ప్రాంతాల్లో ఇప్పుడు ఆధునిక రహదారులు నిర్మితమయ్యాయి."

**అన్నారు ప్రధాని మోదీ :** "ఒకప్పుడు ఎవరూ ఊహించని సెలా సొరంగం ఇప్పుడు సాకారమైంది. ఇది అరుణాచల్ప్రదేశ్కు గర్వకారణమైన గుర్తింపు. హొలోంగి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ నిర్మించాం. అందువల్ల నేరుగా ఇక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. దీని వల్ల విద్యార్థులు, పర్యాటకుల ప్రయాణం ఎంతో సులభతరం అయ్యింది. అంతేకాదు రైతులు తమ ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు తరలించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది" అని ప్రధాని మోదీ అన్నారు.

**కాంగ్రెస్ అందుకే పట్టించుకోలేదు!**

అరుణాచల్ప్రదేశ్లో కాంగ్రెస్కు కేవలం 2 లోక్సభ స్థానాలు మాత్రమే ఉన్నాయి. అందుకే ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్ పట్టించుకోలేదని మోదీ ఆరోపించారు. "2014లో మేము అధికారంలోకి వచ్చాక, దేశాన్ని కాంగ్రెస్ మనస్తత్వం నుంచి విముక్తి చేయాలని నేను సంకల్పించాను. ఏ రాష్ట్రంలోనైనా సరే ఓట్లు లేదా సీట్ల సంఖ్య అనేది మా ప్రభుత్వానికి ముఖ్యంకాదు. దేశంగా మాకు ఫస్ట్. మా ఏకైక మంత్రం 'నాగరిక్ దేవో భవ' (పౌరుడే మాకు దేవుడు)" అని మోదీ అన్నారు. ప్రధాని మోదీ సోమవారం అరుణాచల్ప్రదేశ్లోని షి యోమీ జిల్లాలోని యార్జెప్ నదిపై 2 జలవిద్యుత్ ప్రాజెక్టులకు, తవాంగ్లో ఒక కన్వెన్షన్ సెంటర్కు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. దీని వల్ల విద్యార్థులు, పర్యాటకుల ప్రయాణం ఎంతో సులభతరం అయ్యింది. అంతేకాదు రైతులు తమ




ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు తరలించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది" అని ప్రధాని మోదీ అన్నారు.

ఈ సందర్భంగా 2030 నాటికి భారత్ 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మోదీ తెలిపారు.

**ఇకపై ఢిల్లీకి ఈశాన్యం దూరం కాదు!**

ఇకపై ఢిల్లీ (కేంద్ర ప్రభుత్వం)కి ఈశాన్య ప్రాంతం దూరం కాదని, గత దశాబ్దకాలంలో కేంద్ర మంత్రులు ఈ ప్రాంతాన్ని కనీసం 800 సార్లు సందర్శించారని, తరచూ మారుమూల ప్రాంతాల్లో ఉంటున్నారని మోదీ అన్నారు. "ప్రధానికి నేను ఈశాన్య రాష్ట్రాలకు 70 కంటే ఎక్కువ సార్లు వచ్చాను. గతవారమే, నేను మిజోరం, మణిపూర్, అసోంలలో పర్యటించాను. ఈశాన్యం హృదయపూర్వకంగా మాకు దూరంగా లేదు. మేము ఢిల్లీని మీ ఇంటి ముందుకు తీసుకువచ్చాం. దేశంలో మొదటిసారిగా సూర్యోదయాన్ని చూసే రాష్ట్రం అరుణాచల్ప్రదేశ్. దశాబ్దాల నిర్లక్ష్యం తరువాత ఇది అభివృద్ధి అనే మొదటి కిరణాలను అందుకుంటోంది" అని మోదీ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రాల్లోని సరిహద్దు గ్రామాలను నిర్లక్ష్యం చేశాయని, అందువల్లే ఈ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లారని మోదీ ఆరోపించారు. "వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ ద్వారా అరుణాచల్లోని 450కి పైగా సరిహద్దు గ్రామాలకు



రోడ్లు, విద్యుత్, ఇంటర్నెట్, పర్యాటక సౌకర్యాలను కలిగించాం. ఇవి కొత్త పర్యాటక కేంద్రాలుగా మారుతున్నాయి. అలాగే ఉడాన్ పథకం కింద మారుమూల ప్రాంతాల్లో హెలీపోర్టులను అభివృద్ధి చేస్తాం" అని మోదీ అన్నారు.

***జీఎస్టీ సంస్కరణలు :*** "అరుణాచల్ప్రదేశ్లో తన పర్యటన మూడు ముఖ్యమైన సందర్భాలతో అనుసంధానమైందని– అవి నవరాత్రి ప్రారంభం, జీఎస్టీ సంస్కరణల అమలు, అభివృద్ధి ప్రాజెక్టుల ఆవిష్కరణ. నయా జీఎస్టీ సంస్కరణల వల్ల పండుగ సీజన్లో ప్రజలకు రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. ముఖ్యంగా మహిళలకు ఇది ఆర్థికంగా ఎంతో సహాయపడుతుంది" అని మోదీ చెప్పారు. మునుపటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పన్నులను పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపేదని, కానీ తమ ప్రభుత్వం పన్నుల భారాన్ని తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించదని మోదీ పేర్కొన్నారు."మా హయాంలో అరుణాచల్ప్రదేశ్ ముందుకు సాగుతోంది. ఈ రోజు ప్రకటించిన కొత్త విద్యుత్ ప్రాజెక్టులు రాష్ట్రాన్ని ప్రధాన విద్యుత్ ఉత్పత్తిదారుగా మారుస్తాయి. వేలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి. దేశంలో మొదటిసారిగా సూర్యోదయాన్ని చూసే రాష్ట్రం అరుణాచల్ప్రదేశ్. దశాబ్దాల నిర్లక్ష్యం తరువాత ఇది అభివృద్ధి అనే మొదటి కిరణాలను అందుకుంటోంది" అని మోదీ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రాల్లోని సరిహద్దు గ్రామాలను నిర్లక్ష్యం చేశాయని, అందువల్లే ఈ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లారని మోదీ ఆరోపించారు. "వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ ద్వారా అరుణాచల్లోని 450కి పైగా సరిహద్దు గ్రామాలకు రోడ్లు, విద్యుత్, ఇంటర్నెట్, పర్యాటక సౌకర్యాలను కలిగించాం. ఇవి కొత్త పర్యాటక కేంద్రాలుగా మారుతున్నాయి. అలాగే ఉడాన్ పథకం కింద మారుమూల ప్రాంతాల్లో హెలీపోర్టులను అభివృద్ధి చేస్తాం" అని మోదీ అన్నారు.తక్కువ ధరకే విద్యుత్ సౌకర్యం అందిస్తాయి. అలాగే విద్య, వైద్యం, వ్యాపారం, ప్రయాణ సౌకర్యాలు ప్రతి పౌరుడికి అందుబాటులోకి తెచ్చి, వారి జీవితాన్ని సులభతరం చేయడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది." చెప్పారు ప్రధాని మోదీ.

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది

- మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్‌నాథ్ ప్రసంగం
- పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి
- పీవోకే తనంత తానే భారత్‌లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకునేందుకు యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అది తనంతట తానుగానే భారత్లో విలీనం అవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకేలో పరిస్థితులు మారుతున్నాయని, అక్కడి ప్రజలే పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.పీవోకేలో ప్రజలు పాకిస్థాన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నారని ఆయన తెలిపారు. "పీవోకేలో డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి. మీరు నినాదాలు వినే ఉంటారు. 'నేను కూడా భారతీయుడినే' (మెయిన్ భీ భారత్ హూన్) అంటూ అక్కడ నినాదాలు మిన్నంటున్నాయి. కాబట్టి మనం బలప్రయోగం చేయాల్సిన అవసరం రాదు" అని రాజ్నాథ్ వివరించారు. ఐదేళ్ల క్రితం కశ్మీర్ లోయలో సైనికులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని తాను చెప్పానని ఆయన గుర్తుచేశారు.పీవోకేను తిరిగి చేజిక్కించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' సమయంలో చేజార్చుకుందంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్న తరుణంలో రాజ్నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మే 7న జరిగిన ఆ ఆపరేషన్లో భారత్కు పైచేయి ఉన్నప్పటికీ, కేవలం కాల్పుల విరమణ ఒప్పందంతో సరిపెట్టుకుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఇదే ప్రసంగంలో, ఇతర దేశాల చర్యలపై భారత్ సంయమనంతో వ్యవహరిస్తుందని రాజ్నాథ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50% సుంకాలు విధించినా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 25% జరిమానా విధించినా తాము వెంటనే స్పందించలేదని అన్నారు. "విశాల హృదయం ఉన్నవారు ప్రతీదానికి వెంటనే స్పందించరు" అంటూ ఆయన భారత దౌత్య వైఖరిని పరోక్షంగా సమర్థించుకున్నారు.

## నూతన జీఎస్టీ ఎఫెక్ట్ 375 రకాల వస్తువులపై భారం

- కిరాణా మొదలు ఆటోమొబైల్స్ వరకు ధరల తగ్గుదల
- నిత్యావసర వస్తువుల బిల్లులో 13 శాతం భారం తగ్గుతుందని అంచనా
- చిన్న కారు కొనుగోలుపై రూ. 70 వేల వరకు ఆదా




జీఎస్టీ సంస్కరణలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. జీఎస్టీ–2 ద్వారా కిరాణా సామగ్రి, వ్యవసాయ పరికరాలు, దుస్తులు, మందులు, ఆటోమొబైల్స్ వంటి 375 రకాల వస్తువుల ధరలు తగ్గాయి. గృహోపకరణాల నుంచి వాహనాలు, వ్యక్తిగత జీవిత మరియు ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియం వరకు జీఎస్టీ సంస్కరణల ద్వారా ధరలు తగ్గుతాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.ఈ సంస్కరణల ఫలితంగా నిత్యావసర వస్తువుల బిల్లుల్లో 13 శాతం వరకు భారం తగ్గుతుందని అంచనా. చిన్న కారు కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులు రూ. 70 వేల వరకు ఆదా చేసుకునే అవకాశం ఉంది.ప్రభుత్వ వర్గాల అంచనాల మేరకు దుస్తులు, పాదరక్షలు, స్టేషనరీ, మందులపై 7 నుండి 12 శాతం వరకు ఆదా అవుతుంది. వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంపై 18 శాతం వరకు ఆదా అవుతుంది. ట్రాక్టర్లపై జీఎస్టీ 12 శాతానికి తగ్గడంతో రూ. 40 వేల వరకు, ద్విచక్ర వాహనాలపై రూ.2,800 నుండి రూ. 8,000 వరకు ధరలు తగ్గుతాయి.

## విజయ్ సభలకు వచ్చే ప్రజలంతా ఓట్లు వేయరు

**కమల్ హాసన్ కీలక వ్యాఖ్యలు**




చెన్నై : బహిరంగ సభలకు, సమావేశాలకు వచ్చే జనమంతా కచ్చితంగా ఓట్లు వేయరని ఎంఎన్ఎం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ అన్నారు. టీవీకే అధ్యక్షుడు విజయ్కు మాత్రమే కాదని, అందరికీ వర్తిస్తుందని తెలిపారు. తమిళనాడులోని చెన్నైలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు."విజయ్ను చూడటానికి సభలకు వచ్చే జనం ఓటే వేయ్యారు. కచ్చితంగా ఆ జనసమూహం ఓటింగ్గా మారదు. ఇది అందరి నాయకులకు వర్తిస్తుంది. విజయ్కే కాదు నాతో సహా దేశంలోని నేతలందరికీ వర్తిస్తుంది" అని కమల్ హాసన్ తెలిపారు. అయితే కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్కు ఏం సలహా ఇస్తారని విలేకర్లు ప్రశ్నించారు. అందుకు సరైన మార్గంలో ధైర్యంగా ముందుకు సాగుతూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఇదే విషయాన్ని నాయకులందరికీ తను చేసే విజ్ఞప్తి అని చెప్పారు.ఇది కేవలం రాజకీయ నేతలే కాదు, సినిమాల్లో కూడా ఇలాంటి విమర్శలు ఎదురవుతాయని కమల్ హాసన్ అన్నారు. అప్పుడే అడుగుపెట్టిన వారిని కూడా విమర్శలు వదలవని పేర్కొన్నారు సెప్టెంబర్ 20న తిరువారూర్లో జరిగిన ఓ సభలో విజయ్ మాట్లాడుతూ ఒక అనుమానం వ్యక్తం చేశారు. 'సభకు వచ్చే జనాలంతా ఓట్లేయరని అంతా అంటున్నారు. అది నిజమా?' అని అడిగారు. దానికి అక్కడున్న జనమంతా విజయ్ అని నినదించారు. పరోక్షంగా తాము విజయ్కు ఓటేస్తామని వారు చెప్పారు. అందుకు టీవీకే చీఫ్ కృతజ్ఞతలు తెలియజేశారు.అయితే వచ్చే ఏడాదిలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తమిళగ వెట్రి కళగం పేరుతో రాజకీయ పార్టీని విజయ్ ఏర్పాటు చేశారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల మదురైలో జరిగిన సమావేశంలో విజయ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అడుగుపెట్టలేదని విమర్శించారు. కాగా అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్న విజయ్, ప్రజలకు చేరువయ్యేందుకు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తూ, ఓటర్లను కలుస్తున్నారు. తద్వారా తమ పార్టీకి ప్రజల నుంచి బలమైన మద్దతు పొందడానికి ప్రయత్నించనున్నారు.ఇక కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీని 2018లో పెట్టారు. ఆ తర్వాత 2021లో జరిగిన తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో ఎన్ఎన్ఎం ఘోరంగా విఫలమైంది. ఏకంగా పార్టీ అధినేత కమల్ హాసన్కు ఓటమి తప్పలేదు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల వల్ల కమల్ హాసన్ ఇండియా కూటమిలో భాగమయ్యారు. అవకాశం కుదిరినప్పుడల్లా ఎన్డీఏ సర్కార్ విమర్శలు గుప్పించారు. ఆ తర్వాత గతేడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి ఎన్ఎన్ఎం మద్దతు ప్రకటించింది. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్ సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం క్యాంపెయిన్ చేసింది. 2024 సార్వత్రిక పోరు సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ స్థానం దక్కింది. దీంతో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవలే ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ ఎంపీగా కమల్ ప్రమాణ స్వీకారం చేశారు.

# 2026 నాటికి భారత్‌కు ఎస్-400 డెలివరీ పూర్తి

- ఇప్పటికే నాలుగు రక్షణ వ్యవస్థలను అప్పగింత
- చివరిది వచ్చే ఏడాదికి పూర్తి!
- వెల్లడించిన రష్యా

మాస్కో : భారత్కు అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థ ఎస్–400ల డెలివరీలను వచ్చే ఏడాది పూర్తి చేయనున్నట్లు రష్యా వెల్లడించింది. 2018లో రూ.40 వేల కోట్లతో కుదిరిన ఒప్పందాన్ని 2026 నాటికి పూర్తి చేయనున్నట్లు కథనాలు తెలిపాయి. "2026 నాటికి భారత్తో కుదుర్చుకున్న 5 ఎస్–400 రక్షణ వ్యవస్థల కాంట్రాక్టును పూర్తి చేస్తాం. ఇప్పటికే నాలుగు రక్షణ వ్యవస్థలను అప్పగించగా, చివరిది వచ్చే ఏడాదికి పూర్తి చేస్తాం" అని రక్షణ వర్గాలు తెలిపాయి. కాగా, ఐదు ఎస్–400 ట్రయంఫ్ రెజిమెంట్ల విషయంలో భారత్ 2018 అక్టోబర్ 5న రష్యాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్ విలువ దాదాపు రూ.40వేల కోట్లు. వాస్తవానికి 2024 తొలి అర్ధభాగంలోనే మొత్తం ఐదు ఆర్డర్లను అందజేయాల్సింది. కానీ, ఇప్పటి వరకు నాలుగు చేరుకోగా, చివరి ఆర్డర్ను వచ్చే ఏడాది నాటికి ఇవ్వనున్నారు.ఇక పాకిస్థాన్పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వేళ ఎస్–400 ప్రపంచ రికార్డు సృష్టించింది. ఓ విమానాన్ని ఏకంగా 300 కిలోమీటర్ల అవతల నుంచే ధ్వంసం చేసినట్లు అధికారులు వెల్లడించారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా గతంలో ఎన్నడూ ఊపరితలంపై నుంచి గగనతల లక్ష్యాన్ని ఛేదించింది లేదు. అంతకు ముందు కూల్చిన లక్ష్యాల్లో 200 కిలోమీటర్ల దూరమే ఇప్పటి వరకు అత్యధికం. ఎస్–400 గగనతల వ్యవస్థలో వాడే నాలుగు రకాల క్షిపణుల్లో 40ఎన్6 రేంజి 400 కిలోమీటర్ల దూరం వెళ్లనుంది. దీనిని ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వాయుసేన పూర్తిస్థాయిలో వాడుకొంది. ఈ వ్యవస్థకు భయపడి పాక్ తమ ఎఫ్–16 ఫైటర్ జెట్లు, చైనా నుంచి కొనుగోలు చేసిన విమానాలను సుదూర ప్రదేశాలకు తరలించిందంటేనే దీని ప్రభావం ఏ మేరకు ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం వాయుసేన ఆధ్వర్యంలో పాక్, చైనా సరిహద్దుల్లో 1.5 రెజిమెంట్ల చొప్పున మోహరించారు. మరిన్ని ఎస్–400 కొనుగోళ్లకు రష్యాతో భారత్ చర్చలు

మరోవైపు ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థలను మరికొన్ని సమకూర్చుకోవటంపై భారత్ దృష్టి సారించింది. ఇప్పటికే రష్యాతో చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని రష్యా రక్షణశాఖ వర్గాలు ధ్రువీకరించాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్–400 అద్భుతంగా పనిచేసినట్లు వాయుసేన పేర్కొనటంతో మరికొన్ని యూనిట్లు కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమైనట్లు సమాచారం. ఇటీవల రష్యా విక్టరీ వేడుకలకు హాజరైన హోం శాఖ సహాయ మంత్రి సంజయ్ సేఠ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆపరేషన్ సిందూర్లో ఎస్–400 అద్భుతంగా పనిచేశాయని వెల్లడించారు. వీటిని మరిన్ని కొనుగోలు చేసేందుకు చూస్తున్నామని,



ఇంకా అత్యాధునిక ఎస్–500 రక్షణ వ్యవస్థలపైనా ఆసక్తిచూపిస్తున్నట్లు చెప్పారు.

అనేక రక్షణ ప్రాజెక్టుల్లో సహకారం : సుదీర్ఘకాలంగా వ్యూహాత్మక భాగస్వాములైన భారత్–రష్యాలు అనేక రక్షణ ప్రాజెక్టుల్లో పరస్పరం సహకరించుకుంటున్నాయి. రష్యాకు చెందిన సుఖోయ్–30 ఎంకేఐ, టీ–90 ట్యాంకులు భారత్లోనే లైసెన్స్ ఉత్పత్తి చేస్తున్నారు. మాస్కో నుంచే మిగ్–29 ఫైటర్ జెట్లు, కమోవ్ హెలీకాప్టర్లు, ఎయిర్క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్ఎస్ విక్రమాదిత్యను భారత్ తీసుకుంది. ఏకే–203 రైఫిల్స్, బ్రహ్మోస్ క్షిపణులను భారత్లోనే తయారు చేస్తున్నారు.



# విమాన ప్రమాదంలో 'పైలట్ తప్పిదం' అంటూ ప్రచారం

- ఎయిరిండియా 171 విమాన ప్రమాదంపై సుప్రీంకోర్టులో విచారణ
- పైలట్ తప్పిదం ప్రచారాన్ని 'దురదృష్టకరం' అని పేర్కొన్న ధర్మాసనం
- స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం
- కేంద్ర ప్రభుత్వం, డీజీసీఏలకు నోటీసులు జారీ
- దర్యాప్తు బృందంపై పక్షపాత ఆరోపణలు చేసిన పిటిషనర్

అహ్మదాబాద్లో 260 మంది ప్రాణాలను బలిగొన్న ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద ఘటనలో 'పైలట్ తప్పిదం' అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సుప్రీంకోర్టు 'చాలా దురదృష్టకరం' అని వ్యాఖ్యానించింది. ఈ దుర్ఘటనపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)లకు నోటీసులు జారీ చేసింది.జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఎన్ కోటేశ్వర్ సింగ్లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ను విచారించింది. ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ)తో పాటు కేంద్రం, డీజీసీఏలు ఈ వ్యవహారంపై తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. జూన్ 12న జరిగిన ఈ ప్రమాదంపై ఏఏఐబీ జూలైలో ఒక ప్రాథమిక నివేదికను విడుదల చేసిన విషయం తెలిసిందే.'సేఫ్టీ మ్యాటర్స్ ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థ ఈ పిల్ను దాఖలు చేసింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ప్రాథమిక నివేదికలో కీలక సమాచారాన్ని దాచిపెట్టారని, ఇంధన స్విచ్ లోపాలు, ఎలక్ట్రికల్ సమస్యల వంటి వ్యవస్థాగత లోపాలను తక్కువ చేసి చూపిస్తూ మొత్తం నెపాన్ని పైలట్లపైకి నెట్టే ప్రయత్నం జరిగిందని ఆయన ఆరోపించారు.దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల బృందంలో ముగ్గురు డీజీసీఏకు చెందినవారే ఉండటం పక్షపాతానికి దారితీస్తుందని, ఇది ప్రయోజనాల విరుద్ధమని ఆయన వాదించారు. "ఏ సంస్థపై అయితే ప్రశ్నలు తలెత్తుతున్నాయో, అదే సంస్థ ఉద్యోగులు ఎలా దర్యాప్తు చేస్తారు?" అని ఆయన ప్రశ్నించారు.నివేదిక ప్రభుత్వానికి చేరకముందే, 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' పత్రికలో పైలట్లనే దోషులుగా చూపబోతున్నారంటూ కథనం వచ్చిందని ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తెచ్చారు. "అనుభవజ్ఞులైన పైలట్లు ఉద్దేశపూర్వకంగా ఇంజిన్లకు ఇంధన సరఫరాను నిలిపివేశారనే కథనాన్ని ప్రచారం చేశారు" అని ఆయన తెలిపారు. ఈ వాదనపై స్పందించిన జస్టిస్ సూర్య కాంత్, "ఇలాంటివి చాలా దురదృష్టకరమైన, బాధ్యతారహితమైన వ్యాఖ్యలు" అని పేర్కొన్నారు. ఇలాంటి సున్నితమైన విషయాల్లో గోప్యత చాలా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ ఏడాది జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం ఏఐ 171 టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 12 మంది సిబ్బందితో పాటు, 230 మంది ప్రయాణికులలో 229 మంది మరణించారు. విమానం సమీపంలోని ఓ మెడికల్ కాలేజీ హాస్టల్పై పడటంతో అక్కడ మరో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ పెను విషాదంలో ఒక ప్రయాణికుడు మాత్రమే అద్భుతంగా ప్రాణాలతో బయటపడ్డాడు.

# హెచ్1-బి వీసా వల్లే నేను అమెరికాలో ఉన్నా

- అమెరికాలో భారీగా పెరిగిన హెచ్-1బి వీసా ఫీజులు
- ఒక్కో దరఖాస్తుకు లక్ష డాలర్లు చెల్లించాలన్న నిబంధన
- తీవ్ర ఆందోళనలో టెక్ కంపెనీలు, భారతీయ నిపుణులు
- భారతీయులపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపే అవకాశం

అమెరికాలో పనిచేయాలనుకునే విదేశీ నిపుణులకు కీలకమైన హెచ్–1బి వీసా ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచింది. ఒక్కో దరఖాస్తుకు ఏకంగా లక్ష డాలర్లు చెల్లించాలన్న కొత్త నిబంధన టెక్ పరిశ్రమలో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నిర్ణయంతో గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి దిగ్గజ సంస్థలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. ఈ అనూహ్య పరిణామం నేపథ్యంలో, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ గతంలో హెచ్–1బి వీసా వ్యవస్థకు మద్దతుగా చేసిన ఓ పాత పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ తెరపైకి వచ్చింది.

**ఏమిటీ కొత్త నిబంధన?**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినట్లుగా చెబుతున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం, విదేశీ నిపుణులను నియమించుకునే కంపెనీలు ఇకపై ప్రతి హెచ్–1బి దరఖాస్తుకు లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంతో విదేశీ ప్రతిభను నియమించుకోవడం కంపెనీలకు ఆర్థికంగా పెనుభారంగా మారనుంది. దీంతో టెక్ కంపెనీలు తమ హెచ్–1బి ఉద్యోగులను సెప్టెంబర్ 21 నాటికి తిరిగి అమెరికాకు రావాలని కోరినట్లు సమాచారం. ఈ ఫీజుల పెంపుతో ఉద్యోగాల కోతలు, ప్రాజెక్టుల తరలింపు, భారత్ వంటి దేశాలకు నిపుణుల వలసలు పెరిగే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**మస్క్ ఏమన్నారంటే?**

ప్రస్తుత ఫీజుల పెంపుపై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ, ఎలాన్ మస్క్ గతంలో 'ఎక్స్' (పూర్వపు ట్విట్టర్) వేదికగా హెచ్–1బి వీసాను గట్టిగా సమర్థించిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఆ పోస్ట్లో ఆయన, "నేను అమెరికాలో ఉండటానికి, అలాగే స్పేస్ఎక్స్, టెస్లా లాంటి వందల కంపెనీలను నిర్మించి అమెరికాను బలోపేతం చేసిన కీలక వ్యక్తులు ఇక్కడ ఉండటానికి కారణం హెచ్–1బి వీసానే" అని స్పష్టంగా పేర్కొన్నారు.అంతేకాకుండా, నైపుణ్యం కలిగిన వలసదారులు అమెరికా ఆవిష్కరణలకు, పోటీతత్వానికి ఎంతో అవసరమని వాదించారు. "ఈ అంశంపై మీరు ఊహించలేనంతగా యుద్ధం చేస్తాను" అని కూడా ఆయన తన విమర్శకులను హెచ్చరించారు. ఆయన గతంలో చేసిన ఈ వ్యాఖ్యలు, హెచ్–1బి వీసా వ్యవస్థ



'లోపభూయిష్టంగా' ఉందని ఇటీవల చేసిన విమర్శలకు భిన్నంగా ఉండటం గమనార్హం.

**భారతీయులపై తీవ్ర ప్రభావం :** హెచ్–1బి వీసాలు పొందుతున్న వారిలో దాదాపు మూడు వంతుల మంది భారతీయులే. తాజా ఫీజుల పెంపు నిర్ణయం అమెరికాలో పనిచేస్తున్న, పనిచేయాలనుకుంటున్న లక్షలాది మంది భారతీయ టెకీల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది. వ్యాపార అవసరాలు, రాజకీయ నిర్ణయాలు, వలసల వాస్తవాల మధ్య ఉన్న సంక్లిష్టతను మస్క్ మాటలు, ప్రస్తుత పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.



"దేశభక్తి అంటే నినాదాలు కాదురా బాబు, కర్తవ్యం నిష్పాదించడమే దేశభక్తి."
- పోతులూరి వీరబ్రహ్మం



"జీవితంలో అసలు విజయానికి రెండే మార్గాలు - చదువు లేదా కృషి."
- కానెగంటి హనుమంతరాయు



"మన సంస్కృతి మన పునాది ఎ దాన్ని మర్చిపోతే మన వ్యక్తిత్వం కోల్పోతాం."
- సంకరంబాడి సుందరాచార్యులు

# నేటి నుంచి ప్రారంభం
# ఉత్సవ కావిడితో ఉపమాక వెంకన్న బ్రహ్మోత్సవాలు

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు మంగళవారం ముహూర్తమును అనుసరించి ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఉత్సవ కావిడితో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు లాంచనంగా ప్రారంభం అవుతాయని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. 23వ తేదీ మంగళవారం నుండి అక్టోబర్ 2 వరకు పది రోజులు పాటు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు సంబంధించి వివరాలను తెలియజేశారు. మంగళవారం ఉదయం ఉత్సవ కావిడి తో గ్రామ తిరువీధి సేవ సాయంత్రం 6 గంటలకు ఆలయంలో విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకీలో అధిష్టింప చేసి మృత్సంగ్రహణ (పుట్టమన్ను) సేవతో గ్రామ తిరువీధి సేవ రాత్రి అశ్వ వాహనంపై ఉభయనాంచారులతో కూడిన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ అనంతరం నిత్య సేవాకాలము ప్రసాద నివేదనలు, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ గోష్టి తాత్కాలిక యాగశాలలో విశేష హోమాలు చతుస్థాన అర్చనలతో మొదటి రోజు కార్యక్రమాలు పూర్తి అవుతాయి. 24వ తేదీ బుధవారం ఉదయం బేరి పూజ పెద్ద పల్లకిలో స్వామివారి తిరువీధి సేవతో మాడవీధులలో అష్టదిక్పాలకుల ఆవాహన ఉదయం 11:30 గంటలకు ఆలయంలో ధ్వజారోహణ నిర్వహిస్తారు. రాత్రి శేష తల్ప వాహనంపై స్వామివారి తిరువీధి సేవ జరుగుతుంది. 25 వ తేదీ గురువారం నాడు ఉదయం రాజాధిరాజ వాహనము పైన రాత్రి హంస వాహనము పైన స్వామివారి తిరువీధి సేవ జరుగుతుంది. 26వ తేదీ శుక్రవారం ఉదయం సప్పరం వాహనము పైన రాత్రి పెద్ద పల్లకి వాహనం పైన స్వామి వారి తిరువీధి సేవలు జరుగుతాయి. 27వ తేదీ శనివారం ఉదయం ఆంజనేయ వాహనము పైన రాత్రి లక్క గరుడ వాహనము పైన స్వామివారి తిరువీధి సేవలు నిర్వహిస్తారు. 28వ తేదీ ఆదివారం ఉదయం సప్పరం వాహనము పైన రాత్రి రాజాధిరాజ వాహనము పైన స్వామివారి తిరిగి సేవలో జరుగుతాయి. 29వ తేదీ సోమవారం ఉదయం సాయంత్రం విశేషంగా గరుడవాహన సేవతో వసంతోత్సవ కార్యక్రమం జరుగుతుంది. 30వ తేదీ మంగళవారం రాత్రి రథోత్సవ కార్యక్రమంలో భాగంగా పుణ్యకోటి వాహనము పై స్వామివారి తిరువీధి సేవ జరుగుతుంది. ఒకటవ తేదీ బుధవారం సాయంత్రం మృగ వేట కార్యక్రమంలో భాగంగా స్వామివారిని బంధుర సరస్సు ( పుష్కరిణి) వద్దకు తీసుకుని వెళ్లి మృగ వేట కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ నిర్వహిస్తారు. రెండవ తేదీ గురువారం ఉదయం సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో అధిష్టింపజేసి గ్రామ బలి విసర్జన పూర్తి చేసిన తర్వాత సుదర్శన పెరుమాళ్ కు తాత్కాలిక యాగశాలలో మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం విహారోత్సవములు లక్ష్మీ సంవాదము కంకణ విసర్జనలు అనంతరం స్వామివారి పుష్కరిణిలో శ్రీ సుదర్శన పెరుమాళ్ వారితో చక్రవారి స్నానము (అవభృధం) అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజన సేవా కార్యక్రమం (అభిషేకం) విశేష ప్రసాద నివేదనలు నీరాజనం మంత్రపుష్పములు తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహిస్తారు. సాయంత్రం ఆలయంలో గల అష్టదిక్పాలకులకు బలి విసర్జన ధ్వజ అవరోహణ కార్యక్రమము



స్వామివారి ఆస్థాన మండపంలో ద్వాదశ తిరువారాధన, విశేష ప్రసాద నివేదనలు నీరాజన మంత్ర పుష్పములు తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహిస్తారు. అనంతరం రాత్రి పవళింప సేవ నిర్వహించడంతో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు పూర్తవుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా 24వ తేదీ రాత్రి నుండి అక్టోబర్ రెండవ తేదీ ఉదయం వరకు శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలిహరణలు నిర్వహించడం జరుగుతుంది. శరన్నవరాత్రి మహోత్సవములు సందర్భముగా పది రోజులు పాటు సాయంత్రం 6 గంటలకు గోదాదేవి అమ్మవారి ముఖమంటపంలో సన్నిధి వద్ద లక్ష్మీ సహస్ర కుంకుమ పూజలు నిర్వహించబడతాయి. స్వామివారి ఉత్సవములు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు.

# వ్యవసాయానికి ఆసరా ఇచ్చింది కూటమి ప్రభుత్వమే

● శాసనసభలో వ్యవసాయంపై చర్చ ● 2016-19 మధ్య 134 లక్షల భూసార పరీక్ష కార్డుల జారీ
● నాడు రైతు సంక్షేమాన్ని విస్మరించిన వైకాపా ● అన్ని పంటలకు మద్దతు ధర కల్పించింది మా ప్రభుత్వమే
● వ్యవసాయంపై సుదీర్ఘంగా మాట్లాడిన మంత్రి ● వైకాపా పాలనలో క్షీణించిన వ్యవసాయ అభివృద్ధి

**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం వ్యవసాయంపై చర్చ జరిగింది. గత వైకాపాలనలో వ్యవసాయ శాఖ పూర్తిగా నిర్వీర్యమైంది వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఇప్పుడు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను అభివృద్ధిని ఆయన వివరించారు.మరలా తెదేపా ప్రభుత్వంలో భూసార పరీక్షలకు అధిక ప్రాధాన్యతనిస్తూ 2024-25 నుంచి 2025-26 వరకు మొత్తం 10-35 లక్షల నమూనాలు సేకరించి 6,51,841 భూసార పరీక్ష పత్రాలు జారీ చేశామన్నారు..ప్రతి గ్రామంలో మట్టినమూనాల విశ్లేషణ కోసం జిల్లా మండల స్థాయిలో 1,404 మట్టి పరీక్ష కేంద్రాలు తాము ఏర్పాటు చేశామన్నారు. , హయాంలో సరిపడా నిధుల కేటాయింపు లేకపోవడం, ల్యాబ్లలో సిబ్బంది కొరత, సరైన పరికరాలను అందుబాటులో ఉంచకపోవటం వలన, ప్రస్తుతం కేవలం 29 మట్టి పరీక్ష కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయని 1,375 ల్యాబ్లు మూడు పాటు పనిచేయలేదు. వీటిని ప్రస్తుతం మరలా ఉపయోగంలోకి తీసుకొస్తున్నామని చెప్పారు. కారణాల వలన మట్టి నమూనాల విశ్లేషణ సక్రమంగా జరగకపోవటం వలన రైతులు సమగ్ర, శాస్త్రీయ పద్ధతుల్లో పంటల కోసం కావాల్సిన సూచనలను పొందలేకపోయారు. దీంతో ఉత్పత్తి తగ్గిపోయిందని అసెంబ్లీలో మంత్రిచెప్పారు.

**సూక్ష్మ పోషకాల సరఫరా**

తెదేపా హయాంలో 100 శాతం సబ్సిడీతో 2014 నుండి 2018 మధ్యకాలంలో 25.75 లక్షల మంది రైతులకు రూ.280.79 కోట్లు ఖర్చుచేసి 3 లక్షల మెట్రిక్ టన్నుల జింక్, బొరాక్స్, జిప్సం మొదలగు సూక్ష్మపోషకాలను పంపిణీ చేసామన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని పంట భూములు న్యూట్రియంట్ సమతౌల్యం ఏర్పడి పంట ఉత్పత్తి , ఉత్పాదకత పెరగటం ద్వారా రైతుల ఆదాయాలు పెరిగాయలు స్పష్టం చేశారు.. అదే వైసిపి హయాంలో 2019-2024 మధ్య కాలంలో కేవలం ఒక్క 2019-20 సంవత్సరంలో మాత్రమే రూ.31.35 కోట్లు సబ్సిడీ వ్యయంతో 31,859 టన్నుల సూక్ష్మపోషకాలు 1.47 లక్షల మంది రైతులకు మాత్రమే అందజేశారన్నారు అదికూడా రాయితీని 100% నుండి 70%కి తగ్గించి పంపిణీ చేసారని మంత్రి అసెంబ్లీలో విమర్శించారు.

మరలా కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 2025-26 రబీ సీజన్ కోసం సబ్సిడీపై సూక్ష్మపోషకాల సరఫరాకు రూపాయలు 25 కోట్లు బడ్జెట్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమకూర్చినట్లు వెల్లడించారు.

**యూరియా సమస్య లేదు**

ఈ ఏడాది 1.23 లక్షల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం, వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. జూలై, ఆగష్టు నెలల్లో అంతర్జాతీయ కారణాల వలన దిగుమతి కావాల్సిన 1,39,000 మెట్రిక్ టన్నులు ఇంపోర్టెడ్ యూరియా మనకి రావలసి యుండగా కేవలం 46,000 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే రావడం, అధిక వర్షాల కారణంగా వేసిన పంట ముంపుకు గురై, మరలా రెండవ సారి నాట్లు వేయటం వలన, నెల్లూరు , రాయలసీమ జిల్లాలో 76వేల హెక్టార్లలో వరి పంట గతం కంటే పెరగటం వలన యూరియా పై గత సంవత్సరాలకంటే అధిక డిమాండ్ ఏర్పడింది. దీనికి తగ్గట్టుగానే వ్యవసాయ శాఖ పూర్తి స్థాయి ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ, పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో వచ్చిన యూరియా కొరత పై ఆంధ్రాలో భ్రమలు కల్పించారన్నారు.దీంతో రైతులలో భయాందోళనలు కలిగి, రైతులు అభద్రతా భావానికి గురై, యూరియా దొరకదేమో అనే భయంతో మూడు విడతలలో కొనాల్సిన యూరియాను ఒక్కేసారి కొనుగోలు చేయటానికి ప్రయత్నించారన్నారు దీనివల్ల10రోజుల పాటు యూరియాపై అధిక డిమాండ్ ఏర్పడింది. ఇప్పుడు సి.ఎం. చంద్రబాబు నాయుడు తీసుకున్న శ్రద్ధ వల్ల యూరియా సమస్యను అధిగమించామన్నారు.

**అసలు వాస్తవం ఏంటంటే..**

2025 ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచాం.. ఇప్పటికే 6.90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా సరఫరా చేసినట్టు చెప్పారు. ఇంకా 97వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ, ఆర్.ఎస్.కే. లు మరియు డీలర్ ల ద్వారా అమ్మకానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కృషితో కేంద్ర ప్రభుత్వం మరలా 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించిందన్నారు. గత 10 రోజులలో లక్ష మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరుకుంది. మరొక 15 రోజులలో 1,10,000 యూరియా రాష్ట్రానికి చేరుకుంటుంది. దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ మంత్రి చెప్పారు. సమస్య సర్దుమణిగి యూరియా కొరత పూర్తిగా తీరిపోతుంది. రాబోయే రభీ కాలానికి అవసరమైన 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కూడా ముందస్తుగానే కేంద్రం ఇప్పటికే కేటాయించింది అన్నారు..2023-2024 లో వైసిపి హయాములో ఖరీఫ్ సీజన్లో 6.23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని సరఫరా చేయగా, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 2024-2025 ఖరీఫ్ సీజన్లో 6.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని సరఫరా చేసామన్నారు.. అదేవిధముగా 2025-2026 ఖరీఫ్ సీజన్లో ఇంకా 10 రోజులు మిగిలి యుండగానే 6.9లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాచేసాము. మిగిలిన 10 రోజులలో మరొక 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పారు. దీనితో మొత్తము 7.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు అవుతూ ఉందన్నారు.గత వైసిపి ప్రభుత్వం 50% ప్రయివేటు డీలర్లు, 50% ప్రభుత్వ సంస్థల ద్వారా యూరియా అమ్మగా, ప్రభుత్వానికి రవాణా ఖర్చులు పెరిగినప్పటికీ, కూటమి ప్రభుత్వం, రైతు శ్రేయస్సు కోసం 70% ప్రభుత్వం ద్వారా , 30% ప్రయివేటు డీలర్ల ద్వారా యూరియా అమ్మకాలు చేపట్టినట్టు మంత్రి స్పష్టం చేశారు.

**ఆర్ ఎస్ కె సేవలు మరింత మెరుగు**

గత ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరంలో సరాసరి ఆర్ ఎస్ కె ల ద్వారా 255 కోట్ల విలువ చేసే యూరియ అమ్మకాలు జరపగా, కూటమి ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు రూ. 292కోట్ల విలువ చేసే యూరియాను రైతులకు సరఫరా చేశామని వెల్లడించారు.ప్రస్తుతం 2025-26లో ఆర్ ఎస్ కె.ల ద్వారా 70% యూరియాని పంపిణీ చేశామని చెప్పారు

**రైతు లకు భరోసా**

గత ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద అర్హత కలిగిన భూ యజమాని కుటుంబాలకు రూ.13,500/-లు రాష్ట్రం ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రకటించి, కేవలం రూ.7500/-మాత్రమే అందించింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.6,000/-తో కలిపి రూ. 13,500/-లను తామే ఇచ్చినట్లుగా ప్రకటించుకున్నారని మంత్రి విమర్శించారు.అన్నదాత సుఖీభవ పీ.యం కిసాన్ పథకం క్రింద రైతులకు నగదు చెల్లించినట్లు చెప్పారు.ప్రభుత్వం "సూపర్ సిక్స్ కార్యక్రమం కింద "అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం" ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000/- ఆర్థిక సహాయం ప్రకటించింది. అర్హత కలిగిన వెబ్ ల్యాండ్ లో ఉన్న భూ యజమానులు , అటవీ భూమి సాగుదారులకు మూడు విడతలలో రూ.20,000/-(రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.14,000/- %ఽ +ూ×% నుండి పీ యం కిసాన్ ద్వారా రూ.6000/-) ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలోని అర్హులైన భూమిలేని సాగుదారులందరికీ, కేంద్ర ప్రభుత్వంతో సంబందం లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ%శీ% తన బడ్జెట్ కేటాయింపు నుండి సంవత్సరానికి మొత్తం రూ.20,000/-ల ఆర్థిక సహాయం రెండు విడతలలో అందిస్తామన్నారు. ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం అన్నదాత సుఖీభవ- పీ యం కిసాన్" పథకం అమలుకు రాష్ట్ర బడ్జెట్ లో రూ.6300 కోట్లు కేటాయించినట్టు చెప్పారు.2025-26లో, మొదటి విడత లబ్ది మొత్తం రూ.3174.43 కోట్లు (రాష్ట్ర మొత్తం: రూ.2342.92కోట్లుబీ కేంద్ర ప్రభుత్వం మొత్తం: రూ.831.51 కోట్లు) 02.08.2025న 46.86 లక్షల భూయజమానులు, అటవీ భూమి సాగుదారు రైతు కుటుంబాలకు విడుదల చేయడం జరిగింది. అర్హత కలిగి ఉండి వేరు వేరు కారణాల వలన మిగిలి పోయిన లబ్దిదారులకు పథకం వర్తి%శీ%పు చేయటానికి గ్రీవెన్స్ పోర్టల్ ను అందుబాటులో ఉంచడం జరిగింది.మూడు లక్షల కౌలు దారులకు 10 వేలు చొప్పున 300 కోట్లు రెండవ విడత లో చెల్లిస్తాము. దీనితో మొత్తం లబ్దిదారులు 49.86 లక్షలకు చేరుకుంటారు. రెండవ విడతలో రూ.2,643.00 కోట్ల మొత్తం అవుతుందన్నారు.

పంట రుణాలపై వడ్డీ రాయితీ

తెదేపా హయాంలో రైతులకు ఒక లక్ష లోపు పంట రుణాలకు సున్నా వడ్డీ తో , 1 లక్ష నుండి 3 లక్ష లోపు తీసుకున్న పంట రుణాలకు పావలా వడ్డీతో రుణాలు అందించారు.. ప్రభుత్వమే వడ్డీని బ్యాంకులకు నేరుగా చెల్లించగా, రైతు రుణ మొత్తాన్ని చెల్లిస్తే సరిపోయేది. ఈ కాలంలో, 40.61 లక్షల మంది రైతులకు రూ.685.46 కోట్ల వడ్డీ రాయితీని అందజేసి ప్రయోజనం చేకూరిందని మంత్రి వెల్లడించారు.వైసిపి హయాంలో 2019-20 నుండి 2023-24 ఒక లక్ష లోపు పంట రుణాలకు మాత్రమే వడ్డీ లేని ఋణం అందించారు. పైగా, అసలు , వడ్డీని రైతులే ముందుగా చెల్లిస్తే ఇ క్రాప్ డేటా ప్రకారం వడ్డీని రైతుకు తదుపరి ఇచ్చేవారు. దీని వలన రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారని ఆయన విమర్శించారు.ఖరీఫ్-2022 సున్నా వడ్డి పంట రుణాలకు సంబందించి 6.30 లక్షలమంది రైతులకు ఇవ్వవలసిన బకాయిలు రూ.131.68 కోట్లు వడ్డీ రాయితీ విడుదల చేయలేదన్నారు .

**రైతులకుప్రత్యేక సాయం**

2023 ఏప్రిల్, మే నెలల్లో వైసిపి హయంలో అధిక వర్షాల వలన జరిగిన నష్టానికి మొక్క జొన్న, జొన్నకి ఇవ్వాల్సిన ఇన్ పుట్ సబ్సిడీ బకాయిలు రూ.5 కోట్లను విడుదల చేయలేదన్నారు వ్యవసాయ శాఖలో ఇన్ పుట్ సబ్సిడీ నష్టపరిహారాన్ని వరి పంటకు రూ.17,000/- నుండి రూ 25,000/-కు పెంచాం. జూన్ 2024 నుండి 2025 నేటివరకు పంట నష్ట పోయిన 2లక్షల రైతులకు రూ 310కోట్లు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది.గత వైసిపి ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయి ఆత్మ హత్యలు చేసుకున్న 81 రైతుల యొక్క కుటుంబాలకు చెల్లించకుండా ఎగవేసిన 5.67కోట్ల నష్ట పరిహారాన్ని తమ కూటమి ప్రభుత్వం చెల్లించింది.ఆత్మహత్యలు చేసుకున్న 150 రైతుల కుటుంబాలకు రూ.10కోట్ల 50 లక్షల నష్ట పరిహారం చెల్లించేందుకు గాను బిల్లులు సబ్మిట్ చేసినట్లు చెప్పారు. ఈ 150 మందిలో, 82 మంది వైసిపి. ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలు చేసుకొని, నష్ట పరిహారం కోసం ఎదురు చూస్తున్నవారే.ఉద్యానవన శాఖలో 2024-25 , 2025 నుండి నేటి వరకు ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు కోల్పోయిన వారికి 50 కోట్లు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది.2023 ఖరీఫ్, రభీ సీజన్లలో వచ్చిన కరువు పరిస్థితుల వలన, డిసెంబర్ 2023లో మిచాంగ్ తుఫాను వలన, నష్టపోయిన 1,21,590మంది రైతులకు చెల్లించాల్సిన 147కోట్ల ఇన్ పుట్ సబ్సిడీని వైసిపిప్రభుత్వం ఎగవేయగా, సదరు నష్ట పరిహారాన్ని చెల్లించేందుకు గాను మా కూటమి ప్రభుత్వం బిల్లులు సబ్మిటీ చేసినట్లు చెప్పారు.

**పంటల బీమాపై చర్యలు**

2014 - 2019 మధ్య పంటల బీమా పథకం 2014 నుండి 2016 మధ్యలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ వ్యవసాయ బీమా పథకాలను ఖరీఫ్-2016 నుండి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫ్లాగ్ షిప్ పథకం అయిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ని అమలు చేసింది. దీనితో పాటు పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం అమలు చేయబడింది.సకాలంలో సబ్సిడీ ప్రీమియం చెల్లింపులు, క్లెయిమ్లు విడుదలతో రైతులకు ప్రయోజనం చేకూరింది. ఖరీఫ్ 2018 వరకు ఉన్న అన్ని క్లెయిమ్లు మే 2019 కంటే ముందే చెల్లించబడ్డాయి.క్రమబద్ధీకరించబడిన ప్రక్రియలు, సమర్థవంతమైన వాటాదారుల సమన్వయం ద్వారా సకాలంలో క్లెయిమ్లు లు పరిష్కరించామన్నారు..

2019 తర్వాత పరిణామాలు

ఖరీఫ్ 2019 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం స్వంతంగా బీమా సంస్థను ఏర్పాటు చేసి పంటల బీమా పథకం అమలు చేయాలనే ప్రయత్నం చేసినా, అది పూర్తిగా విఫలమైంది. రబీ 2018-19 తర్వాత రైతులకు ఏ రబీ సీజన్లోనూ కూడా ఎలాంటి బీమా పరిహారం చెల్లించలేదని మంత్రి విమర్శించారు..ఆ తరువాత ఉచిత పంటల బీమా పథకాన్ని నామమాత్రంగా ప్రకటించి ఖరీఫ్ 2020, ఖరీఫ్ 2021 సీజన్లలో మాత్రమే అమలు చేసి, సంబంధించిన బీమా పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించింది.ఆపై కేంద్ర ప్రభుత్వ ప్రీమియం సబ్సిడీని పొందేందుకు సంయుక్తంగా ఉచిత బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించి, రైతు ప్రీమియం , రాష్ట్ర సబ్సిడీ రెండింటినీ ప్రభుత్వం తానే బీమా కంపెనీలకు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీని ఖరీఫ్ 2022 తర్వాత గాలికి వదిలివేసి ప్రీమియం సబ్సిడీ చెల్లింపులో ప్రభుత్వం తీవ్రమైన ఆలస్యం చేసింది. ఈ నిర్లక్ష్యం కారణంగా రబీ 2022- 23 నుండి రైతులకు బీమా పరిహారం సరైన సమయానికి చెల్లించలేక, రైతులు తీవ్రంగా నష్టపోయారు.మే 2019 తర్వాత వచ్చిన రబీ 2018-19 క్లెయిమ్లు ఒక సంవత్సరం తర్వాత అంటే జూన్ 2019 బదులు జూన్ 2020లో పరిష్కరించారు.రబీ 2022-23 నుండి సబ్సిడీని బీమా కంపెనీలకు ఇంకా చెల్లించలేదన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ

2014-2019 సంవత్సర కాలంలో తెదేపా హయాంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యక్తిగతంగా 50% సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను ట్రాక్టర్లను సరఫరా చేసింది. మొత్తం మీద, 3.24 లక్షల మంది రైతులకు రూ. 987.71 కోట్లు సబ్సిడీపై వ్యయంతో వ్యవసాయ పనిముట్ల పంపిణీ జరిగిందని చెప్పారు..గత వైకాపా హయాంలో 2019-24 మధ్యలో వ్యక్తిగత రైతులకు వ్యవసాయ పనిముట్లను గానీ లేదా ట్రాక్టర్లను గానీ పంపిణీ చెయ్యలేదు. కస్టమ్ హైరింగ్ కేంద్రాల)ల పేరుతో 367.38 కోట్లు సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలును వైసిపి నాయకులకు ఇచ్చారని విమర్శించారు. అద్దె ప్రాతిపదికన ఈ యంత్రాలను రైతులకు ఇవ్వాల్సి ఉండగా, ఏ ఒక్క రైతుకీ అద్దె ప్రాతిపదికన యంత్రాలను ఇచ్చిన రుజువులు మచ్చుకైనా లేవు. ఇచ్చివుంటే, ఏ ఏ %జంజ% సెంటర్ల నుండి ఏ ఏ రైతులకు, ఏ ఏ యంత్ర పరికరాలు అద్దె ప్రాతిపదిక ఇచ్చారో, ఎంత ఆదాయం సిహెచ్సి కి లభించిందో లెక్కలు చెప్పగలరా? నిజానికి ఇప్పుటికీ ఆ వ్యవసాయ యంత్రాలు వైసీపీ నాయకుల ఇండ్లలో ఉన్నాయి. అంటే, మీ హయాంలో 367 కోట్ల సబ్సిడీ పై సిహెచ్సి లకు ఇచ్చిన వ్యవసాయ యంత్రాలను దుర్వినియోగం చేసినట్టే కదా? అని మంత్రి ప్రశ్నించారు.2024-25లో, శాఖ రూ.60.55 కోట్ల విలువైన వ్యవసాయ యంత్రాలు పరికరాలను 50% సబ్సిడీతో వ్యక్తిగత%శీ%గా 25187 మంది రైతులకు సరఫరా చేసామన్నారు.. అలాగే, ఆర్క వి వై %-% డి పి ఆర్ పథకం కింద 826 కిసాన్ డ్రోన్ లను అందించాము. 2025-26లో 38,000 రైతులకు 50% సబ్సిడీపై రూ.136.62 కోట్ల సబ్సిడీతో వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లను అంది%శీ%చే ప్రక్రియ ప్రారంభించండి.కింద 1000 కిసాన్ డ్రోన్లను ఎఫ్ పి ఓ లులు ఎస్ హెచ్ జి లకు 80% సబ్సిడీ తో 80 కోట్ల ఖర్చుతో అంది%శీ%చే ప్రక్రియ ప్రారంభించామన్నారు..వ్యవసాయ/వ్యవసాయ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు 50% సబ్సిడీతో 75 కిసాన్ డ్రోన్ లను రూ.3.75 కోట్ల వ్యయంతో అందించేందుకు నిర్ణయించామన్నారు. 19.68 కోట్ల తో ఖరీదైన యంత్రాలను 164 సిహెచ్సి లకు అంది%శీ%చే ప్రక్రియ ప్రారంభించినట్టు చెప్పారు వ్యవసాయ యాంత్రీకరణ యూనిట్లను 240 కోట్లతో అంది%శీ%చే ప్రక్రియ కూడా ప్రారంభమైందన్నారు..

**కేంద్ర ప్రాయోజిత పథకాలు- బడ్జెట్ సమస్యలు**

వ్యవసాయ పథకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులను అందిస్తామన్నారు 2014-19 తెదేపా హయాంలో కేంద్ర ప్రభుత్వ వాటాకి రాష్ట ప్రభుత్వ వాటాని వెంటనే విడుదల చేసి వినియోగించుకోవటమే కాకుండా, అదనపు కేంద్ర నిధులను కూడా పొందటం జరిగేదన్నారు..వ్యవసాయ శాఖలో 2022-23 సంవత్సరంలో రూ.300 కోట్లకు గాను కేవలం రూ.100 కోట్లు మాత్రమే వాడుకోగా, 2023-24లో 322 కోట్లకు గానురూ. 121 కోట్లను మాత్రమే వాడారు.ఉద్యాన శాఖలో 40% రాష్ట్ర నిధులను ఇవ్వకపోవటం వలన, కేంద్ర 60% నిధులు కూడా వినియోగించలేకపోయింది. 2023- 24లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 260 కోట్లను, రాష్ట్ర ప్రభుత్వ వాటాను కలిపి ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు అందించారు.వ్యవసాయ పంటలకు మద్దతు ధర అమలు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసినట్లు మంచి చెప్పారు.కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముడవుతున్న వ్యవసాయ పంటలకు వెంటనే మార్కెట్ జోక్యాన్ని అందించడానికి 2025-26 సంవత్సరానికి ప్రభుత్వం రూ.300 కోట్లు బడ్జెట్ లో మంజూరు చేసింది. అయినప్పటికీ అవసరాన్ని బట్టి రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఈ బడ్జెట్ ను ఇంకా పెంచుకుంటూ పోతాం. అన్నారు. ఇప్పటికే సుమారుగా రూ.800 కోట్ల వరకు మద్దతు ధరల కోసం ఖర్చు పెట్టాం.

పోగాకు - రూ.271 కోట్లు
మామిడి 261 కోట్లు
ఉల్లి రూ. 125 కోట్లు
కోకో - రూ14 కోట్లు
టొమాటో రూ
12 కోట్లు కేటాయించినట్లు చెప్పారు

తమ ప్రభుత్వం సాంప్రదాయ పంటలతో పాటుగా వాణిజ్య పంటల ధరలు కూడా పడిపోయినప్పుడు, రైతులకు అండదండగా నిలిచి వారిని ఆదుకుంది. బర్లీ పొగాకు ధర పడిపోతేరూ. 271 కోట్లు వెచ్చించిరూ. 20 వేల మిలియన్ కిలోలు కొనుగోలు చేయుటకు నిర్ణయించి, ఇప్పటికే 16,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసాము. ఇంకా మిగిలిన 4000 మిలియన్ కిలోలే కాకుండా అదనంగా వున్నా వాటిని కూడా కొంటాం. ఇంకో 60వేల మిలియన్ కిలోలను ప్రయివేటు వర్తకుల ద్వారా కొనుగోలు చేసినట్లు చెప్పారు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి ధరలు పతనమైతే తోతాపూరి మామిడి రైతులకు 260 కోట్లతో ఉపశమనం కలిగిస్తూ ప్రతి కిలోకి అదనంగా నాలుగు రూపాయలు చొప్పున చెల్లించినట్లు చెప్పారు.ఏర్పాట్లు చేయడం మనందరికీ తెలిసిన విషయమే.2025-2026 సంవత్సరంలో ప్రస్తుతం కర్నూలు ఉల్లి ధరలు తగ్గినందున, గౌరవ ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల ప్రకారం తేదీ:26.08.2025 నుండి ఉల్లిని క్వింటాకు రూ.1200/-చొప్పున మార్కెటింగ్ మరియు మార్ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్లో కొనుగోలు ప్రారంభించినట్లు చెప్పారు.

# మరో రెండు రోజులు భారీ వర్షాలు...



ఏపీ స్టేట్ బ్యూరో : వందంటే వర్షం.. కురుస్తోంది.. కుండతో పోసినట్టు.. ఆకాశానికే చిల్లు పడిందా.. మేఘాలు పగిలి ఒకేసారి పడిపోయాయా అనే విధంగా వర్షాలు పడుతున్నాయి. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. అత్యధికంగా యాదాద్రి జిల్లా ఆత్మకూరులో 13 సెంటీమీటర్ల వాన కురిసింది. జనగామ జిల్లా దేవరుప్పలలో 12 సెం.మీ వర్షపాతం రికార్డయింది. మెదక్ జిల్లా అల్లాదుర్గ్లో 10 సెం.మీ వాన కొట్టింది. మేడ్చల్ జిల్లా కీసరలో 10 సెం.మీ, మహబూబాబాద్ జిల్లా వడ్డేకొత్తపల్లిలో 9.5 సెం.మీ రికార్డయింది. వరంగల్ జిల్లా కల్లెడలో 9.5 సెం.మీ, జనగామ జిల్లా కొడకండ్లలో 9 సెం.మీ, ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో 8 సెం.మీ వర్షపాతం నమోదైంది. రంగారెడ్డి జిల్లా నాదర్గుల్లో 10 సెం.మీ వర్షం పడింది. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్లో 9 సెం.మీ మేడ్చల్ జిల్లా కాప్రాలో 7 సెం.మీ, ఉప్పల్లో 6 సెం.మీ, మల్కాజ్గిరిలో 5 సెం.మీ వాన పడింది. మౌలాలిలో 4.5, అల్వాల్లో 4 సెం.మీ వర్షపాతం నమోదైంది.కొమురంభీం జిల్లాలోనూ వరద బీభత్సం సృష్టించింది. తిర్యాణి మండలం ఉల్లి పిట్ట గ్రామంలో లెవెల్ వంతెన పైనుంచి ఉధృతంగా వరద నీరు ప్రవహిస్తుండటంతో ఉల్లిపిట్ట, డోర్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటుకు మహిళ మృతిచెందింది. పెండల్వాడ గ్రామంలో ఉరుములు మెరుపులతో వర్షం పడింది. ఆ సమయంలో పడింది. వ్యవసాయ పనుల్లో ఉన్న నిర్మల అనే మహిళపై అక్కడికక్కడే మృతి చెందింది. ఇవాళ కూడా అన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. కాగా, పగలంతా ఎండ.. సాయంత్రం అయ్యిందంటే చాలు.. డ్యూటీ ఎక్కినట్లుగా వరుణదేవుడు విజృంభిస్తున్నాడు.. వర్షాలు పడే సమయంలో.. అవసరం అయితే తప్ప బయటకు రావొద్దు అని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.ద్రోణి ప్రభావంతో ఇవాళ, రేపు ఏపీ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్లూరి సీతారామరాజు, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణకేంద్రం తెలిపింది. ఆదివారం పల్నాడు జిల్లాలో భారీ వర్షం కురిసింది. నరసరావుపేట రోడ్డుపై వర్షపు నీరు ఆగింది. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. నాగన్నకుంట జలదిగ్బంధంలో చిక్కుంది. వరద పెరుగుతుండటంతో.. నరసరావుపేట ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనకాపల్లి జిల్లా యలమంచిలిలో భారీ వర్షం కురిసింది. వర్షానికి చెట్లు నేలకొరిగాయి. రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్లను మున్సిపాలిటీ అధికారులు తొలగిస్తున్నారు.

# బాలా త్రిపుర సుందరి దేవిని దర్శించుకున్న
## మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రులలో మొదటి రోజైన సోమవారం బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, సుజనా చౌదరి తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... అమ్మవారి దర్శనం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అరాచక శక్తుల నుంచి కాపాడాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ దసరా నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఉపరాష్ట్రపతికి వేద పండితులు ఆశీర్వచనం అందించగా, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ మాజీ రాష్ట్రపతికి, ఎమ్మెల్యేలకు అమ్మ వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# విజయవాడ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న
## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్
## పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ ఇంద్రకీలాద్రిపై అంగరంగ వైభవంగా సాగుతున్న దసరా మహోత్సవాలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. శరన్నవరాత్రుల్లో మొదటి రోజైన సోమవారం బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ దర్శించుకున్నారు. వారికి వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్, ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు. పవన్ కళ్యాణ్ రాకతో ఆలయం సందడి చోటుచేసుకుంది.

# అమరావతిలో మారుతీ సుజికి యూనిట్

● 2030 తరువాత ప్రారంభించే యోచన ● ఏపిలో మారుతీ అమ్మకాలు బాగున్నాయి ● మరిన్ని ఔట్ లెట్స్ ప్రారంభం
● సుజుకి మేనేజింగ్ డైరెక్టర్ , సీఈవో హిసాషి టకేచి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిలో 2030 తరువాత మారుతి సుజుకి కి సంబంధించిన యూనిట్ ను ప్రారంభించే యోచనలో ఉన్నామని ఆ సంస్థ డైరెక్టర్ మరియు సీఈవో హిసాషి టకేచి తెలిపారు. భారత్ లోని రెండు రాష్ట్రాల్లో ఉత్పాదక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆ తరువాత ఏపీలో ప్రారంభిస్తామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ మారుతి సుజుకి ఎక్స్పీన్షన్' ఈ ఫర్ మీ' విజన్తో ఈవీ స్ట్రాటజీ మరియు ప్లానింగ్, మారుతిలో కొత్తగా విడుదల కాబోతున్న కార్లు మరియు ఈవీ లైనప్ అలాగే కొత్త జీ.ఎస్.టీ ఇంప్లిమెంటేషన్, మారుతి తరపున కస్టమర్లకు అందిస్తున్న కొత్త ఆఫర్లు వాటి వల్ల కార్ల ధరలు తగ్గుతున్న తరుణంలో విజయవాడలోని ఎంజీ రోడ్డు కానూరు పట్టణంలోని ప్రముఖ మారుతి సుజుకి డీలర్ సంతోష్ మారుతి షోరూమ్లో, మారుతి సుజుకి తరపున కంపనీ ప్రతినిధులు గ్రాండ్ ఈవెంట్ ని నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మారుతి సుజుకి మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈవో హిసాషి టకేచి, మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్ట్ బెనర్జీ, మారుతి సుజుకి ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సుయోషి టకేషిత, మారుతి సుజుకి సర్వీస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామ్ సురేష్ ఆకెళ్ళ, మారుతి సుజుకి సర్వీస్ ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ శిరాషి టకహిరో పాల్గొని ఈవెంట్ను గ్రాండ్ సక్సెస్ చేశారు.ఈ సందర్భంగా మారుతి సుజుకి మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ హిసాషి టకేచి మీడియాతో మాట్లాడుతూ కొత్త జీ.ఎస్.టీ 2.0 ఇంప్లిమెంటేషన్ వల్ల కార్ల ధరలు తగ్గటం, వీటితోపాటు మారుతి కార్లు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఎంపిక చేసుకున్న కార్లపై కంపనీ నుంచి దాదాపు 1.29 లక్షల వరకు ధరలు తగ్గటంతో ఇప్పుడు కస్టమర్లకి అందుబాటు ధరలో కొత్త మారుతి కార్లు కొనే అవకాశం దక్కిందని తెలిపారు.రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ మారుతి నుంచి మరిన్ని ఔట్లెట్స్ అందుబాటులోకి వస్తాయని, సేల్స్ తోపాటు ఆఫ్టర్ సర్వీస్కి కూడా అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో మారుతి కార్లకు డిమాండ్ బాగా ఉందని, రానున్న రోజుల్లో మారుతి కార్ల సేల్స్ మరింతగా పెరిగే అవకాశం ఉందని కంపనీ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంతోష్ మారుతి మేనేజర్లు, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.



# జ్ఞానం మరియు దృఢ సంకల్పానికి దేవత

# బ్రహ్మచారిణి దుర్గ



**నవదుర్గ ల్లో రెండో అవతారమైన బ్రహ్మచారిణీ దుర్గాదేవిని నవరాత్రుల్లో రెండోరోజైన ఆశ్వీయుజ శుక్ల విదియ నాడు పూజిస్తారు. 'బ్రహ్మచారిణి' యన గా తపమాచరించు తల్లి. బ్రహ్మము నందు చరించునది. తెల్లని చీర దాల్చి, కుడి చేతిలో జప మాల, కమండలం, ఎడమ చేతిలో కలశం ధరించి ఉంటుంది బ్రహ్మచారిణీ దేవి.**

**పాలక గ్ర హం: అన్ని అదృష్టాలను అందించే కుజ (మంగళుడు) గ్రహం. బ్రహ్మచారిణి దేవి చేత పాలించబడుతుంది.**

**బ్రహ్మచారిణి దేవిని ఆరాధన చేయుట వలన జాతకం లో కుజ గ్రహానికి సంబంధించిన ఇబ్బందులు భూసంబంధ, రుణములు, అనారో గ్య ములు మొదలైనవి అధిగమించ గలరు.**

**:బ్రహ్మచారిణి ధ్యాన శ్లోకం:**
**దేవీ బ్రహ్మచారిణీ**
**దధానా కరపద్మాభ్యామక్షమాలా కమండలూ ।**
**దేవీ ప్రసీదతు మయి బ్రహ్మచారిణ్యనుత్తమా ॥**

**బ్రహ్మచారిణి ఇష్టమైన పువ్వు: మల్లెపూలు**
**బ్రహ్మచారిణి మంత్రం: దేవ్యై బ్రహ్మచారిణ్యై నమః ।**

బ్రహ్మచారిణీ అనే పదం సంస్కృత భాష నుండి వచ్చింది :బ్రహ్మ, అంటే అన్నీ తెలిసిన, తానే జగత్తుగా కలిగిన, స్వయంగా దైవం, జ్ఞానం కలిగిన అనే అర్థం వస్తుంది. చారిణి, అంటే చర్య కదలడానికి స్త్రీ రూపం. కదలడం, ఒక పనిలో నిమగ్నమవడం, ఒక దానిని అనుసరించడం వంటి అర్థాలు వస్తాయి. మొత్తంగా బ్రహ్మచారిణీ అంటే బ్రహ్మచర్యంలో ఉన్నది అని అర్థం. ముఖ్యంగా వేదాధ్యయనం చేసే వివాహం కాని విద్యార్థిని. అలాగే పరమేశ్వరుని పతిగా బడయుటకు తీవ్రమైన తపమొనర్చి ఉమ యని ప్రసిద్ధి వహించెను. నారదుని ఉపదేశానుసారం ఘోరమైన తపస్సు చేసి విజయం సాధించింది. ఈమెకు 'ఉమా' 'అపర్ణ' అనే పేర్లున్నాయి.

ఈ దేవి స్వరూపము జ్యోతిర్మయము. మిక్కిలి శుభంకరము. భక్తులకును, సిద్ధులకును అనంత ఫలప్రథము. బ్రహ్మచారిణీదేవి కృప వలన ఉపాసకులకు నిశ్చలమగు దీక్ష, సర్వత్ర సిద్ధి, విజయము ప్రాప్తించును. పార్వతీ దేవి యొక్క మరొక రూపమైన బ్రహ్మచారిణి, స్వాధిష్ఠాన చక్రంతో అనుసంధా నించబడినది. ఆమె స్వచ్ఛత, భక్తి మరియు పరివర్తన శక్తిని కలిగి ఉ ంటుంది. ఈ చక్రం భావోద్వేగాలు, సృజనాత్మకత మరియు లైంగికతను నియంత్రిస్తుంది మరియు బ్రహ్మచారిణి శక్తి ఈ శక్తులను శుద్ధి చేయడానికి మరియు నిర్మాణాత్మకంగా ప్రసారం చేయడానికి సహాయపడుతుంది.

**పురాణకథ:**

పార్వతీదేవి శివుణ్ణి వివాహం చేసుకోవాలని కోరుకుంది. ఆమె తల్లిదండ్రులైన మేనకా, హిమ వంతులు అది దుర్ఘటమైన కోరిక అనిచెప్పినా, ఆమె పట్టుదలతో శివుని కోసం ఐదువేల సంవత్సరాలు తపస్సు చేసింది. తారకాసురుడనే రాక్షసుడు శివ సంతానం చేతిలో తప్ప చనిపోకుండా వరం పొందాడు. సతీదేవి వియోగంలో ఉన్న శివుడు తిరిగి వివాహం చేసుకోడనీ, ఆయనకు సంతానం కలిగే అవకాశంలేదు అని, ఆ రాక్షసుడు అలా వరం కోరుకున్నాడు. కానీ భవానీ పార్వతీ దేవిగా జన్మెత్తి, శివుని కోసం తపస్సు చేస్తోందని ముందే తెలిసిన దేవతలు పార్వతీదేవిపై శివుడికి ప్రేమ కలిగేలా చేయమని మన్మధుణ్ణి కోరతారు.

శివునిపై పూలబాణం వేసిన మన్మధుణ్ణి దగ్ధం చేస్తాడు శివుడు. నిరాశ చెందని పార్వతి శివునిలాగానే ఉండేందుకు బ్రహ్మచారిణి అయి, తపస్సు చేస్తూ ఉంటుంది. అలా బ్రహ్మచారిణీ అవతారంలో ఘోరతపస్సు చేస్తుంది అమ్మవారు. ఈ విధంగా సన్యాసిని అయి తిరుగుతూ, తనకు సేవ చేస్తున్న పార్వతి పట్ల అనురాగం పెంచుకుంటాడు శివుడు. కానీ సతీదేవి తప్ప ఇంకెవరూ తన భార్యా కాలేరని భావించి శివుడు, తన గురించి తానే పార్వతీదేవికి తప్పుగా చెప్తాడు. తాను దొంగ సన్యాసిని అంటూ స్వనింద చేసుకుంటాడు. కానీ పార్వతీ దేవి అ మాటలను నమ్మకుండా తన తపస్సు తీవ్రతరం చేస్తుంది. చివరికి శివుని పట్టుదలపై పార్వతి ప్రేమే గెలవడంతో ఆమెను వివాహం చేసుకోవడానికి అంగీకరిస్తాడు.

**బ్రహ్మచారిణి దేవి ఆలయములు ...**

వారణాసిలో బ్రహ్మచారిణి దేవాలయం (దేశంలో ఇక్కడ మాత్రమే) ఉంది. హిందువుల ప్రముఖ పుణ్య క్షేత్ర మైన వారణాసిలోని దుర్గాఘాట్ దగ్గరే ఈ బ్రహ్మచారిణి దేవాలయం ఉంది. హిందూ పురాణాలను అనుసరించి బ్రహ్మచారిణీ పూజకు అత్యంత మహత్మ్యం ఉంది. ముఖ్యంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ బ్రహ్మచారిణిని పూజించడం వల్ల అన్ని రకాల కోరికలు నెవరవేరుతాయి. ముఖ్యంగా సంతానం లేనివారికి వారి కోరిక తీరుతుందని చెబుతారు. ఇంతటి మహిమాన్వితమైన దేవతకు దేశంలో కేవలం ఒకే ఒక చోట దేవాలయం ఉంది.

ఈ ప్రాంతం హిందూ ధార్మిక కార్యక్రమాలకు ప్రముఖ నిలయం. హిందూ ధర్మం ప్రకారం ధార్మికంగా ముఖ్యమైన రోజుల్లో ఇక్కడ ప్రత్యేక పూజలు జరుగుతుంటాయి. పార్వతీ దేవి పరమేశ్వరుడిని భర్తగా పొందడం కోసం కఠోర తపస్సు చేస్తుంటుంది. అందులో భాగంగా మొదట కేవలం పళ్లు మాత్రమే తింటూ ఉంటుంది. అటు పై వాటిని కూడా వదిలి కేవలం నీటిని మాత్రం తాగి తపస్సు కొనసాగిస్తుంటుంది. ఆ రూపమే బ్రహ్మచారిణి అని పిలుస్తారు.

దుర్గాదేవిని ఈ బ్రహ్మచారిణి రూపంలో పూజించేవారికి సాక్షాత్తు పరమేశ్వరీ మాత ఆశీర్వాదం దొరుకుతుంది. రోజు తెల్లవారుజాము నుంచే ఇక్కడ భక్తులు కిలోమీటర్లమేర నిలుచొని ఉంటారు. ఆ సమయంలో భక్తులు అమ్మవారికి కొబ్బరినీరును నైవేద్యంగా సమర్పిస్తుంటారు. పూల దండలతో పాటు తెల్లని వస్త్రాలను కూడా కానుకగా అందజేస్తుంటారు, ముఖ్యంగా కీర్తి అనేక రెట్లు పెరుగుతుంది. అందుకే ఇక్కడ అమ్మవారి దర్శనం చేసుకోవడానికి కాశి నుంచి మాత్రమే కాకుండా దేశంలోని చాలా ప్రదేశాల నుంచి చాలా మంది ఇక్కడికి వస్తుంటారు. ముఖ్యంగా నవరాత్రి రోజుల్లో ఇక్కడ లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా సంతానభాగ్యం కోసం ఇక్కడ వేల మంది ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ఈ దేవాలయం మొత్తం నల్లటి గ్రానైట్ రాయితో నిర్మించారు. ఈ దేవాలయం వాస్తుశైలి ద్రవిడ వాస్తు శైలిని పోలి ఉం టుంది.ం

**శ్రీ బ్రహ్మచారిణి స్తుతి ...**
**య దేవి సర్వభూతేషు మా బ్రహ్మచారిణీ రూపేణ సంస్థితా నమస్తస్మై**
**నమస్తస్మై నమస్తస్మై నమో నమః**

## బ్రహ్మచారిణి అమ్మవారి నైవేద్యం



నవరాత్రి ఉత్సవాలలో ప్రతి సంవత్సరం రెండవ రోజు శుక్లపక్షంలో దీన్ని జరుపుకుంటారు. అమ్మవారిని పూజిస్తారు. ప్రసాదంగా పంచదారను సమర్పించవచ్చు. ఇలా చేయటం వలన కుటుంబంలో వారికి దీర్ఘాయువు కలుగుతుంది.

## శక్తిపీఠం.... శ్రీశైలం

### శ్రీశైల భ్రమరాంబ ...దయ చూపగల అంబలి

శ్రీశైల క్షేత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా లోని ప్రసిద్ధ శైవక్షేత్రం. నల్లమల అడవులలో కొండగుట్టలమధ్య గల ఈ శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రం. ద్వాదశ జ్యోతిర్లింగాల లో ఒకటి. హరహర మహదేవ....శంభో శంకరా అంటూ భక్తుల గొంతులతో అనుక్షణం ఆధ్యాత్మికత తో మారుమ్రోగుతుంటుంది.

శ్రీశైలం గొప్ప ప్రాచీన ప్రాముఖ్యతను కలిగి ఉంది. అనేక యుగాల నుండి శ్రీ భ్రమరాంబికా దేవి-మల్లికార్జున స్వామి నివసించే శ్రీశైలం వేల సంవత్సరాలుగా లక్షలాది మంది భక్తులకు పూజనీయ ప్రదేశంగా ఉంది. శివుడు పన్నెండు క్షేత్రాల్లో జ్యోతిర్లింగాలుగా పూజలు అందుకుంటున్నాడు. జ్యోతిర్లింగాల్లో ద్వితీయ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఆరోశక్తి పీఠం, ఈ రెండు కలగలిసిన దివ్య క్షేత్రం శ్రీశైల క్షేత్రం. ఈ నల్లమల అడవుల్లో అమ్మవారు అయ్యవారు స్వయంబుగా వెలిశారు. శివుడు మరియు శక్తీ ఇద్దరు ఒకే చోట ఉండటం వల్ల ఈ ప్రదేశం శివశక్తి క్షేత్రంగా పేరు గాంచింది. శ్రీశైల క్షేత్రంలో ఏ కొద్దిపాటి పుణ్యకార్యం చేసిన వెయ్యి రెట్ల ఫలితం లభిస్తుంది, ఎందుకంటే అది ఒక మహాజ్యోతిర్లింగం మరియు శక్తిపీఠం తో కొలువై స్వయంభూ క్షేత్రం కాబట్టి, శ్రీశైల క్షేత్రంలో ప్రవహించే శక్తి అనంతం.

స్కంద పురాణంలోని శ్రీశైల ఖండం ప్రకారం భ్రమరాంబ దేవి, పార్వతీ దేవి దివ్య మూల రూపం. ఒకప్పుడు అరుణాసురుడు అనే రాక్షసుడు గాయత్రీ దేవిని ఉపాసన చేసాడు. అతను ఆ ఉపాసనలో అమరత్వాన్ని కోరుకుంటాడు, గాయత్రీ దేవి అటువంటి కోరికను తాను తీర్చలేనని, బ్రహ్మదేవుడు మాత్రమే దానిని చేయగలడని చెప్పింది. ఆ సలహా తీసుకున్న అరుణాసురుడు 'ఓం బ్రహ్మదేవాయ నమః' అంటూ బ్రహ్మదేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి తీవ్రమైన తపస్సు చేస్తాడు. అతని ప్రార్థనలు అన్ని లోకాలకు చేరాయి. కష్టాల్లో ఉన్న దేవతలు బ్రహ్మదేవుడిని కలుసుకుంటారు.



అరుణాసురుడు కోరిక చాలా త్రీవమైనకోరిక అనీ, దీనికి ఏదైనా చేయమని బ్రహ్మదేవుడుని అభ్యర్థిస్తారు. బ్రహ్మదేవుడు అరుణాసురుని ముందు ప్రత్యక్షమై అతని కోరిక ఏమిటని అడుగుతాడు. అతని కోరిక అమరత్వం గురించి విన్న బ్రహ్మ దేవుడు అలాంటి కోరిక విశ్వ సూత్రాలకు విరుద్ధమని, దానికి బదులుగా ఏదైనా మరొక కోరికను అభ్యర్థించమని కోరతాడు. అరుణాసురుడు లోతుగా ఆలోచించిన తర్వాత 2 కాళ్ల లేదా 4 కాళ్ల జీవుల వల్ల తాను ఎప్పటికీ మరణాన్ని ఎదుర్కోలేనట్లుగా వరం ప్రసాదించమని కోరతాడు. బ్రహ్మ అతని కోరికను మన్నిస్తాడు. తనను తాను అమరుడిగా, అజేయంగా భావించే అరుణాసురుడు తన కోరికను అడ్డంగా పెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడతాడు. ఆ సందర్భంలో దేవతలను కూడా విడిచిపెట్టడు. అతని చేష్టలతో విసిగిపోయిన దేవతలు తమ ఆందోళనలను శివుడు, పార్వతితో పంచుకుంటారు.వరం పొందిన తరువాత, అరుణాసురుడు దేవతలు, సాధువులకు సమస్యలను కలిగించడం ప్రారంభించాడు. అతని అపారమైన శక్తి కారణంగా, దేవతలు అతన్ని ఓడించలేకపోయారు. దీంతో వారు దుర్గాదేవి వద్దకు వెళ్లి తమను రక్షించమని ప్రసన్నం చేసుకున్నారు. వారి అభ్యర్థనకు సమాధానంగా, దుర్గా దేవి భ్రమరి లేదా భ్రమరాంబిక రూపాన్ని తీసుకుంది. రాక్షసుడిని చంపటానికి అతను పొందిన వరానికి భిన్నంగా వేల ఆరు కాళ్ల తేనెటీగలను సృష్టించి వాటిని అరుణాసురుడు రాక్షసుడుపైకి వదిలింది. తేనెటీగల దాడికి అరుణాసర రాక్షసుడు మరణిస్తాడు.ఆతర్వాతఅమ్మవారు శ్రీశైలంలో భ్రమరాంబిక రూపంలో వెనుదిరిగింది.

## శక్తి పీఠం



శివుని పట్ల ద్వేషంతో శివుడులేకుండా దక్షుడు యజ్ఞం నిర్వహిస్తాడు ఆ యజ్ఞానికి సకల దేవతలను ఆహ్వానిస్తాడు, కానీ సొంత అల్లుడైన శివుడిని మాత్రం ఆహ్వానించడు. ఆహ్వానం లేకుండా దక్షయజ్ఞానికి వెళ్లి తండ్రిచే అవమానితురాలు అయిన సతీదేవి చాలా దుఃఖించి అక్కడే అగ్నికి ఆహుతి అవుతుంది. అది తెలుసుకున్న శివుడు వీరభద్రుడిని పంపి దక్షయజ్ఞాన్ని నాశనం చేయిస్తాడు తదనంతరం సతి దేవి శరీరాన్ని తన భుజం మీద వేసుకొని శివతాండవం చేయగా లోకాలన్నీ కంపించసాగాయి. ఇది గమనించిన శ్రీ మహా విష్ణువు తన సుదర్శన చక్రంతో సతి దేవి శరీరాన్ని ఖండించడంతో శరీర భాగాలు వివిధ ప్రదేశాల్లో పడ్డాయి. ఆ ప్రదేశాలన్నిశక్తి పీఠాలుగా ప్రసిద్ధి చెందాయి. సతి దేవి శరీరంలోని మెడ భాగము భ్రమరాంబిక దేవి విగ్రహం లో కలిసిపోయి 6 వ శక్తి పీఠంగా ప్రసిద్ధి గాంచింది.

**భ్రమరాంబికా దేవి వృత్తాంతం**

సతీదేవి అతి ముఖ్యమైన పీఠమైన శ్రీశైలంలో మహాదేవి స్వయంగా భ్రమరాంబిక దేవిగా కొలువై ఉంటుంది. శ్రీశైలఖండంలోని 23వ అధ్యాయం శ్రీ భ్రమరాంబిక దేవి ప్రాముఖ్యత, చరిత్రను వివరిస్తుంది. భ్రమరాంబిక కథను శివుడు స్వయంగా పార్వతీదేవికి చెపుతాడు. పార్వతీ నీ మహిమవలన అష్టాదశ శక్తి పీఠాలన్నీ ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. అయితే శరీర భాగాలన్నింటిలో గొంతు ఎంత ముఖ్యమో, అష్టాదశ శక్తి పీఠాలన్నింటిలో శ్రీశైలానికి అంత ప్రాధాన్యత ఉంది. దేవీ శ్రీశైలంలో నీ భౌతిక రూపం ఉంది. ఈ మహాపీఠంలో, శ్రీశైలంలో నా పక్కనే, భ్రమరాంబికగా దేవతలందరూ నిన్ను సేవిస్తున్నారు. ఆ విధంగా భ్రమరాంబికా దేవి రూపంలో మూడు లోకాలను అనేక రకాలుగా కాపాడుతూ ఉన్నావు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. వరాలను ఇచ్చే అనేక దేవుళ్ళలో శ్రీ భ్రమరాంబిక దేవి లాంటి వారు ఎవరూ లేరు. ప్రపంచాన్ని రక్షించడానికి ఆమె చాలా మందిరూపంలో దేవతా అవతారాలను అలంకరించింది. భ్రమరాంబిక దేవి దివ్య ఆశీర్వాదం చిరకాలం దీర్ఘాయువు, విజయం, ఆరోగ్యం, శ్రేయస్సు, కోరుకునే భక్తులకు వరాలు ప్రసాదిస్తుంది. భ్రమరాంబిక దేవత అనారోగ్యాలను, అకాల మరణాలను నాశనం చేస్తుంది. శుభాలు, అదృష్టం, ఆనందాన్ని ఇస్తుంది.భ్రమరాంబిక దేవి భయాందోళనలను, శత్రువులను నాశనం చేస్తుంది.భక్తులు కోరుకున్నదంతా ప్రసాదిస్తుంది. ఆకర్షణ శక్తిని వరిస్తుంది. అపారమైన జ్ఞానాన్ని అందిస్తుంది.ఈ విధంగా భ్రమరాంబిక సకల వరాలకు దేవతగా ఆలయానికి పడమర దిక్కున నివసిస్తుంది.

**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**

## ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ



శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహోత్సవములలో అమ్మవారి దివ్య అలంకారములు కనకదుర్గమ్మ కి 11 రోజులు 11 అలంకారములు చేస్తారు. అందులో భాగంగా సెప్టెంబర్ 23 మంగళ వారం ఆశ్వీజ శుద్ధ విదియ "శ్రీ గాయత్రీ దేవి" గా రెండవ రోజు అలంకారము చేస్తారు.

**అమ్మవారికి నైవేద్యము: రవ్వ కేసరి,పులిహోర**
**అమ్మవారి చీర అలంకారం: బ్లూ కలర్**

# పాక్ టూర్‌కు బవుమా దూరం మార్‌క్రామ్ టెస్టు కెప్టెన్





పాకిస్తాన్ పర్యటన నేపథ్యంలో సౌతాఫ్రికా క్రికెట్ జట్టుకు భారీ షాక్ తగిలింది. పాక్తో టెస్టు సిరీస్కు కెప్టెన్ తెంబా బవుమా దూరమయ్యాడు. పిక్కల్లో గాయం కారణంగా అతడు పాక్ టూర్కు అందుబాటులో ఉండటం లేదు. కాగా గత కొంతకాలంగా ఫిట్నెస్ సమస్యలతో బాధపడుతున్న బవుమా.. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో మరోసారి గాయపడ్డాడు. ఈ క్రమంలో ఆరు నుంచి ఎనిమిది వారాల పాటు విశ్రాంతి అవసరమని డాక్టర్లు చెప్పారు. దీంతో పాక్ పర్యటనకు అతడు దూరమయ్యాడు. వరల్డ్ చాంపియన్గా నిలిపాడు ఫలితంగా సౌతాఫ్రికాకు భారీ షాక్ తగిలినట్లయింది. కాగా ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ 2023- 2025 సీజన్లో బవుమా ఇటు బ్యాటర్గా.. అటు కెప్టెన్గా అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే. అనూహ్య రీతిలో ప్రొటిస్ జట్టును ఫైనల్కు చేర్చిన అతడు.. ఏకంగా చాంపియన్గానూ నిలిపాడు. తద్వారా డబ్ల్యూటీసీ మూడో సీజన్ టైటిల్ సౌతాఫ్రికా సొంతమైంది. బవుమా స్థానంలో అతడే ఇక డబ్ల్యూటీసీ తాజా ఎడిషన్ (2025-27)లో వరల్డ్ చాంపియన్ సౌతాఫ్రికా తొలుత పాకిస్తాన్తో తలపడనుంది. అదే విధంగా పాక్తో పరిమిత ఓవర్ల సిరీస్లు కూడా ఆడనుంది. ఈ నేపథ్యంలో బవుమా గైర్హాజరీలో ప్రొటిస్ పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ టెస్టు జట్టును ముందుకు నడిపించనున్నాడు. గుడ్ న్యూస్ ఏంటంటే ఇక పాక్తో టీ20 సిరీస్లో డేవిడ్ మిల్లర్, వన్డేల్లో మాథ్యూ బ్రీట్జ్కే సౌతాఫ్రికాకు నాయకత్వం వహించనున్నారు. ఇదిలా ఉంటే.. వికెట్ కీపర్ బ్యాటర్ క్వింటన్ డికాక్ తన వన్డే రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం సౌతాఫ్రికాకు సానుకూలాంశంగా పరిణమించింది. వన్డే వరల్డ్కప్-2023 సందర్భంగా డికాక్.. యాభై ఓవర్ల ఫార్మాట్కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. అయితే, తాజా సిరీస్తో అతడు తిరిగి వన్డేల్లో ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఇక అక్టోబరు 12- నవంబరు 8 వరకు సౌతాఫ్రికా క్రికెట్ జట్టు పాక్ పర్యటనలో రెండు టెస్టులు, మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. పాకిస్తాన్తో టెస్టులకు సౌతాఫ్రికా జట్టు ఐడెన్ మార్క్రమ్ (కెప్టెన్), డేవిడ్ బెడింగ్హామ్, కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, టోనీ డి జోర్జి, జుబేర్ హంజా, సైమన్ హార్మర్, మార్కో యాన్సెన్, కేశవ్ మహరాజ్‌లి , వియాన్ ముల్డర్, సెనురాన్ ముత్తుసామి, కగిసో రబడ, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, ప్రెనెలన్ సుబ్రేయన్, కైలీ వెరెన్నె. పాకిస్తాన్తో టీ20లకు సౌతాఫ్రికా జట్టు డేవిడ్ మిల్లర్ (కెప్టెన్), కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, నండ్రీ బర్గర్, గెరాల్డ్ కోయెట్జీ, క్వింటన్ డి కాక్, డోనోవన్ ఫెరీరా, రీజా హెండ్రిక్స్, జార్జ్ లిండే, క్వేనా మఫాకా, లుంగి ఎన్గిడి, ఎన్కాబా పీటర్, లువాన్-డ్రే ప్రిటోరియస్, ఆండీలే సిమెలానే, లిజాడ్ విలియమ్స్. పాకిస్తాన్తో వన్డేలకు సౌతాఫ్రికా జట్టు మాథ్యూ బ్రీట్జ్కే (కెప్టెన్), కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, నండ్రీ బర్గర్, గెరాల్డ్ కోయెట్జీ, క్వింటన్ డి కాక్, టోనీ డి జోర్జి, డోనోవన్ ఫెరీరా, జార్న్ ఫార్చ్యూయిన్, జార్జ్ లిండే, క్వేనా మఫాకా, లుంగి ఎన్గిడి, ఎన్కాబా పీటర్, లువాన్-డ్రే ప్రిటోరియస్, సినెతెంబా కెషిలె.

# ఫర్హాన్ ఏకే-47 - అభిషేక్ -గిల్ బ్రహ్మోస్': కనేరియా

టీమిండియాతో మ్యాచ్లో పాకిస్తాన్ జట్టు ఆట తీరుపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు. ప్రత్యర్థి జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నపుడు కనీసం 200 పరుగులైనా స్కోరు చేసి ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఆసియా కప్-2025 టోర్నీలో తొలుత లీగ్ దశలో భారత్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓటమి పాలైన పాక్.. తాజాగా సూపర్-4 మ్యాచ్లోనూ ఆరు వికెట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సల్మాన్ ఆఘా బృందం.. నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది.

**ఫర్హాన్ ఓవరాక్షన్ :** పాక్ ఇన్నింగ్స్లో ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ (45 బంతుల్లో 58) టాప్ రన్ స్కోరర్గా నిలిచాడు. అయితే, చేసింది హాఫ్ సెంచరీయే అయినా.. ఏకే-47 మాదిరి గన్ ఎక్కుపెట్టి కాలుస్తున్నట్లు ఫర్హాన్ ఓవరాక్షన్ చేశాడు. అయితే, లక్ష్య ఛేదనలో టీమిండియా ఇందుకు బ్యాట్తోనే సమాధానమిచ్చింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (39 బంతుల్లో 74)- శుబ్మన్ గిల్ (28 బంతుల్లో 47) పాక్ బౌలర్లకు చుక్కలు చూపించారు. విధ్వంసకర బ్యాటింగ్తో తొలి వికెట్కు 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. వీరికి తోడు తిలక్ వర్మ 30 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో టీమిండియా 18.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి.. పాక్కు మరోసారి కంగుతినిపించింది. ఈ నేపథ్యంలో టీమిండియా ఓపెనర్లు అభిషేక్ శర్మ శుబ్మన్ గిల్లపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా ప్రశంసలు కురిపించాడు. వీరిద్దరు ఆది నుంచే అద్భుత రీతిలో బ్యాటింగ్ చేశారని కొనియాడాడు. ఈ క్రమంలో ఫర్హాన్ సెలబ్రేషన్ చేసుకున్న తీరును కూడా కనేరియా విమర్శించాడు.

**నువ్వు ఏకే-47 అంటే.. వాళ్లు ఏకంగా 'బ్రహ్మోస్' ప్రయోగించారు :** "సాహిబ్జాదా ఫర్హాన్ ఏకే-47 గన్ కాలుస్తున్నట్లు సిగ్నల్ ఇచ్చాడు. కానీ ఆ తర్వాత శుబ్మన్ గిల్- అభిషేక్ శర్మ తమ బ్యాట్లతోనే ఏకంగా బ్రహ్మోస్ ప్రయోగించారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ అయితే ముద్దులు విసురుతూనే బౌండరీల వర్షం కురిపించాడు. పాక్ బౌలింగ్పై వారిద్దరు విరుచుకుపడ్డారు.



ఇందుకు పాక్ ఆటగాళ్ల వద్ద సమాధనమే లేకుండా పోయింది.

మీరు ఉతుకుడు అని సంబరపడ్డారు. వారు ఉతికి.. ఉతికి ఆరేశారు. ప్రత్యర్థి జట్టులో అభిషేక్ శర్మ- శుబ్మన్ గిల్ వంటి ఓపెనర్లు ఉన్నపుడు 200 పరుగుల స్కోరు కూడా చిన్నదే అయిపోతుంది. వాళ్లిద్దరు క్లాస్ ప్లేయర్లు" అంటూ డానిష్ కనేరియా వార్తా సంస్థ %ఐూచీ%తో పేర్కొన్నాడు.

# 2025 బాలన్ డి'ఓర్ గాలా: డెంబెలే యమల్



సోమవారం 69వ ఎడిషన్ బాలన్ డి'ఓర్ అవార్డుల కోసం పారిసియన్ రాత్రి ఆకాశం కింద థియేటర్ డు చాట్లెట్ మెరిసిపోనుంది. డచ్ ఐకాన్ రూడ్ గుల్లిట్ మరియు స్పోర్ట్స్ ప్రెజెంటర్ కేట్ స్కాట్ హోస్ట్ చేసే ఈ గాలా వేడుక, బార్సిలోనా లెజెండ్ మరియు మాజీ బాలన్ డి'ఓర్ విజేతగా రొనాల్డిన్హో తిరిగి రావడాన్ని గుర్తు చేస్తుందని చెబుతున్నారు. 2023లో లా పుల్గా రికార్డు స్థాయిలో ఎనిమిదవ బాలన్ డి'ఓర్ను గెలుచుకున్నప్పుడు వారు ఏడ్చారు. యూరో 2024 కీర్తితో ఆజ్యం పోసిన రోడ్రి 2024 విజయం, మాంచెస్టర్ సిటీ మిడ్ఫీల్డ్ లించ్పిన్కు నిశ్శబ్ద వ్యవహారం. అయినప్పటికీ, ఫుట్బాల్ అభిమానులకు, బాలన్ డి'ఓర్ అద్భుతంగా అసంపూర్ణమైనది. యూరోసెంట్రిజం, కథన పక్షపాతం మరియు రాబర్ట్ లెవాండోవ్స్కీ 2020 హృదయ విదారకం వంటి తిరస్కరణలు అంతులేని చర్చలకు కారణమవుతాయి. అదే దాని మాయాజాలం: 2025లో యమల్ లేదా డెంబెలే వంటి కొత్త వారసుడికి పట్టాభిషేకం చేయడానికి సిద్ధంగా ఉన్న ఫుట్బాల్ ఆత్మ యొక్క లోపభూయిష్ట దర్పణం. మీకు నచ్చినా నచ్చకపోయినా, బంగారు బంతి యొక్క తదుపరి యజమాని ఎవరు అయినా ప్రపంచ ఫుట్బాల్లో టాప్ డ్రాగా మిగిలిపోతారు. 100 మంది ప్రపంచ జర్నలిస్టుల ఓట్లు బంగారంగా మారడంతో, దాని ద్వారా ప్రయాణిద్దాం, బాలన్ డి'ఓర్ యొక్క సారాంశాన్ని అక్షరం ద్వారా అన్వేషిద్దాం. స్వార్థపూరితమైన మేధావి స్పార్క్ కలిగి ఉండటం పోటీదారులకు పారిస్లో చరిత్రను సాధించడంలో సహాయపడుతుందని రోడ్రీకి తెలుసు. అన్ని పోటీలలో ఓపెన్ ప్లే నుండి అచ్రాఫ్ హకిమి 108 అవకాశాలను సృష్టించాడు. టాప్ ఐదు యూరోపియన్ లీగ్లలో, ఏ డిఫెండర్ కూడా పారిస్ సెయింట్-జర్మైన్ ఫుల్-బ్యాక్కు దగ్గరగా రాలేదు, ఎందుకంటే రాఫిన్హా మాత్రమే 120 పాయింట్లతో మాజీ రియల్ మాడ్రిడ్ డిఫెండర్ను అధిగమించాడు. బార్సిలోనా మాస్ట్రో అయిన ఐతానా బోన్మతి తన మహిళల కిరీటాన్ని కాపాడుకుంటోంది. 2024/25 సీజన్లో ఆమె ఎంత బాగా ఆడింది? వరుసగా మూడో గోల్డెన్ బాల్ను గెలుచుకునే ప్రయత్నంలో బోన్మతి 12 గోల్స్ మరియు 6 అసిస్టు చేసింది. యూరో సెమీ-ఫైనల్లో స్పానిష్ సూపర్స్టార్ విజేతను గెలిపించింది. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్ రెండు ప్రధాన ప్రశంసలను కోల్పోయింది. 2020లో రద్దు చేయబడింది (మళ్ళీ క్షమించండి, లెవాండోవ్స్కీ), బ్యాలన్ డి'ఓర్ను 1956 నుండి ఫ్రాన్స్ ఫుట్బాల్ ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తోంది. 2019 నుండి పారిస్లో అదే బంగారు పూతతో కూడిన వేదిక ఉంది. వరుసగా రెండవ సంవత్సరం, దీనికి సహ-స్పాన్సర్షిప్ మద్దతు ఇస్తుంది. భాగస్వామ్యంలో రెండు కొత్త అవార్డులు కూడా ఉన్నాయి: పురుషుల మరియు మహిళల కోచ్ ఆఫ్ ది ఇయర్. జినెడిన్ జిదానే మరియు కరీమ్ బెంజెమా తర్వాత, గోల్డెన్ బాల్ కోసం తదుపరి ఫ్రెంచ్ ఫ్రంట్రన్నర్గా నిలిచిన డెంబెలే. మెరిసే వింగర్ లామిన్ యమల్తో ఎందుకు సహ-ఇష్టపడ్డాడు? 2024-25 సీజన్లో యొక్క లీగ్ 1, కూపే డి ఫ్రాన్స్ మరియు ఛాంపియన్స్ లీగ్ ట్రెబుల్ను సాధించడం ద్వారా డెంబెలే ఒక విమోచన కథను రాశాడు. డెంబెలే కోసం (35) స్కోర్ చేయడంలో బిజీగా లేనప్పుడు, ఫ్రెంచ్ వ్యక్తి (14) 53 అవుట్లలో 49 గోల్స్ చేయడంలో బిజీగా ఉన్నాడు. తన ఛాంపియన్స్ లీగ్ మాస్టర్క్లాస్లో, మాజీ బార్సిలోనా స్టార్ 14 గోల్స్ సాధించాడు. లూకా మోడ్రిక్ 2018లో బ్లాక్బస్టర్ సీజన్ తర్వాత ప్రసిద్ధ ట్రోఫీని ఎత్తివేయడం ద్వారా క్రిస్టియానో రొనాల్డో మరియు లియోనెల్ మెస్సీ ఆధిపత్యాన్ని ముగించాడు. మెస్సీ-రొనాల్డో డ్యూపోలీ తర్వాత, రోడ్రి 2024 విజయం మార్పుకు సంకేతం: జ్యూరీ గోల్ మెషీన్లు లేదా స్టెల్లార్ స్ట్రైకర్లపై మిడ్ఫీల్డ్ మాస్ట్రోను ఎంచుకుంది. ఇది కేవలం పరిణామం, ఎర్లింగ్ మెస్సీ-రొనాల్డో యుగంలో, ఐదు బంగారు బంతులను క్లెయిమ్ చేయగా, లియో మిస్టర్ ఛాంపియన్స్ లీగ్ను ఎనిమిది టైటిళ్లతో అధిగమించాడు. 2025లో, ఇది డెంబెలే యమల్. కార్డులలో మరో పోటీ? ప్రకారం, యొక్క ఫాబియన్ రూయిజ్ దాదాపు 4,000 నిమిషాల్లో 90.3% పాస్ సక్సెస్ రేటును కలిగి ఉన్నాడు జియాన్లుయిగి డొన్నరుమ్మ కోసం తన ప్రదర్శనలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ (34%) క్లీన్ షీట్లను కొనసాగించాడు. కొత్త మాంచెస్టర్ సిటీ నంబర్ 1 ఒక సీజన్లో 71% షాట్లను దూరంగా ఉంచాడు. ఇటాలియన్ సూపర్స్టార్ ఫ్రెంచ్ జెయింట్స్కు లీగ్ 1 మరియు ఛాంపియన్స్ లీగ్ టైటిళ్లను అందించిన తర్వాత డోన్నరుమ్మకు నిష్క్రమణ ద్వారం చూపబడింది. పెప్ గార్డియోలా యొక్క క్రెస్ట్ ఫాలెన్ మాంచెస్టర్ సిటీ కోసం గోల్ మెషిన్ ఎర్లింగ్ హాలండ్ 48 ఆటలలో 34 గోల్స్ చేశాడు. అతని కంటే ప్రీమియర్ లీగ్ ఆటగాడు ఎవరూ ఎక్కువ స్కోర్ చేయలేదు. ప్రీమియర్ లీగ్ క్లబ్ల కోసం కనీసం 15 గోల్స్ చేసిన ఆటగాళ్లలో హాలండ్ ఉత్తమ నిమిషాల-పర్-గోల్ నిష్పత్తి (119) కూడా కలిగి ఉన్నాడు. నేను - అన్యాయాలు ఆహ్, హృదయ విదారకం, చికో. రాబర్ట్, మేము నిన్ను ప్రస్తావించడం ఇది మూడోసారి. లెవాండోవ్స్కీ బేయర్న్ మ్యూనిచ్తో ప్రతిదీ గెలిచాడు, కానీ 2020లో బాలన్ డి'ఓర్కు అది సరిపోలేదు. ఫ్రైమ్ పావెల్ నెడ్వెడ్పై నిలదొక్కుకున్న థియరీ హెన్రీ 2003లో తిరస్కరించడం ఆర్సెనల్ అభిమానులకు దోపిడీ తప్ప మరొకటి కాదు. గత సంవత్సరం, రియల్ మాడ్రిడ్ విశ్వాసుల పట్ల వినిసియస్ జూనియర్ కోపం. ఫుట్బాల్ యొక్క గొప్ప వాట్-ఇఫ్లు దశాబ్దాలుగా మన పబ్ చర్చలకు ఆజ్యం పోస్తాయి. ఇది మాకు కష్టతరమైన జీవితం. బ్యాలన్ డి'ఓర్ను నిపుణులైన జర్నలిస్టుల ప్రపంచ ప్యానెల్ నిర్ణయిస్తుంది, ర్యాంకింగ్ల ఆధారంగా పురుషులకు టాప్ 100 ర్యాంక్ పొందిన దేశాల నుండి మరియు మహిళలకు టాప్ 50 దేశాల నుండి ఒక ఓటరు చొప్పున ఉంటారు. ప్రతి జ్యూరీ 30 మంది నామినీలలో 10 మంది ఆటగాళ్లను మెరిట్ క్రమంలో ర్యాంక్ చేస్తారు, ఈ క్రింది విధంగా పాయింట్లను కేటాయిస్తారు: మొదటి ఆటగాడికి 15, రెండవ ఆటగాడికి 12, మూడవ ఆటగాడికి 10, తరువాత 8, 7, 5, 4, 3, 2, మరియు మిగిలిన వాటికి 1. అండర్-21 ట్రోఫీకి 1958 ఎడిషన్ విజేత రేమండ్ కోపా పేరు పెట్టారు. వ్యంగ్యం: కైలియన్ ఎంబప్పే తన మొదటి గోల్డెన్ బాల్ గెలిచినప్పుడు ఈ విభాగం నవీకరించబడుతుంది! ఒక సెయింట్ను క్యాపింగ్ చేయడం గత సీజన్లో, యూరప్లోని టాప్ ఫైవ్ లీగ్ల నుండి ఎంబప్పే ఎక్కువ గోల్స్ చేశాడు. ఎల్ - లెగసీ 2023లో బ్యాలన్ డి'ఓర్ స్టాండింగ్స్లో ఎంబప్పే టాప్ 3లోకి ప్రవేశించాడు. అయితే, పోడియం పిక్స్ లేదా రన్నరప్ల గురించి ఎవరూ మాట్లాడరు. మెస్సీ ఎనిమిది, రొనాల్డో తన హై ఫైవ్తో, జోహన్ క్రూఫ్ మూడు గెలిచాడు. విజేతలు దానిని ఎత్తేయడమే కాదు - వారు యుగాలను సృష్టిస్తారు. రోడ్రి 2024 విజయం మిడ్ఫీల్డ్ మ్యానిఫెస్టో. గొప్పల పాంథియోన్లో ఎవరు చేరతారు ఎం - మెస్సీ హాలండ్పై గోల్డెన్ బాల్ కోసం మెస్సీ ప్రపంచ కప్ విజయం ఆన్లైన్లో అభిమానుల యుద్ధాలకు దారితీసింది. 2025లో, అతని ప్రధాన ప్రత్యర్థి రొనాల్డో కూడా ఈ అవార్డుకు హాజరు కాలేదు. 2003 తర్వాత ఇద్దరు 'మేకలలో' ఎవరూ ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ కాకపోవడం మునుపటి ఎడిషన్లో మొదటిసారి. ఎన్ - నామినీలు ముప్పై మంది పురుషులు - కాదు, ఇది యుద్ధ రాయల్ కాదు. బార్సిలోనాలో రఫిన్హా అద్భుత ప్రదర్శన తర్వాత కోల్ పామర్ చెల్సియా క్లబ్ ప్రపంచ కప్లో అద్భుత ప్రదర్శన చేశాడు. గత సంవత్సరం బాలన్ డి'ఓర్ అవార్డు గ్రహీత (రోడ్రి) ఆగస్టులో ముందుగా ప్రకటించిన 30 మంది షార్ట్లిస్ట్లో లేకపోవడంతో, 2025 బ్యాలన్ డి'ఓర్ అవార్డు వరుసగా రెండవ సంవత్సరం కొత్త విజేతకు దక్కుతుంది."నా ఇష్టం ఉంటే, నేను దానిని అతని ఇంటికి అందజేస్తాను" అని పురుషుల ఫుట్బాల్లో అత్యుత్తమ వ్యక్తిగత బహుమతిని గెలుచుకోవడానికి ఉస్మానేకు మద్దతు ఇచ్చిన ఎంబప్పే అన్నారు. బాస్ లూయిస్ ఎన్రిక్ కోసం, ఫామ్లో ఉన్న వింగర్ అలాంటి ఆటగాడు, అతను చిన్నప్పుడు ప్లేస్టేషన్ రోజుల్లో అతనితో ఆడేవాడు.

# మహిళా వన్డే వరల్డ్ కప్‌కి బీసీసీఐ పెద్ద ప్లాన్



సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే ప్రపంచ కప్ మొదలు కానుంది. ఇప్పటికే టీమ్ఇండియా అందుకు సన్నద్ధమైంది. తాజాగా ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్లో తలపడనుంది. సిరీస్ కోల్పోయినా.. ప్లేయర్లంతా మంచి ఫామ్లో ఉండటం సానుకూలాంశం. ఇదే సుదీర్ఘంగా వేచి చూస్తోన్న వరల్డ్ కప్పు అందిస్తుందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఆశాభావం వ్యక్తం చేశారు. భారత మహిళా జట్టు అద్భుతంగా ఉందని ప్రశంసించారు.

**భారత్ – పాక్ పోరు.. '2018' సీన్ రిపీట్ అవుతుందా?**

"ఇప్పటి వరకు పురుషుల వన్డే ప్రపంచ కప్ కోసమే వార్మప్ మ్యాచులు జరిగేవి. తొలిసారి మహిళా వరల్డ్ కప్ టోర్నీకి ముందు వార్మప్ మ్యాచ్లను నిర్వహించడం జరుగుతోంది. ఆతిథ్య దేశాలైన భారత్ – శ్రీలంక మ్యాచ్తో మెగా టోర్నీ మొదలు కానుంది. ఈ సందర్భంగా మన జట్టుకు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఇటీవల కాలంలో టీమ్ఇండియా అద్భుతంగా ఆడుతోంది. అందుకే, ఈసారి వరల్డ్ కప్పు గెలిచి సుదీర్ఘకాలంగా ఉన్న లోటును పూరిస్తారని భావిస్తున్నా. ఇటీవల ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్లో భారత్ మంచి ప్రదర్శనే చేసింది. టాప్ టీమ్పై దూకుడుగా ఆడటం తేలికేం కాదు. ఇప్పటి వరకు భారత్ ఒక్క వన్డే ప్రపంచ కప్పు గెలవలేదు. ఇప్పుడు మంచి అవకాశం దక్కింది. తప్పకుండా అభిమానుల ఆకాంక్షను నెరవేరుస్తుంది" అని దేవజిత్ తెలిపారు.

ఆ **సింగర్కు అంకితం :** భారత సింగర్ 52 ఏళ్ల జుబీన్ గార్గ్ ఇటీవల ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వరల్డ్ కప్ పోటీల ఓపెనింగ్ సెర్మనీని సింగర్కు అంకితం ఇస్తున్నట్లు బీసీసీఐ కార్యదర్శి వెల్లడించారు. "అసోంకు చెందిన జుబీన్ గార్గ్ మరణం కలిచివేసింది. ఆయన గౌరవార్థం ప్రపంచ కప్ పోటీల ఆరంభ వేడుకలను అంకితం ఇవ్వాలని బీసీసీఐ, అసోం క్రికెట్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. సుమారుగా 40 నిమిషాలపాటు ఓపెనింగ్ సెర్మనీ జరగనుంది. తొలి మ్యాచ్ ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో శ్రేయా ఘోషల్ ప్రదర్శన ఇస్తారు" అని దేవజిత్ తెలిపారు.

# కిదాంబి శ్రీకాంత్ చేరాడు: నంది ఛార్జర్స్



భారత ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, పురుషుల సింగిల్స్ ప్రపంచ మాజీ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్ కొత్త ప్రయాణం ఆరంభించాడు. హైదరాబాద్ పికిల్బాల్ లీగ్ (%వ్రూ%)లో అధికారిక పెట్టుబడిదారుడిగా, భాగస్వామిగా నంది ఛార్జర్స్ ఫ్రాంచైజీలో చేరారు. శ్రీకాంత్ రాకతో ఈ లీగ్కు అత్యున్నత స్థాయి క్రీడా ప్రమాణాలను తీసుకువస్తుందని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది అక్టోబర్లో హైదరాబాద్లో ప్రారంభం కానున్న పికిల్బాల్ క్రీడకు ఇది మరింత ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. కాగా శ్రీకాంత్ తన కెరీర్లో 12కి పైగా అంతర్జాతీయ టైటిల్స్ సాధించాడు. ప్రపంచ బ్యాడ్మింటన్లో దేశ స్థాయిని పెంచడంలో తన వంతుగా కీలక పాత్ర పోషించారు. ఇక ఇప్పుడు నంది ఛార్జర్స్ జట్టుతో కలసి ఛాంపియన్ల ఆలోచనను, పోటీ స్ఫూర్తిని పికిల్బాల్లోకి తీసుకురానున్నాడు.

**సంతోషంగా ఉంది :** "హైదరాబాద్ పికిల్బాల్ లీగ్లో భాగం కావడం, నంది ఛార్జర్స్తో చేతులు కలపడం నాకు నిజంగా సంతోషంగా ఉంది. పికిల్బాల్ చాలా వేగంగా, డైనమిక్గా ఉంటుంది. భారతదేశంలోని అభిమానులతో కనెక్ట్ అవడానికి కావాల్సినవన్నీ ఇందులో ఉన్నాయి. ఇది అందరికీ అందుబాటులో ఉంటుంది. చూడటానికి థ్రిల్లింగ్గా, అత్యంత పోటీతత్వంతో ఉంటుంది. నా క్రీడా అనుభవాన్ని ఒక కొత్త రంగంలోకి తీసుకువచ్చి.. ఈ లీగ్ ప్రాముఖ్యతను పెంచడానికి సహాయపడటం నన్ను ఎంతో ఉత్తేజపరిచే విషయం. ఈ ప్రయాణం ప్రారంభంలోనే భాగం కావడం ఎంతో ఉత్సాహాన్నిస్తోంది. నంది ఛార్జర్స్ జట్టు ఉత్సాహంగా ఆడుతూ అందరికీ స్ఫూర్తినిస్తుందని నేను నమ్ముతున్నా" అని కిదాంబి శ్రీకాంత్ ఈ సందర్భంగా పేర్కొన్నాడు. మా ప్రధాన లక్ష్యం అదే : నంది ఛార్జర్స్ ఫ్రాంచైజీ యజమాని అనిరుధ్ పొన్నాల మాట్లాడుతూ, "శ్రీకాంత్ను నంది ఛార్జర్స్ కుటుంబంలోకి స్వాగతించడం మాకు చాలా ఆనందంగా ఉంది. భారతదేశపు గొప్ప బ్యాడ్మింటన్ క్రీడాకారులలో ఒకరిగా ఆయన స్థాయి మా జట్టుకు అపారమైన విశ్వసనీయతను, శక్తిని తీసుకువస్తుంది. అద్భుతమైన నైపుణ్యం, పోటీతత్వం, గెలుపు స్ఫూర్తిని చూపిస్తూ మా జట్టును ముందుకు తీసుకెళ్లాలన్నదే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. కాగా హైదరాబాద్ పికిల్బాల్ లీగ్లో ఎనిమిది ఫ్రాంచైజీ జట్లు ఉంటాయి. అక్టోబర్ 10 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి శుక్రవారం రాత్రి మ్యాచ్లు జరుగుతాయి.

# అజర్‌బైజాన్ గ్రాండ్‌ప్రిలో వెర్‌స్టాపెన్ వరుస విజయాలు



బాకు (అజర్బైజాన్): ఫార్ములావన్ తాజా సీజన్లో రెడ్బుల్ డ్రైవర్ మ్యాక్స్ వెర్స్టాపెన్ వరుసగా రెండో విజయం ఖాతాలో వేసుకున్నాడు. ఇటీవల ఇటాలియన్ గ్రాండ్ప్రి టైటిల్చేజిక్కించుకున్న డిఫెండింగ్ చాంపియన్ వెర్స్టాపెన్... ఆదివారం అజర్బైజాన్ గ్రాండ్ప్రిలో విజేతగా నిలిచాడు. ఈ ఏడాది ఇది 17వ రేసు కాగా... అందులో వెర్స్టాపెన్కు నాలుగో విజయం. ఆదివారం జరిగిన ప్రధాన రేసును పోల్ పొజిషన్తోప్రారంభించిన వెర్స్టాపెన్ 51 ల్యాప్లను అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 33 నిమిషాల 26.408 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచాడు. రేసు ఆరంభం నుంచే వాయువేగంతో దూసుకెళ్లిన నాలుగుసార్లు ప్రపంచ చాంపియన్ వెర్స్టాపెన్ ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఆద్యంతం ఆధిక్యంలో కొనసాగాడు. వెర్స్టాపెన్ వరుసగా రెండు రేసులు నెగ్గడం ఈ ఏడాది ఇదే తొలిసారి. మెర్సిడెస్కు చెందిన రసెల్ 1 గంట 33 నిమిషాల 41.017 సెకన్లలోలో పూర్తి చేసి రెండో స్థానం దక్కించుకున్నాడు. విలియమ్స్ రేసింగ్కు చెందిన కార్లోస్ సెయింజ్ 1 గంట 33 నిమిషాల 45.607 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. ప్రపంచ డ్రైవర్స్ చాంపియన్షిప్ రేసులో అగ్రస్థానంలో ఉన్న మెక్లారెన్ డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి కారు తొలి ల్యాప్లోనే ప్రమాదానికి గురవడంతో రేసును పూర్తి చేయలేకపోయాడు. ఏడు సార్లు ప్రపంచ చాంపియన్ లూయిస్ హామిల్టన్ (1 గంట 34 నిమిషాల 2.718 సెకన్లుబీ ఫెరారీ) ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. 'ప్రతికూల పరిస్థితుల్లో ఇలాంటి ప్రదర్శన చేయడం ఆనందంగా ఉంది. గాలి ప్రభావంతో ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగా. ఈ ప్రదర్శనతో సంతృప్తిగా ఉన్నా' అని వెర్స్టాపెన్ పేర్కొన్నాడు. 24 రేసుల సీజన్లో 17 రేసులు ముగిసేసరికి ప్రపంచ డ్రైవర్స్ చాంపియన్షిప్లో పియాస్ట్రి 324 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా... నోరిస్ 299 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. తాజా విజయంతో వెర్స్టాపెన్ 255 పాయింట్లతో మూడో స్థానాన్ని మరింత మెరుగు పర్చుకున్నాడు. తొలి స్థానంలో ఉన్న పియాస్ట్రికి వెర్స్టాపెన్కు మధ్య 69 పాయింట్లు తేడా ఉంది.

# సూర్య సినిమా

## 'ఖుషి' తరువాత 'ఓజీ' కే ఇంత జోష్- పవన్‌కళ్యాణ్



ప్రపంచవ్యాప్తంగా ఉన్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించనున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. 'ఓజీ' సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా నుండి విడుదలైన ఒక్కో కంటెంట్, ఆ అంచనాలను పెంచుతూ వచ్చింది. ప్రస్తుతం భారతీయ సినిమాలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా 'ఓజీ' నిలిచింది. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రం కోసం అందరూ వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "సినిమాల్లో వేసుకునే కాస్ట్యూమ్స్ తో నేనెప్పుడూ ఇలాంటి వేడుకలకు హాజరుకాలేదు. దర్శకుడు సుజీత్ వల్ల, మొదటిసారి ఇలా సినిమా కాస్ట్యూమ్స్ తో వచ్చాను. ఇదంతా అభిమానుల కోసమే. 'వాషి యో వాషి' అనేది జపనీస్ హైకూ(పద్యం). "నువ్వు అందనంత ఎత్తులో ఉన్నావు. నిన్ను నేలకు దించుతాను" అని విలన్ కి హీరో తెలియజేసే సందర్భంలో ఈ హైకూ వస్తుంది. ఓజీతో పెట్టుకుంటే మరణం ఎంత భయంకరంగా ఉంటుందో ఈ పాట ద్వారా చెప్పడం జరిగింది. ఇమ్రాన్ హష్మీ గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. 'జలక్ తిక లాజ' అంటూ అప్పట్లో ఉర్రుతలూగించారు. ఆయన అద్భుతమైన నటుడు. సుజీత్ నా వీరాభిమాని. జానీ సినిమా సమయంలో చాలా రోజులు హెడ్ బ్యాండ్ కట్టుకొని తిరిగానని నాతో చెప్పాడు. సినిమా మీద పిచ్చితో ఇక్కడిదాకా వచ్చాడు. సాహో సినిమా తీసిన తర్వాత త్రివిక్రమ్ గారు.. దర్శకుడు సుజీత్ తో మీరు సినిమా చేస్తే బాగుంటుందని, దానయ్య గారి ద్వారా నాకు పరిచయం చేశారు. సుజీత్ కథ చాలా సింపుల్ గా చెప్తాడు. కానీ, సినిమా తీసేటప్పుడు అతని సత్తా తెలుస్తుంది. నేను కాకుండా ఈ సినిమాకి ఇద్దరు స్టార్లు ఉన్నారు. మొదటి స్టార్ దర్శకుడు సుజీత్. రెండో స్టార్ సంగీత దర్శకుడు తమన్. వీళ్ళిద్దరూ ఈ సినిమా కోసం పిచ్చిగా పనిచేశారు. ఈ సినిమా కోసం వీళ్ళు ఒక మాయలోకి వెళ్ళిపోయి, ఆ మాయలోకి నన్ను కూడా తీసుకెళ్లారు. ఈ సినిమా లోని ప్రతి అంశం మిమ్మల్ని రంజింపజేసేలా ఉంటుంది. రవి కె చంద్రన్ గారు, మనోజ్ పరమ హంస అద్భుతమైన విజువల్స్ అందించారు. ప్రియాంక మోహన్ గారు ఈ సినిమాలో 80ల నాటి హీరోయిన్‌లా కనిపిస్తారు. సినిమాలో మా ఇద్దరి మధ్య అనుబంధం తక్కువసేపే ఉన్నప్పటికీ, చాలా హృద్యంగా ఉంటుంది. మనకి ఇలాంటి జీవితం ఉంటే బాగుండు అనిపిస్తుంది. తక్కువ నిడివిలో అంత చక్కటి ప్రేమకథను చూపించాడు సుజీత్. వెండితెరపై కవిత్వం రాసినంత అందంగా రవి చంద్రన్ విజువల్స్ ఉంటాయి. ఒక సినిమా కోసం ఇంతమంది ఎదురు చూస్తున్నారు. నేను ఖుషి అప్పుడు చూశాను ఈ జోష్. అలాంటి జోష్ మళ్ళీ ఇప్పుడు చూస్తున్నాను. సినిమాలు వదిలేసి నేను పాలిటిక్స్‌లోకి వెళ్ళిపోయినా, మీరు నన్ను వదల్లేదు అనిపిస్తుంది. మీరే నాకు భవిష్యత్ ఇచ్చింది. మీరిచ్చిన బలంతోనే ఇప్పుడు ప్రజల కోసం పోరాడుతున్నాను. నేను సినిమా ప్రేమికుడిని. సినిమా చేసేటప్పుడు, సినిమా తప్ప వేరే ఆలోచన ఉండదు. అలాగే పాలిటిక్స్ చేసేటప్పుడు, పాలిటిక్స్ తప్ప వేరే ఆలోచన ఉండదు. సినిమా చేసేటప్పుడు.. సినిమా ఎంత బాగా చేయాలి, దర్శకుడు చెప్పింది ఎంత బాగా చేయాలనే ఆలోచన మాత్రమే ఉంటుంది. నాకు జపనీస్ తెలీదు. ఈ సినిమా కోసం నేర్చుకున్నాను. సుజీత్ డైరెక్షన్ టీంకి నా ప్రత్యేక అభినందనలు. నేను డైరెక్షన్ చేసే సమయంలో ఇలాంటి టీం ఉండుంటే.. నేను పాలిటిక్స్ లోకి వచ్చి ఉండేవాడిని కాదేమో. తమన్ టీం కూడా అద్భుతంగా పని చేసింది. ఈ సినిమాలో ర్యాప్ పాడింది మన తెలుగువాళ్లే. తెలుగు వాడంటే ఉరుముతుంది ఆకాశం. శ్రియా రెడ్డి అద్భుతమైన నటి. కరెక్ట్‌గా చెప్పాలంటే సివంగి. భవిష్యత్‌లో ఆమెతో కలిసి పని చేస్తానని మాట ఇస్తున్నాను" అన్నారు.

## 'కాంతార: చాప్టర్ 1'
### విజువల్ వండర్, గూస్‌బంప్స్



రిషబ్ శెట్టి, హొంబాలే ఫిల్మ్స్ "కాంతార" బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. 2022లో విడుదలైన ఈ చిత్రం పాన్-ఇండియా లెవెల్లో భారీగా విజయం సాధించి, కొత్త బంచ్‌మార్క్‌ క్రియేట్ చేసింది. హొంబలే ఫిలింస్‌కి గ్రేట్ మైల్ స్టోన్ గా నిలిచింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్ 1 పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతారా: చాప్టర్ 1 ట్రైలర్ ని రెబెల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేశారు. 'నాన్న ఇక్కడే ఎందుకు మాయమయ్యాడు? అనే డైలాగ్ తో మొదలైన ట్రైలర్ విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్ ఇస్తూ ప్రేక్షకులుని కాంతారా ప్రపంచంలోకి తీసుకెళ్ళింది.

"ఎప్పుడు మనిషి అధర్మం వైపు వెళ్తాడో.. ధర్మాన్ని కాపాడ్డానికి ఆ ఈశ్వరుడు తన గణాలని పంపుతూనే ఉంటాడు. ఈ అన్ని గణాల వచ్చి కొలువైంది ఈ పుణ్యభూమిలో" అనే డైలాగ్ కాంతారా ఎసెన్స్ ని ప్రజెంట్ చేసింది. ట్రైలర్ చివర్లో ఈశ్వరుడి దర్శనం గూజ్ బంప్స్ తెప్పించింది.

## "మా వందే" నుంచి ఉన్ని ముకుందన్



అసమాన ప్రజానేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను "మా వందే" టైటిల్ తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. హీరో ఉన్ని ముకుందన్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. తన నట ప్రతిభతో ప్రధాని మోదీ పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారు హీరో ఉన్ని ముకుందన్. ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలన్నీ ఎంతో సహజంగా మా సినిమాలో చూపించబోతున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్న సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్ తో రూపొందే "మా వందే" చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ నిర్మాణవుతోంది. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశం "మా వందే" చిత్రంలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.

## 'మనం సైతం' ఫౌండేషన్ పుష్కర మహోత్సవం

నటుడు కాదంబరి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మనం సైతం' ఫౌండేషన్ పుష్కర మహోత్సవం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. పన్నెండేళ్లుగా సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఈ ఫౌండేషన్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. నిరంతరం కాదంబరి కిరణ్ చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాదంబరి కిరణ్ మాట్లాడుతూ, "సీనియర్




జర్నలిస్ట్ జీ. కృష్ణ గారి శిష్యుడిని. ఆ మహనీయుడి స్ఫూర్తితోనే సమాజిక సేవ ఆలోచన వచ్చింది. 12 ఏళ్లుగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమాల్లో ఎందరో మహానుభావులు ఆశీర్వదించారు. మద్దతు తెలిపారు. వారందరి సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నాం" అని అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ, "కరోనా సమయంలో వందలాది కుటుంబాలకు కాదంబరి కిరణ్ సాయం చేశారు. అవసరమైన కిట్లు అందించారు. అప్పటి నుంచి కిరణ్ గారు నాకు పరిచయం. రాజకీయాలకు సామాజిక సేవలకు సంబంధం లేదు. భారతీయుల్లో సేవా భావం ఉంటుంది. కిరణ్ సేవలకు మా మద్దతు ఉంటుంది" అని పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి మాట్లాడుతూ, "సమాజంలో ఒకరికొకరు తోడైతేనే మనుగడ ఉంటుంది. నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ పన్నెండేళ్ల వసంతాలు పూర్తి చేసుకున్న సైతం ఫౌండేషన్ టీమ్‌కు, ఫౌండర్ కాదంబరి కిరణ్‌కు అభినందనలు, శుభాకాంక్షలు. మీ సేవలు నిరంతరం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. మా మద్దతు మీకు ఎల్లప్పుడూ ఉంటుంది" అని అన్నారు. ఫిలిం నగర్ హౌసింగ్ సొసైటీ సెక్రటరీ కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ, "మనం సైతం ఫౌండేషన్ పుష్కర కాలం నుంచి ఇలా సేవలు చేయడం మామూలు విషయం కాదు. మున్ముందు చేసే సేవా కార్యక్రమాలకు నా మద్దతు ఉంటుంది" అని తెలిపారు. సినీ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఆపదలో ఉన్నవారికి సేవ చేస్తే భగవంతుడు మనకు మేలు చేస్తాడు. కిరణ్‌కు దేవుడు మంచి మనసు ఇచ్చాడు" అని పేర్కొన్నారు.

## 'మిత్ర మండలి' లాంటి హాస్య చిత్రాలను ఆదరించాలి



టీజర్ కు, 'కత్తందుకో జానకి', 'స్వేచ్ఛా స్టాండు' పాటలకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత.. 'మిత్ర మండలి' చిత్ర బృందం, మూడవ గీతం 'జంబర్ గింబర్ లాలా'ను హైదరాబాద్ లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగిన లాంచ్ ఈవెంట్ లో ఆవిష్కరించింది. మీమ్ గాడ్, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం గారు చిత్ర బృందంతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకలో విద్యార్థుల ఉత్సాహం, బ్రహ్మానందం గారి పట్ల ప్రతి ఒక్కరికీ ఉన్న ప్రేమకు నిదర్శనంగా నిలిచింది. బ్రహ్మానందం మాట్లాడుతూ.. "మిత్ర మండలి వేడుకకు హాజరు కావడం సంతోషంగా ఉంది. కాలేజ్ లో లెచ్చరర్ గా పనిచేస్తున్న సమయంలో ఇంతమంది విద్యార్థులను చూశాను. మళ్ళీ ఇప్పుడు ఇంతమంది విద్యార్థులను చుస్తూండటం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమాలో అందరూ కుర్రోళ్లే. అందుకే వీళ్లందరితో కలిసి నటించాలనే ఉద్దేశంతో ఈ సినిమా అంగీకరించాను. నాకు అత్యంత ఆప్తుడు బన్నీ వాసు.. బ్రహ్మానందం గారు ఈ సినిమాలో ఎలాగైనా ఉండాలని, నన్ను తీసుకొచ్చాడు. అందరూ హాయిగా నవ్వుకునే సినిమా తీయాలనే గొప్ప ఆలోచన చేసిన నిర్మాతలు కళ్యాణ్, భాను, విజయేందర్ గార్లకు నా అభినందనలు. కమెడియన్స్ జీవితాల గురించి చప్పట్లు కొట్టేవారికి అనవసరం. తమ జీవితం ఎలా ఉన్నా, అందరినీ నవ్వించాలనే సిద్ధాంతంతో బతుకుతున్నారు కమెడియన్స్. అందుకే కమెడియన్స్ ని ఆశీర్వదించండి, కామెడీని బ్రతికించండి. కామెడీ బతికితే అందరూ ఆనందంగా ఉంటారు. ఆనందంగా ఉంటే మంచి పనులు చేస్తాం. మంచి పనులు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. మంచి ఫలితాలు వస్తే మోక్షం కలుగుతుంది. ఇలాంటి మంచి చిత్రాలను అందరూ ఆదరించండి. ఇన్ని సంవత్సరాలుగా మీ అందరి అభిమానాన్ని పొందటం నా అదృష్టం. అక్టోబర్ 16న మిత్ర మండలి విడుదలవుతుంది. ఇది కడుపుబ్బా నవ్వించే హాస్య చిత్రం. ఈ సినిమా ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందని నమ్ముతున్నాను." అన్నారు. కథానాయకుడు ప్రియదర్శి మాట్లాడుతూ.. "మీరు మాపై చూపిస్తున్న ప్రేమ మాటల్లో చెప్పలేనంత ఆనందాన్ని ఇస్తుంది. ఏకలవ్య శిష్యుడిగా బ్రహ్మానందం గారి సినిమాలు చూసి పెరిగాను. పద్మభూషణ్ అవార్డుకు అర్హులైన బ్రహ్మానందం గారితో వేదికను పంచుకోవడం.. కల నిజమైనట్లుగా ఉంది. ఈ సినిమా చూసి థియేటర్లలో అందరూ బాగా నవ్వుతారని హామీ ఇస్తున్నాను." అన్నారు.

## 'ఇడ్లీ కొట్టు' హార్ట్ టచ్చింగ్ ట్రైలర్

'కుబేర'తో బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ 'ఇడ్లీ కొట్టు' సినిమాతో అలరించబోతున్నారు. ధనుష్ హీరో, డైరెక్టర్‌గా చేస్తున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై ఆకాష్ బాస్కరన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డైరెక్టర్‌గా ధనుష్‌కి ఇది నాలుగో మూవీ. ఇప్పటికే విడుదలైన ఈ



సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. తన తండ్రిని ఒప్పిస్తూ "ఇడ్లీ గ్రైండర్ కొంటే పని తేలిక అవుతుంది, సమయం కూడా ఆదా అవుతుంది" అని చెప్పే సన్నివేశంతో మొదలైన ట్రైలర్ అద్యంతం ఆకట్టుకుంది. ధనుష్ ఈ సినిమాలో మురళి పాత్రలో నటిస్తున్నారు. తన తండ్రి దగ్గర ఉన్న సంప్రదాయ ఇడ్లీ కొట్టు మీద మురళికి చాలా అనుబంధం ఉంటుంది. ఆ ఇడ్లీ బండి ఆ ప్రాంతంలో ఉన్న వాళ్లందరికీ చాలా సెంటిమెంట్. మురళి హోటల్ మేనేజ్‌మెంట్ లోకి వెళ్లి, అరణ్ విజయ్ చేసిన అశ్విన్ పాత్రతో కలిసి పనిచేస్తాడు. వ్యాపారం లాభాలు పెరగడానికి మురళి సహాయం చేస్తాడు. కానీ అశ్విన్ నుంచి వచ్చే బెదిరింపులు మురళి భవిష్యత్తు మాత్రమే కాదు, తన తండ్రి పేరు, వారసత్వానికి సవాల్‌గా మారుతాయి.

## అందరి మనసులకు హత్తుకునే 'బ్యూటీ'



అంకిత్ కొయ్య, నీలఖి, వీకే నరేష్, వాసుకి ప్రధాన పాత్రలో విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. ఏ మారుతి టీం ప్రొడక్ట్, వానరా సెల్యూలాయిడ్, జీ స్టూడియో బ్యానర్లపై నిర్మించిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించగా.. జె.ఎస్.ఎస్. వర్ధన్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శనివారం నాడు సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..వీకే నరేష్ మాట్లాడుతూలి .. "బ్యూటీ' మూవీలోని సోల్ మా అందరినీ ప్రమోషన్స్‌లో ఎక్కువ మాట్లాడించేసింది. ఆ సోల్ ఇప్పుడు ఆడియెన్స్‌కి కనెక్ట్ అవుతోంది. దర్శక, నిర్మాతలకు సినిమా రిలీజ్‌కంటే ముందే శాలువా కప్పేశాను. ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అవుతుందని నాకు ముందే తెలుసు. నా కెరీర్‌లో 350 మూవీలు చేసి ఉంటాను.. ఈ చిత్రానికి వచ్చిన రివ్యూలన్నీ కూడా ప్రింట్ అవుట్ తీసుకుంటున్నాను. ఇలాంటి రివ్యూలు నా జీవితంలో ఇంత వరకు రాలేదు. మా మూవీని ఇంత ఆదరించినా మీడియాకు థాంక్స్. నా కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. కానీ ఈ మూవీ నాకు మాత్రం ఎంతో స్పెషల్. ప్రతీ ఒక్కరికీ, అన్ని వర్గాల వారికి కనెక్ట్ అయ్యే చిత్రమిది. అందరి మనసులకు హత్తుకునే మూవీని తీసిన వర్ధన్‌ను చూస్తుంటే గర్వంగా ఉంది. సుబ్బు మంచి కథను ఇచ్చారు. సాయి కుమార్ కెమెరావర్క్ ఎంతో అందంగా అనిపించింది. విజయ్ పాల్ రెడ్డి గారు ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఒకే నెలలో సక్సెస్, ఫెయిల్యూర్ చూశాడు. నిండు కుండ తొణకదు అన్నట్టుగా నిర్మాత ఉన్నారు. నీలఖి అద్భుతంగా నటించారు. అంకిత్ కొయ్య ఇండస్ట్రీలో నిలిచిపోతాడు. విజయ్ బుల్గానిన్ మంచి సంగీతాన్ని అందించారు. లవ్, ఎమోషన్స్, ఫ్యామిలీ ఇలా అన్ని రకాల అంశాలను జోడించిన ఈ మూవీని ఆదరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

## "దేవగుడి" ఫస్ట్ లుక్



పుష్యమి ఫిలిం మేకర్స్ బ్యానర్ పై బెల్లం సుధా రెడ్డి సమర్పణలో బెల్లం రామకృష్ణ రెడ్డి రచనా దర్శకత్వంలో స్వీయ నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం దేవగుడి. ఈ చిత్రానికి లక్ష్మీకాంత్ కనికే డిఓపిగా పని చేయగా షేక్ మదీన్ సంగీతాన్ని అందించారు. నాగిరెడ్డి ఎడిటింగ్ చేశారు. అభినవ శౌర్య, నరసింహ, అనుశ్రీ ప్రధాన పాత్రలు పోషించగా పలువురు నటీనటులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించారు. కాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ ఆంధ్రప్రదేశ్ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మంత్రి మందిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదగా మీడియా సమక్షంలో లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. మా చిత్ర ఫస్ట్ లుక్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన మీడియా మిత్రులకు, అతిథులకు అందరికీ ధన్యవాదాలు. పిలిచిన వెంటనే ప్రజా సేవలో ఎంతో బిజీగా ఉండి కూడా ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గారికి, మంత్రి మందిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మా నాయకుల నిబద్ధతను ప్రేరణగా తీసుకొని ఎంతో జాగ్రత్తగా ఈ చిత్రాన్ని రూపొందించడం జరిగింది. ప్రేక్షకులంతా మా చిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆది నారాయణరెడ్డి గారికి, అలాగే సోదర సమానులు ఈ చిత్ర దర్శకనిర్మాత రామకృష్ణారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మీడియా మిత్రులకు అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా ద్వారా చిత్ర బృందం అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044